అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
శుక్రవారం 10-11-2023
సమగ్ర తెలుగు దినపత్రిక



డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్ సమావేశాలు
వివరాలు 11లో..

సంపుటి : 9 | సంచిక : 310 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు | వెల : 6.50



కామారెడ్డికి కాళేశ్వరం నీళ్లు తెస్తా..

తెలంగాణలో తప్ప.. ఏ రాష్ట్రంలో బీడీ కార్మికులకు జీవన భృతి లేదు

- కేంద్రం తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలే..
- బాగా పని చేయాలి.. భారీ మెజార్టీ తీసుకురావాలి : బీఆర్ఎస్ కామారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గాల అభ్యర్థి, సీఎం కేసీఆర్



నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-కామారెడ్డి/గజ్వేల్

పెండింగ్‌లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను సంవత్సరంలోపు పూర్తిచేసి ఎల్లారెడ్డి, కామారెడ్డి నియోజకవర్గాలకు నీటిని అందిస్తామని కామారెడ్డి, గజ్వేల్ నియోజకవర్గాల బీఆర్ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్ అన్నారు. ఈ రెండు నియోజకవర్గాలకు పరిశ్రమలు, విద్యాసంస్థలు ఎన్నో వస్తాయని, కామారెడ్డి నియోజకవర్గం రూపురేఖలు మారతాయని చెప్పారు. 1956 ఉమ్మడి రాష్ట్రంలో 'ఇడ్లీ సాంబార్ గో బ్యాక్' అని సిటీ కాలేజీ విద్యార్థులు ధర్నా చేస్తే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏడుగురు విద్యార్థులను కాల్చి చంపిందని గుర్తుచేశారు. కేంద్రం నుంచి 157 మెడికల్ కాలేజీలు ప్రకటించి తెలంగాణకు ఒక్కటీ ఇవ్వలేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ గురువారం తొలుత గజ్వేల్‌లో నామినేషన్ వేసి, అనంతరం కామారెడ్డిలో వేశారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు.

ఉమ్మడి రాష్ట్రంలో నీరు, నిధులు లేక వ్యవసాయ బోర్ మోటార్లు 20 రోజులకు, నెలకోసారి కాలిపోయేవని, వాటిని రిపేర్ చేయించేందుకు రైతులు చాలా కష్టపడేవారన్నారు. తెలంగాణ వచ్చాక 24 గంటలు కరెంటు ఇవ్వడంతో ఆ సమస్య లేదన్నారు. దేశంలో 16 రాష్ట్రాల్లో 16 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారని, కేవలం మన రాష్ట్రంలోనే బీడీ కార్మికులకు జీవన భృతి ఇస్తున్నామని చెప్పారు. బీజేపీ ప్రభుత్వం రైతుల బోర్ల వద్ద మీటర్లు బిగించాలని చెప్తే 'నేను చావనైన చస్తా.. కానీ రైతుల వ్యవసాయ బోర్ల వద్ద మీటర్లు బిగించను.. అని చెప్పాను. దాంతో మనకు కేంద్రం నుంచి రావాల్సిన రూ.25 వేల కోట్లను నిలిపివేసింది.' అని తెలిపారు. ఓట్ల కోసం బీజేపీ నాయకులు గ్రామాల్లోకి వస్తే ఈ విషయాలు అడిగి నిలదీయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ధరణిని రద్దుచేస్తామంటున్నారని, అలా జరిగితే.. తిరిగి పట్టా మార్పిడి అధికారమంతా ఆర్డీఓ, ...11లో

బాగా పని చేయాలి.. భారీ మెజార్టీ తీసుకురావాలి

- గజ్వేల్ నేతలతో ముఖ్యమంత్రి కేసీఆర్ కరచాలనం

'బాగా పని చేయాలి. భారీ మెజార్టీ తీసుకురావాలి' అని గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య నేతలతో కరచాలనం చేస్తూ సీఎం కేసీఆర్ తెలిపారు. గురువారం సీఎం కేసీఆర్ గజ్వేల్‌లో నామినేషన్ వేశారు. శివాలయ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు 11 గంటలకు చేరుకున్నారు. గ్రౌండ్ నుంచి ...11లో

పోరాటానికి ఓటేయండి



ఇది రాజకీయ దళారీలకు.. ప్రజా పోరాటాలకు మధ్య పోటీ



- బీజేపీకి భయపడి బీఆర్ఎస్ మాతో పొత్తు పెట్టుకోలేదు..
- కాంగ్రెస్‌కు పదవుల యావ తప్ప విధానాలు పట్ల చిత్తశుద్ధి లేదు : ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా బహిరంగసభలో పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు



నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్న తమ్మినేని వీరభద్రం, యర్రా శ్రీకాంత్

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

అవకాశ వాద పార్టీలకు కాకుండా సీపీఐ(ఎం)కు వేసే ప్రతి ఓటు ఆయుధమని, మిగతా పార్టీలకు వేసే ఓటు భేరమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. సీపీఐ(ఎం)కు వేసే ఓటు పోరాటానికి, అవకాశవాద పార్టీలను కడిగిపారేసేందుకు అని స్పష్టంచేశారు. వామపక్షాల అవసరమేంటో రుజువు చేసుకోవాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఖమ్మం, పాలేరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ల సందర్భంగా స్థానిక పెవిలియన్‌గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన బహిరంగసభలో రాఘవులు ప్రసంగించారు.

శాసనసభలో కమ్యూనిస్టులు లేని లోపం కనిపిస్తోంది..

తెలంగాణ శాసనస భలో కమ్యూనిస్టులు లేని లోపం స్పష్టంగా కనిపిస్తుందని రాఘవులు అన్నారు. ఒక్క కమ్యూనిస్టు ఉన్నా ఆ శాసనసభ రూపు రేఖలే మారిపోతాయని తెలిపారు. శాసనసభ ప్రజావేదికగా కాకుండా బూతుల వేదికగా మారిందని, అస్సలు సమావేశాలే జరపకుండా ప్రజాస్వామ్యాన్నే ఖూనీ చేసే పద్ధతి కొనసాగుతుంద న్నారు. శాసనసభలో కమ్యూనిస్టు ఎమ్మెల్యే ఒక్కరున్నా ప్రజా వేదికగా మారుతుందన్నారు. పరస్పరం నిందించుకునే బూర్జువా పార్టీలకు ముళ్ల ...9లో

మరికొందరు సీపీఐ(ఎం) అభ్యర్థుల నామినేషన్ల వివరాలు 12వ పేజీలో...

కాంగ్రెస్ అంటే నమ్మకం.. బీఆర్ఎస్ అంటే అమ్మకం..

డిసెంబర్ 9న ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- బీఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టాలి
- టీడీపీ శ్రేణులు కలిసి రావాలి
- అక్రమ కేసులకు కాంగ్రెస్ కార్యకర్తలు భయపడేది లేదు: రేవంత్ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఇస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకొని దాచుకుంటుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తెలిపారు. నీళ్ల నిధులు నియామకాల కోసం కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం లక్షల కోట్లకు పడగలెత్తింద న్నారు. ఇక మూడవసారి కూడా కేసీఆర్‌కు అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అమ్ముకొని కొల్లగొడతాడని స్పష్టం చేశారు. నవంబర్ 30న జరిగే సాధారణ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా సభా వేదికపై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల ...11లో

కాంగ్రెస్ తుది జాబితా విడుదల

- పఠాన్‌చెరు అభ్యర్థి మార్పు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎట్టకేలకు కాంగ్రెస్ తుది జాబితాను గురువారం రాత్రి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. పఠాన్‌చెరు నియోజక వర్గ అభ్యర్థిగా గతంలో ...9లో

సత్వర విచారణ

- ఎంపీ ఎమ్మెల్యేల క్రిమినల్ కేసులపై హైకోర్టులకు సుప్రీం ఆదేశం
- ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటుచేయాలి
- ట్రయల్ కోర్టు విచారణను వాయిదా వేయొద్దు
- కేసుల సత్వర పరిష్కారానికి వెబ్‌సైట్‌ను సిద్ధంచేయాలి
- సర్వోన్నత న్యాయస్థానం దిశానిర్దేశం



న్యూఢిల్లీ : ప్రజా ప్రతినిధులపై నమోదైన తీవ్రమైన నేరాల (క్రిమినల్ కేసులు) విచారణలను వేగంగా పూర్తి చేసేందుకు కచ్చితమైన, ఏకరీతి మార్గదర్శకాలు రూపొందించడం క్లిష్టమైన ప్రక్రియ అని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. అయితే అటువంటి కేసులను సమర్థవంతంగా పర్యవేక్షించ డానికి చర్యలు తీసుకునే బాధ్యతను హైకోర్టులకు అప్పగించింది. తీవ్రమైన నేరాలకు పాల్పడిన ఎంపీ, ఎమ్మెల్యేలు ఎన్నికల్లో పోటీచేయకుండా ...11లో

ఓటమే వారికి శిక్ష కావాలి

రైతులను చంపినవారిని రైతులే ఓడించాలి

- కేంద్ర వ్యవసాయ మంత్రిని ఓడించడం రైతుల చారిత్రక బాధ్యత : కిసాన్ మహా పంచాయత్‌లో రైతు నేతలు



న్యూఢిల్లీ : రైతులను చంపినవారిని రైతులే ఓడించాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) నేతలు పిలుపునిచ్చారు. కేంద్ర వ్యవసాయ మంత్రిని ఓడించటం రైతుల చారిత్రక బాధ్యత అని తెలిపారు. మధ్యప్రదేశ్ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దీమాని (ఖాదియహార్)లో భారీ కిసాన్ మహాపంచాయత్ జరిగింది. దాదాపు ఐదు గంటల పాటు జరిగిన ఈ మహా పంచాయత్‌లో వ్యవసాయ మంత్రిపై రైతుల్లో ఆగ్రహం వ్యక్తమైంది. సంయుక్త కిసాన్ మోర్చా తీసుకున్న నిర్ణయం మేరకు 'కార్పొరేట్‌ను తరిమికొట్టండి, బీజేపీని శిక్షించండి, దేశాన్ని రక్షించండి' అన్న ప్రచారంలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని మొరెనా, ...11లో

నగదు చెలామణి రెట్టింపు

- పెద్ద నోట్ల రద్దు అనంతర పరిస్థితిపై సర్వే



న్యూఢిల్లీ : 2016 నవంబర్ 7న మోడీ ప్రభుత్వం రూ.500, రూ.1000 నోట్ల చలామణిని రద్దు చేసింది. నల్లధనాన్ని వెలికితీసేందుకే ఈ చర్య తీసుకున్నామంటూ వివరణ ఇచ్చింది. ఆ తర్వాత నగదు లావాదేవీలను తగ్గించడానికి యూపీఐ, ఇతర డిజిటల్ చెల్లింపుల పద్ధతులను ప్రవేశపెట్టింది. అయినప్పటికీ గత ఏడు సంవత్సరాల్లో దేశంలో నగదు చలామణి రెట్టింపు అయింది. 2016 నవంబరులో రూ.17 లక్షల కోట్ల నగదు చలామణిలో ఉండగా ఈ ఏడాది అక్టోబర్‌లో అది రూ.33 లక్షల కోట్లకు పెరిగింది. దేశంలో 363 జిల్లాలకు చెందిన 44 వేల మంది అభిప్రాయాలను సేకరించి జరిపిన ఓ సర్వేలో ఈ విషయాలు వెలుగుచూశాయి.

మే నెలలో దేశంలో జరిగిన మొత్తం రిటైల్ డిజిటల్ చెల్లింపుల్లో 78శాతానికి పైగా యూపీఐ ద్వారానే జరిగాయి. అయినప్పటికీ గత ఏడేండ్లలో ఆస్తులు కొనుగోలు చేసిన వారిలో 76శాతం మంది కొంత మొత్తాన్ని నగదు రూపంలోనే చెల్లించారు. పెద్ద మొత్తంతో కూడిన లావాదేవీలు ముఖ్యంగా ఆస్తుల కొనుగోళ్లకు నగదు చెల్లింపులే జరిగాయని సర్వే తెలిపింది. యూపీఐ ద్వారా రూ.17.6 లక్షల కోట్ల విలువైన 1,140 కోట్ల లావాదేవీలు జరిగినప్పటికీ సర్వేలో పాల్గొన్న 15శాతం మంది తాము 50శాతం వరకూ చెల్లింపులను నగదు ...11లో

ముప్పేట దాడి



సుప్రీంకోర్టు 2013లో సీబీఐని 'పంజరంలో చిలుక' అని అభివర్ణించింది. ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో ఆ చిలుక వేట కుక్కలా మారిపోయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆదాయపన్ను శాఖతో జత కలిసి ప్రతిపక్ష పార్టీ నేతలపై విరుచుకుపడుతోంది. ప్రస్తుతం ఆ మూడు ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకూ ఒకటే పని. ప్రతిపక్ష నేతలపై దాడులు చేసి, వారిని అష్టదిగ్బంధనం చేయడం. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ తంతు.. ఇప్పటికే అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా మారింది. ఇప్పుడు తెలంగాణలోనూ అదే జరుగుతోందా? ఈ దాడులు సహేతుకమైతే తప్పపట్టాల్సిన పనిలేదు. దురుద్దేశపూరితమైతేనే ప్రమాదం. ప్రత్యేకించి ఎన్నికలవేళ.. ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా సాగుతున్న దాడులను ఎలా అర్థం చేసుకోవాలి? ఇది ఇప్పుడు

ప్రతిపక్ష నేతలే లక్ష్యం

ఎన్నికల వేళ సోదాలు, అరెస్టులు, వేధింపులు

స్వామిభక్తిని ప్రదర్శిస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థలు

న్యూఢిల్లీ : ప్రతిపక్ష నాయకులపై దర్యాప్తు సంస్థలు దాడి చేయడానికి ముందు బీజేపీ నేతలు వారిని నయానో భయానో లొంగదీసుకునే ప్రయత్నం చేస్తారు. లొంగి వస్తే సరేసరి. లేకుంటే బెదిరిస్తారు. ఉదాహరణకు ఇటీవల మధ్యప్రదేశ్ పంచాయతీ శాఖ మంత్రి మహేంద్ర సింగ్ సిసోడియా కాంగ్రెస్ నాయకులకు ఓ అల్టిమేటం జారీ చేశారు. బీజేపీలో చేరాలని, లేకుంటే వారిపై 'బుల్డోజర్' దాడి తప్పదని హెచ్చరించారు. ఎన్డీఏలో చేరిన తర్వాత జనతాదళ్ (సెక్యులర్) నేత హెచ్‌డీ కుమారస్వామి రెచ్చిపోతున్నారు.

తీహార్ జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలంటూ కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఆయన హెచ్చరికలు జారీ చేశారు. ఇవి మచ్చుకు కొన్ని ఉదాహరణలు మాత్రమే. ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను రేపో మాపో అరెస్ట్ చేయబోతున్నారు. సాక్షాత్తూ ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని నిరూపణకు నిలవని ఆరోపణలపై జైలుకు పంపుతుంటే ఇక ఈ దేశంలో ఏ ప్రతిపక్ష నాయకుడు సురక్షితంగా ఉంటాడు?. తరువాతి వంతు మమతా బెనర్జీ లేదా ఎంకే స్టాలిన్‌ది కావచ్చు. లేకుంటే సీనియర్ నేతలైన అఖిలేష్ యాదవ్ లేదా ఉద్ధవ్ ఠాక్రేకు ఇదే గతి పట్టవచ్చు. తన రాజకీయ బాస్ ఆదేశాల మేరకు ఈడీ ఎవరి పైన అయినా కేసులు పెట్టవచ్చు.

బీజేపీ నేతల జోలికి పోరా?

కేజ్రీవాల్ ఇటీవల ఓ మాట చెప్పారు. 'ఈడీ మీద నాకు కేవలం ఒకే ఒక రోజు పెత్తనం ఇవ్వండి. బీజేపీ సీనియర్ నాయకులందరూ జైలులో ఉంటారు'. ఇవీ కేజ్రీవాల్ చెప్పిన మాటలు. పాలకులు ఈడీని తమ చెప్పుచేతల్లో ఉంచుకొని దానిని ప్రతిపక్షాలపై ఏ విధంగా ఉసిగొల్పుతున్నారో ఆయన మాటలను బట్టి అర్థమవుతోంది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఓ సూటి ప్రశ్న వేశారు. ఒక్క బీజేపీ నాయకుడి ఇంటిలో కూడా ఈడీ ఎందుకు సోదాలు చేయడం లేదన్నది ఆమె ప్రశ్న. 'లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నాయకుల ...11లో



దెబ్బతింటున్న విశ్వసనీయత

న్యాయవాది కపిల్ సిబల్ ఇటీవల ఓ విషయాన్ని బయటపెట్టారు. తమిళనాడు మాజీ మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ విచారించింది. ఆ సమయంలో ఈడీ అధికారులు ఆయనకు ఓ ఆప్షన్ ఇచ్చారట. అదేమంటే బీజేపీలో చేరండి లేదా విచారణను ఎదుర్కోండి అని. ఇలాంటి ఉదంతాలు దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను దెబ్బ తీస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. మహారాష్ట్రలో బీజేపీలోకి ఫిరాయించిన ఓ నేత బహిరంగంగానే ఏమన్నారంటే...'నేను ఇప్పుడు బీజేపీ ఎంపీని. ఈడీ నన్ను ఏమీ చేయలేదు'. కేంద్ర దర్యాప్తు సంస్థల పనితీరుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?

ఈడీని దుర్వినియోగం చేస్తున్నారు : ఈసీకి కాంగ్రెస్ ఫిర్యాదు

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు తమ పార్టీ నాయకులపై పక్షపాతపూరితంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా ఈడీని బీజేపీ రాజకీయ సాధనంగా వాడుకుంటోందని ఎన్నికల కమిషన్‌కు సమర్పించిన మెమొరాండంలో కాంగ్రెస్ విమర్శించింది. రాజస్థాన్ పీసీసీ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దొతాసరా నివాసంపై దాడులు చేశారని, ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కుమారుడు వైభవ్‌కు నోటీసులు ఇచ్చారని అందులో వివరించింది. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌పై ఈడీ చేసిన ఆరోపణలను ఎన్నికల కమిషన్ దృష్టికి తెచ్చింది. అభిషేక్ మను సింఘ్వి నేతృత్వంలో పార్టీ నేతలు తారిక్ అన్వర్, ఉజిత్ రాజ్‌తో కూడిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం బుధవారం ఎన్నికల కమిషన్‌ను కలిసింది. ఎన్నికల మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న ఈడీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు ఈ సందర్భంగా కోరారు. దర్యాప్తు సంస్థలు నిష్పాక్షికంగా, తటస్థంగా, వివక్షకు తావులేకుండా పనిచేయాలని ఎన్నికల మార్గదర్శకాలు నిర్దేశిస్తున్నాయని వారు తెలిపారు. ఎన్నికల కమిషన్‌ను కలిసిన అనంతరం సింఘ్వి విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ 'ఎన్నికల విభాగం' కార్యకలాపాలను వెంటనే అడ్డుకోవాలని కోరామని చెప్పారు. ఈడీ ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ఎన్నికల ఏజెంట్‌గా పనిచేస్తోందని, తమ ముఖ్యమంత్రిపై ధృవీకరించుకోని ఆరోపణలతో ప్రకటనలు చేస్తోందని తారిక్ అన్వర్ ఆరోపించారు.

యుద్ధాలు, సైనిక ఘర్షణల్లో బలిపశువులు మహిళలే !

- ఐక్యరాజ్య సమితి ఆందోళన

న్యూయార్క్ : యుద్ధాలు, సైనిక ఘర్షణలు, చర్యల వల్ల అత్యంత తీవ్రమైన పర్యవసానాలను ఎదుర్కొనేది మహిళలు, ఆడపిల్లలేనని ఐక్యరాజ్య సమితి జనాభా నిధి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నటాలియా కనీమ్ హెచ్చరించారు. తాము చేయని తప్పుకు వారు మూల్యం చెల్లిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు.

న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆమె, గాజా, సూడాన్‌ల్లో జరుగుతున్న ఘర్షణలు చూస్తుంటే శాంతి అనేది ఎంత దుర్బలంగా వుందో తెలుస్తోందని అన్నారు. ఘర్షణల కారణంగా అత్యంత సున్నితమైన వర్గాలు ప్రధానంగా అన్ని వయస్సులకు చెందిన మహిళలు ఇటువంటి వినాశకరమైన పర్యవసానాలను ఎదుర్కొనాల్సి వస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలో ప్రతీ చోటా కూడా, మహిళలు, ఆడపిల్లలు యుద్ధం యొక్క వినాశనాన్ని ఎదుర్కొనడం చూస్తున్నాం. వారికి కావాల్సిందల్లా శాంతి, వారి ఇళ్ళల్లో, కమ్యూనిటీల్లో ప్రశాంతత అని అన్నారు.

ప్రజలు నిర్వాసితలైనపుడు ఏం జరుగుతుందీ అన్నదానికి సెంట్రల్ ఆఫ్రికాలోని చాద్‌ను ఉదహరణగా కనీమ్ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతి నిరుపేద దేశాల్లో చాద్ ఒకటైనప్పటికీ అక్కడ 10లక్షల మందికి పైగా శరణార్ధులు ఆశ్రయం పొందుతున్నారని ఆమె పేర్కొన్నారు. వీరిలో దాదాపు 5లక్షల మంది గత ఆరు మాసాల్లో సూడాన్ ఘర్షణల నుండి పారిపోయిన వారేనని ఆమె తెలిపారు. వారిలో మెజారిటీ సంఖ్య మహిళలు, పిల్లలేనన్నారు. ఈ మహిళల్లో చాలామంది తాము పారిపోయిన దేశాల్లో లేదా తాము ఆశ్రయం పొంది ప్రస్తుతం జీవిస్తున్న దేశాల్లో లైంగిక హింసను ఎదుర్కొంటున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. సాయుధ ఘర్షణల వల్ల మహిళలు, బాలికలపై లైంగిక హింస ఏ స్థాయిలో వుంటుందో వివరిస్తూ డిసెంబరు 10 ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మానవ హక్కులపై ఐక్యరాజ్య సమితి హై కమిషనర్ కార్యాలయం (ఒహెచ్‌సిహెచ్‌ఆర్) ఒక నివేదికను ప్రచురించింది. ఏకపక్ష హత్యలు, వేధింపులు, లైంగిక హింస, బలవంతపు వివాహాలు ఇవన్నీ యుద్ధంలో అమలు చేసే ఎత్తుగడలని, వీటికి మహిళలే లక్ష్యాలని ఆ నివేదిక పేర్కొంది. యుద్ధాలు, ఘర్షణల తర్వాత ఆయా సమాజాల్లో చట్ట బద్ధ పాలన సాధారణంగా విచ్ఛిన్నమవుతుందని, చిన్నపాటి ఆయుధాలు అందుబాటులో వుండడం, సామాజిక, కుటుంబ వ్యవస్థలు చెల్లాచెదురు కావడంతో మహిళలపై శారీరక హింస, దూషణలు బాగా పెరిగిపోతాయని ఒహెచ్‌సిహెచ్‌ఆర్ పేర్కొంది. ఈ సంక్షోభం పట్ల స్పందించాల్సి వుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సారా హెండ్రిక్స్ పేర్కొన్నారు. మానవతా, రాజకీయ క్రమాల్లో మహిళలు అర్థవంతమైన పాత్ర పోషించేందుకు పాటు పడుతున్న మహిళా నేతృత్వ సంస్థలకు మనం పూర్తి స్థాయిలో మద్దతునివ్వాలని కోరారు.

సుప్రీంకోర్టులో ముగ్గురు న్యాయమూర్తుల ప్రమాణం

- 34కి పెరిగిన బలం
- 80వేలకు చేరిన పెండింగ్ కేసులు

న్యూఢిల్లీ : గురువారం ముగ్గురు కొత్త న్యాయమూర్తులను సుప్రీంకోర్టు స్వాగతించింది. దీంతో అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి సామర్ధ్యాన్ని సముపార్జించుకున్నట్లైంది. కాగా మరోవైపు రాబోయే 24గంటల్లో పెండింగ్ కేసులు 80వేలకు చేరనున్నాయని జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి) డాష్ బోర్డ్ తెలియచేస్తోంది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, రాజస్థాన్, గువహటి ప్రధాన న్యాయమూర్తులు అగస్టిన్ జార్జి మసిహ్, సందీప్ మెహతాలు సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారి పేర్లను కొలీజియం సిఫార్సు చేసిన మూడు రోజుల్లోపే ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. కాగా, కేవలం అక్టోబరు మాసంలోనే దాదాపు 5వేల కేసులు దాఖలయ్యాయి. పెండింగ్ కేసుల సమస్యను పరిశీలించిన కొలీజియం, జ్యుడీషియల్ ఖాళీల సమస్యను పరిష్కరించడం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. కేసులు పెండింగ్‌లో పెరుగుతుండడంతో, న్యాయమూర్తుల పనిభారం గణనీయంగా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో పూర్తి స్థాయి సామర్ధ్యంతో పనిచేసేలా చూడడం అవసరంగా మారిందని కొలీజియం ఈ నెల 6నాటి తన సమావేశ తీర్మానంలో వ్యాఖ్యానించింది. నవంబరు 9 సాయంత్రానికి నమోదైన, నమోదు కాని కేసుల సంఖ్య 79,717కి చేరినట్లు సుప్రీం కోర్టు వెబ్‌సైట్ పేర్కొంటోంది. వీటిలో 24,834 కేసులు ఏడాది కాలం లోపలవే. అక్టోబరులో మొత్తంగా 4,915 కేసులు నమోదు కాగా, 4,454 కేసులు పరిష్కారమయ్యాయి. 2023లో ఇప్పటివరకు మొత్తంగా 47,135 కేసులు నమోదు కాగా, 46,193 కేసులు పరిష్కారమయ్యాయి. సుప్రీం కోర్టులో నెంబరు 2 స్థానంలో వున్న జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ డిసెంబరు 25న రిటైరవనున్నారు. అప్పటివరకు 34మంది న్యాయమూర్తులతో పూర్తి స్థాయి సామర్ధ్యంతో సుప్రీం పనిచేస్తుంది.

ఆస్ట్రేలియాలో ఘోర ప్రమాదం..

- భారత సంతతికి చెందిన ఐదుగురు మృతి

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మెల్‌బోర్న్‌లోని రూరల్ విక్టోరియా ప్రాంతంలోని పబ్‌లోకి ఓ కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. మెల్‌బోర్న్‌కు వాయువ్యంగా ఉన్న గ్రామీణ విక్టోరియాలోని డేలెస్‌ఫోర్డ్ లో ఆదివారం ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. రాయల్ డేల్స్‌ఫోర్డ్ హెూటల్ లాన్‌లో నిల్చున్న భారతి సంతతికి చెందిన రెండు కుటుంబాలపైకి తెల్లటి బీఎండబ్ల్యూ కారు ఒక్కసారిగా దూసుకెళ్లినట్లు తెలిపింది.



ఊరుమ్మడి బతుకులు

రాజస్థాన్‌లో సంచార , బంజారా సమాజంపై రాజకీయ పార్టీల నిర్లక్ష్యం

బతుకుతెరువుకోసం పొట్ట చేతపట్టుకుని తిరిగే సంచార,బంజారా సమాజం గురించి ఎవరికీ పట్టడంలేదు. రాజకీయ నేతల హామీలు నీటిమూటల్లానే మారిపోతున్నాయి. ముఖ్యంగా ఈ సమాజం జీవనం, ఆహారం, విద్య, ఆరోగ్యం , ఉపాధి వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటోంది. దీనిపై ఏ రాజకీయ పార్టీ లేదా ప్రభుత్వం దృష్టి పెట్టడానికి సిద్ధంగా లేదు.

జైపూర్ : రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు మరికొద్ది రోజులు మాత్రమే మిగిలి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వివిధ వర్గాల ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలన్నీ ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకోవడంతో పాటు రకరకాల వాగ్దానాలు, హామీలు గుప్పించడం కనిపిస్తోంది. అయితే, వీటన్నింటి మధ్య, రాజస్థాన్ జనాభాలో సుమారు 55 లక్షల మంది సంచార , బంజారా సమాజానికి బీజేపీ లేదా కాంగ్రెస్ నుంచి ఏమీ లభించడం లేదు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఈ సంఘం పూర్తిగా విస్మరించబడింది. పెద్ద పెద్ద రాజకీయ పార్టీలు తమ మ్యానిఫెస్టోల్లో వీటిని ఒక్క లైన్‌లో చేర్చాయి. వాస్తవంగా చూస్తే ఆ హామీలో సగం కూడా నెరవేరలేదు. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఒక్క రాజస్థాన్‌లోనే సంచార సమాజానికి చెందిన 52 సంఘాలు ఉన్నాయి. వాటిలో నాట్, భట్, భోపా, బంజారా, కల్బెలియా, గడియా, లోహర్, గవారియా, బాజిగర్, కలందర్, బహుపియా, జోగి, బవారియా, మార్వారియా, సాథియా, రాయబారి ప్రముఖులు. అంచనాల ప్రకారం, రాజస్థాన్ జనాభాలో దాదాపు 8శాతం మంది అంటే దాదాపు 55 లక్షల మంది సంచార వర్గాలు ఉన్నట్టు అనేక నివేదికలలో పేర్కొ న్నారు. ఇదిలా వుండగా, అయితే ఈ ప్రజల కోసం ఏ ప్రభుత్వానికీ ప్రత్యేక ఉద్దే శం లేదా విధానం ఉన్నట్టు కనిపించడం లేదు.



జాడేలేని రెంకే కమిషన్ రిపోర్టు

2008 నాటి రెంకే కమిషన్ నివేదిక ప్రకారం, దేశవ్యాప్తంగా 98శాతం సంచార జాతులు భూమి లేకుండా జీవిస్తున్నారని, 57శాతం మంది గుడిసెలలో నివసిస్తున్నారని , 72శాతం మందికి వారి గుర్తింపు పత్రాలు కూడా లేవని గుర్తుంచుకోండి. 94శాతం సంచార జాతులు బీపీఎల్ కేటగిరీలో చేర్చలేదు. అయితే, దశాబ్దానికి పైగా గడిచినా దిక్కులేకుండా పోయింది. ఈ సమాజానికి వారి హక్కులకు చాలా ముఖ్యమైన ఈ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. రాజస్థాన్ ప్రభుత్వం ప్రకారం, మొత్తం రాష్ట్రంలో మొత్తం 32 సంచార కులాలు ఉన్నాయని, వారు జనాభాలో 8శాతం ఉన్నారని రైకా కమ్యూనిటీకి చెందిన చాలా మంది బంజారా కార్యకర్తలు చెప్పారు. అయితే ఈ మొత్తం వర్గానికి ఎక్కడా రాజకీయ ప్రాతినిధ్యం లభిం చదు, ఏ నాయకుడు కూడా ఈ సంచార జాతుల గురించి ఆరా తీయడం లేదు. అందుకే మా సమస్యలను సీరియస్‌గా తీసుకునే నాయకుడు మా నుంచి రావాలన్న డిమాండ్ చాలా కాలంగా ఉంది.



రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో లక్షలాది మంది నిరాశ్రయులైన సంచార జాతులు నివసిస్తున్న సంగతి తెలిసిందే, నగరంలో 3,300కు పైగా కుటుంబాలు నివసిస్తున్న దాదాపు 17 సంచార నివాసాలు ఉన్నాయి. ఇది కాకుండా, జైసల్మేర్, బికనీర్, మార్వార్, పుష్కర్ మొదలైన ప్రాంతాల్లో కూడా ఈ కమ్యూనిటీకి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో నివసిస్తున్నారు. తమ పశువులను కూడా తమ వెంట ఉంచుకుంటారు. మునుపటి ఎన్నికల మ్యానిఫెస్టోలలో, వారికి రాయితీ ధరలకు భూమిని లీజుకు ఇవ్వడం , వాటిని బీపీఎల్‌లో చేర్చడం వంటి అనేక వాదనలు ఉన్నాయి. అయితే రాయితీ ధర లకు కూడా భూమిని కొనుగోలు చేసేంత డబ్బు ఈ సంఘం వద్ద లేదన్నది నిజం. సంచార జాతులకు దహన సంస్కారాలకు కూడా భూమి లేదు. దీంతోపాటు జంతువుల షెడ్డుకు కూడా భూమి లేదు. కొంతమంది కచ్చితంగా బీపీఎల్ కేటగిరీలో చేరారు. కానీ వారి విద్య , ఆరోగ్యానికి ఎటువంటి కేటాయింపు లేదు.

గుర్తింపు కార్డులు కూడా లేవు

ఘుమంతు సజా మంచ్‌తో అనుబంధం ఉన్న చాలా మంది కార్యకర్తలు మాట్లాడుతూ, ఈ సంఘంలోని ప్రజలందరికీ ఇప్పటికీ ఆధార్ కార్డ్ లేదా మరేదైనా గుర్తింపు పత్రం లేదని, తద్వారా వారు ప్రభుత్వ సహాయం పొందవచ్చని చెప్పారు. ఓటరు గుర్తింపుకార్డులు ఎన్నికల సమయంలో ఏదో ఒకవిధంగా తయారు చేస్తారు, కానీ ప్రతి ఒక్కరి వద్ద అవి ఉండవు. దీనికి ఒక కారణం ఏమిటంటే, ఈ వ్యక్తులు తమ జీవనోపాధి కోసం ఒక ప్రదేశం నుంచి మరొక ప్రదేశానికి మారడం, దీని కారణంగా అధికారులు పత్రాల విషయంలో వారిని మరింత వేధించడం మాములే. తమ వారి కోసం ఏ ప్రభుత్వం ప్రత్యేకంగా చేసిందేమీ లేదని ఈ సంఘం కార్యకర్త విజేంద్ర బంజారా అంటున్నారు. వసుంధర రాజే కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నోమాడ్ బోర్డు ఏర్పాటు చేసి రూ.50 లక్షల బడ్జెట్ కూడా ఆమోదించారు. అయితే ఈ బడ్జెట్ ఏమైందనే దానిపై నిర్దిష్ట సమాచారం లేదు. దీని తర్వాత వసుంధర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తన హయాంలో ఈ బోర్డుకు నిధులు విడుదల చేసినట్టు వార్తలు వచ్చాయి..దాని అతిగతీలేదు. ఇప్పుడు గత ఎన్నికల్లో మళ్లీ గెహ్లాట్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆయన కూడా దీనిపై ఆసక్తి చూపలేదు. లాక్‌డౌన్ సమయంలో వీరి పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నప్పటికీ ప్రభుత్వ సాయం మాత్రం వారికి అందలేదు. ఇప్పుడు ముఖ్యమంత్రి బంజారా కులస్తుల కోసం సంచార సెమీ సంచార బోర్డును ఏర్పాటు చేశారని వినికిడి, కానీ దాని బడ్జెట్ ఎంత.., దాని ఛైర్మెన్ ఎవరో ఎవరికీ తెలియదు.

భద్రతా సమస్య కూడా...

సంచార వర్గానికి చెందిన ఒంటెల రైతు గజేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. చాలా మంది సంచార జాతులకు నివాసం ఉండని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం హామీలు ఇచ్చి ఎన్నో ఏళ్ల గడుస్తున్నా భూమికి పట్టా ఇవ్వలేకపోయింది. చాలా మంది సంచార జాతులు వేసవిలో తమ పశువులతో హర్యానా, పంజాబ్, మధ్యప్రదేశ్, కొన్ని సమీప రాష్ట్రాలకు బయలుదేరుతారు, ఎందుకంటే ఈ ప్రాంతం పూర్తిగా ఎండిపోతుంది.. పొరుగు రాష్ట్రాల్లో కొంత మేత , మనుగడ కోసం కొంత పని పొందవచ్చు. దీని తరువాత, ఆగస్టు చివరిలో లేదా సెప్టెంబరు ప్రారంభంలో ఇక్కడ వాతావరణం కొద్దిగా మెరుగైనప్పుడు, ప్రజలు తమ పశువులతో తమ గ్రామాలకు తిరిగి వస్తారు. అయితే ఈ కమ్యూనిటీలో ఉన్న అతి పెద్ద సమస్య భద్రత. చాలా సార్లు గ్రామాలకు నిప్పు పెట్టారు . పోరాటాలు , దోపిడీలు కూడా జరుగుతాయి. స్త్రీలకు కూడా రకరకాల సమస్యలు ఉంటాయి. పోలీసు యంత్రాంగం కూడా సరిగా వ్యవహరించడం లేదు. రాజకీయ పార్టీల నిర్లక్ష్యానికి సంచార బంజారా సామాజికవర్గం ప్రజలు నిత్యం బలిపశువులుగా మారడం గమనార్హం. వారి జీవనం, విద్య, ఆరోగ్యం మరియు ఉపాధికి సంబంధించిన అనేక సమస్యలు ఉన్నాయి, వాటిపై దృష్టి సారించడానికి ఏ ప్రభుత్వం సిద్ధంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో తమ అభ్యున్నతి కోసం పట్టుదల చూపే నాయకుడికి, పార్టీకి మాత్రమే తమ ఓట్లు పడతాయని ఈ వర్గాల ప్రజలు కూడా స్పష్టంగా చెబుతున్నారు. అయితే, ఏ రాజకీయ పార్టీకి తమతో ప్రత్యేక సంబంధం లేదని, అందుకే తమకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారు నమ్ముతున్నారు.

మహిళా ఓటర్లపై గాలం

మధ్యప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ , బీజేపీ మధ్య తాయిలాల పోటీ


భోపాల్: మధ్యప్రదేశ్‌లో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేస్తూ, ప్రధాని మోడీ, కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ వాద్రా రాష్ట్రంలో.. వేర్వేరు ప్రదేశాల్లో ర్యాలీలలో ప్రసంగించారు . ఒక పార్టీపై మరొకరు దాడి చేసుకుంటున్నారు. ఇటీవల ర్యాలీని ఉద్దేశించి ప్రియాంక మాట్లాడుతూ, మధ్యప్రదేశ్‌లో మహిళల కోసం కాంగ్రెస్ సమగ్ర "సురక్షా చక్ర" పథకాన్ని కలిగి ఉందని అన్నారు.

ఆడపిల్ల పుడితే కుటుంబానికి రూ.2.5 లక్షలు, పాఠశాలకు వెళ్లే బాలికలకు రూ.500 నుంచి రూ.1500 వరకు ఆర్థిక సహాయం, ఆడపిల్ల పెళ్లికి రూ.1.1 లక్షలు అందజేస్తామని తెలిపారు. ప్రతి మహిళా కుటుంబానికి రూ.1500, సీనియర్ సిటిజన్ మహిళలకు రూ.1200 వృద్ధాప్య పింఛను అందజేస్తామని ప్రకటించారు.

తాను ప్రభుత్వాన్ని కాదు కుటుంబాన్ని నడుపుతున్నానని ఇటీవల ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. ర్యాలీని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 'నా సోదరీమణులను లక్షాధికారులను చేస్తాను. ఇప్పుడు మా ప్రభుత్వం ప్రతి మహిళకు నెలవారీగా డబ్బు అందజేస్తోంది. కానీ క్రమంగా మొత్తం పెరుగుతుంది. నేను తమాషా చేయడం లేదు. ఇది నా దృక్కోణం. "

అని సీఎం చెప్పారు.

రాష్ట్రంలో మహిళా ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయి. ఎన్నికల కమిషన్ ప్రకారం, మధ్యప్రదేశ్‌లో మొత్తం జనాభాలో మహిళలు 47.8 శాతం ఉండగా, పురుషులు 52.1 శాతం ఉన్నారు.2018 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 230 సీట్లలో 52 సీట్లలో పురుషుల కంటే మహిళల ఓటింగ్ శాతం ఎక్కువగా ఉందని నివేదిక



వెల్లడించింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు కనీసం 10 స్థానాల్లో ఆధిపత్యం చెలాయించినట్టు నివేదిక పేర్కొంది.

బీజేపీ కూడా పథకాలతో..

రాష్ట్రంలో మహిళల కోసం పార్టీ ఇప్పటికే అనేక పథకాలు ప్రారంభించింది. ముఖ్యమంత్రి చౌహాన్ అనేక పథకాలను ప్రవేశపెట్టారు, ఇందులో ప్రభుత్వ ఉద్యోగాలలో (అటవీ శాఖ మినహా) మహిళలకు 35 శాతం రిజర్వేషన్లు , వారికి 50 శాతం ఉపాధ్యాయ పోస్టులను కేటాయించారు.

లాడ్లీ బెహనా పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు నెలకు రూ.1,250 చొప్పున అందజేస్తుంది. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం , ఆడ భ్రూణహత్యలు , బాల్య వివాహాలను నిరోధించడం లాడ్లీ లక్ష్మి యోజన లక్ష్యం. గత నెలలో చౌహాన్ మాట్లాడుతూ, "గర్భంలో ఆడపిల్లలు చంపబడ్డారు, కాబట్టి మేం బాలికల కోసం ముఖ్యమంత్రి లాడ్లీ లక్ష్మి యోజనను చేసాం, ఇప్పుడు, మధ్యప్రదేశ్‌లో ప్రతి 1000 మంది అబ్బాయిలకు 956 మంది ఆడపిల్లలు పుడుతున్నారు." అని వివరించారు. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన , ముఖ్యమంత్రి లాడ్లీ బ్రాహ్మణ యోజన కింద 450 రూపాయల రాయితీపై ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లను సెప్టెంబర్ 1 నుంచి అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద ,లాడ్లీ బ్రాహ్మణ యోజన కింద రిజిస్టర్ చేసుకున్న ప్రధాన్ మంత్రియేతర ఉజ్వల యోజన కేటగిరీకి చెందిన వినియోగదారులందరూ వారి పేరు మీద గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్నవారు ఈ పథకానికి అర్హులు.

కాంగ్రెస్ వాగ్దానాలు..

అక్టోబర్‌లో పార్టీ తమ మ్యానిఫెస్టోను విడుదల చేసింది, రాష్ట్రంలోని మహిళల కోసం అనేక ఎన్నికల వాగ్దానాలు చేసింది. నారీ సమ్మాన్ నిధి కింద మహిళలకు నెలకు రూ.1500 సాయం అందిస్తామన్నది. 500కే ఎల్పీజీ సిలిండర్ అంద జేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. వివాహాలకు పార్టీ రూ.1.01 లక్షల సాయం అందజేస్తుంది. స్టార్టప్‌లకు 3 శాతం వడ్డీ రేటుతో రూ.25 లక్షల వరకు రుణాలు అందుబాటులో ఉంచబడతాయి.ఇది గ్రామీణ నిరాశ్రయులైన మహిళలకు గృహనిర్మాణం ,మెట్రోపాలిటన్ బస్సు సర్వీసుల్లో ఉచిత రవాణాను కూడా వాగ్దానం చేసింది. పార్టీ అధికారంలోకి వస్తే 'మేరి బిత్యా రాణి'ని ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు. ఈ పథకం కింద రాష్ట్రంలో పుట్టిన ప్రతి కూతురికి పుట్టినప్పటి నుంచి పెండ్లి వరకు రూ.2.51 లక్షలు అందజేస్తారు.



ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం..

సిర్మౌర్ నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి క్రాంతి కుమార్ దూబే

మధ్యప్రదేశ్‌లోని సిర్మౌర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి క్రాంతి కుమార్ దూబే నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన భారీ బహిరంగ సభలో మాజీ ఎంపీ సుభాషిణి అలీ, దూబేతో కలిసి ప్రసంగించారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామని వారు ఓటర్లకు హామీ ఇచ్చారు.మరోవైపు రాజస్థాన్‌లోని హనుమాన్‌గఢ్ ప్రాంతం సీపీఐ(ఎం) అభ్యర్థి రఘువీర్ వర్మ నామినేషన్ దాఖలు చేశారు.

బరిలో బంధుగణమే..

రాజస్థాన్ ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తండ్రీ కూతురు, భర్త-భార్య, బావమరిది, కోడలు ...



జైపూర్ : రాజస్థాన్ లో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బరిలో బంధుగణమే కనిపిస్తోంది. ఈసారి అధికార తపనతో కొన్ని చోట్ల భార్యాభర్తలు పోటీలో ఉండగా, తండ్రికి వ్యతిరేకంగా కూతురు ఎన్నికల్లో పోటీ చేస్తోంది. ఈసారి రాజకీయాలకు సంబంధించి పలు చోట్ల ఆసక్తికర పోటీలు చోటుచేసుకోనున్నాయి. దీనిపై రాజకీయాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఎన్నికల సమయంలో బంధుత్వాల పోటీని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ అసెంబ్లీ స్థానాల ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయనే చర్చ ప్రజల్లో నెలకొంది.

అల్వార్‌లో తండ్రికి వ్యతిరేకంగా కూతురు...

అల్వార్ రూరల్ అసెంబ్లీ స్థానం వార్తల్లో నిలుస్తోంది. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి జైరామ్ జాతవ్‌పై ఆయన కుమార్తె మీనా కుమారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. తండ్రీకూతుళ్ల మధ్య పాత గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. అందుకే ఈ బంధాల పోరు ఇప్పుడు ఎన్నికల రంగంలోనూ కనిపించనుంది.

ధోల్‌పూర్ స్థానానికి గోదాలో అన్నదమ్ములు

ధోల్‌పూర్ అసెంబ్లీ సీటుపై అన్నదమ్ములు, కోడలు మధ్య ఆసక్తికర పోటీ నెలకొంది. ఇందులో కాంగ్రెస్ టికెట్‌పై సిట్టింగ్ ఎమ్మెల్యే శోభారాణి కుష్వాహా ఎన్నికల రంగంలో తన బావ, బీజేపీ అభ్యర్థి శివచరణ్ కుష్వాహాకు గట్టి పోటీ ఇస్తున్నారు.

ఖండార్‌లో తండ్రీకొడుకుల మధ్య పోటీ

సవాయ్ మాధోపూర్‌లోని ఖండార్ అసెంబ్లీ నుంచి ఈసారి కూడా ఆసక్తికరమైన పోటీ కనిపిస్తోంది. ఇక్కడ కూడా కాంగ్రెస్ అభ్యర్థి అశోక్ బైర్వా తన తండ్రి దాల్‌చంద్ నుండి స్వతంత్ర సవాలును ఎదుర్కొంటున్నారు. రాజకీయం ఈ సీటుపై కన్నేసింది.

దంతారామ్‌గఢ్ నుంచి భార్యాభర్తల మధ్య పోటీ

దంతారామ్‌గఢ్ అసెంబ్లీ స్థానం నుంచి ఇప్పటివరకు అత్యంత ఆసక్తికర పోటీ నెలకొంది. ఇందులో భార్యాభర్తలు ఎన్నికల రంగంలో ప్రత్యర్థులుగా పోటీ చేస్తున్నారు.ఇక్కడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి విజయేంద్ర సింగ్ జననాయక్ పార్టీ నుంచి తన సొంత భార్య రీటా చౌదరితో తలపడుతున్నారు. భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం.

భద్ర నియోజకవర్గంలో బాబాయ్, అబ్బాయ్ మధ్య పోటీ

భద్ర అసెంబ్లీ స్థానంలో బీజేపీ టికెట్‌పై సంజీవ్ బేనీవాల్ పోటీ చేయగా, ఆయన అబ్బాయ్ అజిత్ బేనీవాల్ కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. అదేవిధంగా, మనీషా గుర్జార్ కాంగ్రెస్ టిక్కెట్‌పై ఖేత్రీ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయగా, ఆమె బీజేపీ టిక్కెట్‌పై బాబాయ్ ధరంపాల్ నుంచ్ సవాలును ఎదుర్కొంటున్నారు. నాగౌర్ సీటులో కూడా బీజేపీ టిక్కెట్టుపై జ్యోతి మిర్ధా పోటీ చేయగా,ఆమె మామ హరేంద్ర మిర్ధాకు కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చి రంగంలోకి దింపింది.

బస్సీ నియోజకవర్గంలో మాజీ ఐఏఎస్-ఐపీఎస్ బంధువుల మధ్య పోటీ

బస్సీ నియోజకవర్గంలో బీజేపీ నుంచి మాజీ ఐఏఎస్ చంద్రమోహన్ మీనా పోటీ చేస్తున్నారు. కాగా, ఆయన బంధువు, స్నేహితుడు మాజీ ఐపీఎస్ లక్ష్మణ్ మీనా కాంగ్రెస్ నుంచి టికెట్ తీసుకుని ఆయనను ఓడించారు. లక్ష్మణ్ మీనా కూడా బస్సీ అసెంబ్లీ నుంచి ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్నారు. గతసారి ఈ స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అలాగే భారీ మెజార్టీతో గెలుపొందింది.

గిరిజన బిడ్డ బ్రాండ్ అంబాసిడర్

- 'నర్మదియా'ను నియమించిన ఎలక్షన్ కమిషన్
- చేతులు . కాళ్ళు లేకున్నా అద్భుతమైన పెయింటింగ్స్

భోపాల్: గోండు గిరిజన కుటుంబంలో జన్మించిన మధ్యప్రదేశ్‌కు చెందిన ఈ బిడ్డకు పుట్టినప్పటి నుంచి అతనికి కాళ్లు, చేతులు లేవు. ఖన్నాట్ పంచాయితీలోని మారుమూల నర్మదా తోలా గ్రామంలో జన్మించిన ఆమె తండ్రి ఆమెకు పూజనీయమైన నది పేరు 'నర్మదియా' అని పేరు పెట్టారు. బాలికకు చేతులు, కాళ్లు లేవని ఎక్కడోచోట వదిలేయమని చాలా మంది బంధువులు చెప్పినా... తండ్రి వదల్లేదు ఆ బిడ్డ తండ్రి, 'ఆమె నా దేవత, ఆమె నా ఇంట్లో ఉండటం నా అదృష్టం' అన్నారు.



'నాన్న జీవించి ఉన్నంత వరకు నేను దీపావళిని ఇంట్లో జరుపుకోలేదు' అని ప్రియాంక చోప్రా తన తండ్రిని గుర్తుచేసునకుంది- జీవితం చాలా చిన్నది. అప్పట్లో నాన్న చెప్పిన మాటే ఇప్పుడు కరెక్ట్ అని తేలిపోయింది. ఓటరును చైతన్యపర్చటానికి ఎన్నికల సంఘం , జిల్లా యంత్రాంగం వికలాంగుల బ్రాండ్ అంబాసిడర్‌గా నర్మదియాను నియమించింది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆమెకు చేతులు, కాళ్ళు లేవు, అయినప్పటికీ ఆమె నోటితో రంగులు వేస్తుంది. ఈ రోజుల్లో, ఆమె తన కళా నైపుణ్యాన్ని తనలాంటి ఇతరులకు మాత్రమే కాకుండా, ఆరోగ్యంగా జన్మించిన వారి ఓటు హక్కును వినియోగించు కోలేని వారికి కూడా స్ఫూర్తినిస్తుంది..

కలెక్టర్ మాట్లాడుతూ 'మహిళ కావడంతో నర్మదియా బాయిని రోల్ మోడల్‌గా ఎంచుకున్నారు. ఎంతో మందికి ఆమె స్ఫూర్తి. కళలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్న వ్యక్తి.' నర్మదియ తన ఊరిలో రోడ్డు, తన చిన్న మట్టి గుడిసెలో మరుగుదొడ్డి గురించి ఆశలు పెట్టుకుంది. ఆమెకు ముప్పై ఏండ్లు. ఆమె స్నానం నుంచి మల విసర్జన వరకు తన ప్రాథమిక అవసరాలకు పూర్తిగా తన తల్లి ఇద్దరు మేన కోడళ్ళపై ఆధారపడి ఉంటుంది. 'దేవుడు నన్ను కొన్ని విషయాలలో దూరం చేసాడు, కానీ మాకు అన్ని పోరాట స్ఫూర్తిని ఇచ్చాడు. నేను పిల్లలతో ఆడలేను కాబట్టి నేను నా నోటితో రంగులతో ఆడటం ప్రారంభించాను. నేను ఇప్పుడు గోండ్ పెయింటింగ్స్ అమ్ముతున్నాను. వచ్చిన డబ్బు నా ఆత్మ గౌరవాన్ని పెంచుతుంది. అయితే, నా కుటుంబం నా బాధ్యత అని ఎప్పుడూ భావించలేదు. మన హక్కులు, అస్తిత్వం కోసం మనం పోరాడకపోతే ఇంకెవరు మన కోసం పోరాడుతారు?' ఈ బలమైన మహిళ కూడా అంబాసిడర్‌గా తన బాధ్యతను చాలా సీరియస్‌గా తీసుకుంటుంది. మీ ఓటు వేయడంలో మీకు ఏవైనా సందేహాలు ఉంటే, ఆమె వాటిని త్వరగా నివృత్తి చేస్తుంది. అతను ఇలా అంటాడు, 'నేను ఇప్ప టికే ప్రణాళికలు రూపొందించాను. నా కుటుంబం అంతా కలిసి ఓటు వేయ డానికి వెళ్తాం. ఇది మన హక్కుతో పాటు కర్తవ్యం. నర్మదియా తెలిపిన వివరాల ప్రకారం.. 'మా గ్రామా నికి ఇప్పటి వరకు సరైన రోడ్డు లేదు. చిన్నపాటి వర్షం కురిసినా బురద మయంగా మారిపోతుంది. ప్రజలు దానిపై నడవలేరు. నాతో సహా మా గ్రామంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలని నేను కూడా ఆశిస్తున్నాను. మేము మట్టి గుడిసెలో నివసిస్తున్నాం . నా కుటుంబ సభ్యులు నన్ను సమీపంలోని అడవికి తీసుకెళ్లాలి, తద్వారా నేను ఉపశమనం పొందుతాను.

సంపాదకీయం

పాలస్తీనాపై అమెరికా ద్వంద్వ వైఖరి



పాలస్తీనాపై ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండపై అనుసరిస్తున్న గర్హనీయమైన వైఖరితో మిత్రదేశాలలో అసహ్యకర పరిస్థితిలో అమెరికా పడింది. జపాన్ రాజధాని టోక్యో నగరంలో మంగళ, బుధవారాల్లో జరిగిన జీ7 కూటమి విదేశాంగ మంత్రుల సమావేశ తీరుతెన్నుల గురించి వెలువడిన విశ్లేషణల్లో ఇది ఒకటి. మొహం మీద ఛీ అంటూ ఉమ్మినా తుడుచుకొని పోయేవారికి సిగ్గూఎగ్గూ ఉండదు. ఏ దేశ చరిత్ర చూసినా ఏమున్నది గర్వకారణం అన్నట్లుగా ఈ కూటమిలోని దేశాల గతం, వర్తమానాన్ని చూస్తే దురాక్రమణ, యుద్ధాలు, నిరంకుశ శక్తులకు మద్దతు, సాధారణ పౌరులు, మానవ హక్కులను ఏడు నిలువుల లోతున పాతిపెట్టిన రక్తసిక్త చరిత్ర తప్ప మరొకటి కనిపించదు. ప్రతిరోజూ వందల మంది పిల్లలు, మహిళలు, ఏ పాపమూ ఎరగని సామాన్యులను బలితీసుకుంటున్న ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని ఖండించకుండా, తక్షణమే దాడులు నిలిపివేయాలని డిమాండ్ చేయకుండా మానవతా కారణాలతో విరామం పాటించాలని జీ7 కోరింది. విన్నపాలు, వేడుకోళ్లు, కన్నీళ్లు చూసి కత్తిదించిన వేటగాడు చరిత్రలో ఎక్కడా కానరాడు. అప్పుడో గంటో ఇప్పుడో గంటో ఆపమంటే ఆపుతాం తప్ప పాలస్తీనియన్ల వేట ఆపేది లేదని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు స్పష్టం చేసిన తరువాత ప్రపంచ ధనికదేశాల విఫల విన్యాసమిది.

> **మారణకాండను నివారించటంలో జీ7 సమావేశం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు కూటమిలో పెరిగిన దూరం, అపనమ్మకం కూడా వెల్లడైంది. ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకున్న పశ్చిమదేశాలు అమెరికా పాటలకు అనుగుణంగా నృత్యం చేసేందుకు సిద్ధం కాదనే సందేశాలు పంపుతున్నప్పటికీ అవి పూర్తిగా స్వతంత్ర వైఖరిని తీసుకొనే స్థితిలో లేవు. ఇది ఒక్క పాలస్తీనా, మధ్య ప్రాచ్య ప్రాంతానికే కాదు యావత్ ప్రపంచశాంతికి ముప్పు తెచ్చే పరిణామం.**

రెండు దేశాలను ఏర్పాటు చేయాలన్న ఐరాస తీర్మానాన్ని అడ్డుకుంటున్న ఇజ్రాయిల్ వైఖరి పట్ల గడచిన ఏడున్నర దశాబ్దాలలో ఈ ధనిక దేశాలన్నీ మొత్తం మీద దానికి దన్నుగా నిలుస్తున్నాయి. అనేక సందర్భాలలో కొన్ని దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నంత మాత్రాన దుర్మార్గాన్ని వ్యతిరేకించినట్లు కాదు. పాలస్తీనియన్- ఇజ్రాయిల్ పౌరుల మీద జరుపుతున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని గత నెలలో ఐరాస సాధారణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని జీ7లోని ఫ్రాన్సు ఒక్కటే సమర్ధించింది. కూటమిలోని కెనడా, జర్మనీ, ఇటలీ, బ్రిటన్, జపాన్ ఓటింగ్‌కు దూరంగా ఉండగా అమెరికా వ్యతిరేకించింది. ఐరాసలో వ్యతిరేకించిన అమెరికా టోక్యో జీ7 సమావేశంలో మానవతా పూర్వక కారణాలతో దాడులను నిలిపివేయాలని కోరటం ద్వంద్వ వైఖరికి పక్కా నిదర్శనం. ఉక్రెయిన్‌లో రష్యా అమలు జరుపుతున్న సైనిక చర్యను బేషరతుగా నిలిపివేయాలని కోరుతున్న పశ్చిమ దేశాలు ఇజ్రాయిల్‌కు ఆత్మరక్షణ హక్కు ఉందంటూ దాడులు జరపవచ్చని వెనకేసుకు వస్తున్నాయి. ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకొని తమ వాకిట ముంగిట ఆయుధాలను మోహరించి తమ భద్రతకు ముప్పు తెస్తున్న కారణంగానే దాడులు తప్ప వేరు కాదని రష్యా మొత్తుకుంటున్నా పశ్చిమదేశాలు పెడచెవిన పెడుతున్నాయి. పాలస్తీనా- ఇజ్రాయిల్ వివాదంలో పశ్చిమదేశాలు ముఖ్యంగా అమెరికా పెద్దఎత్తున ఆయుధాలను అందిస్తున్నది. యూదు దురహంకారుల దాడులను హమాస్ ఎదుర్కొంటున్నట్లు గానీ, దాని సాయుధులకు ఇతర దేశాలు ఆయుధాలు ఇస్తున్నట్లుగానీ ఎలాంటి రుజువులు లేవు. అసలు ప్రతిఘటనే లేదు, సామాన్య జనం, ఆసుపత్రులు, నిర్వాసితుల శిబిరాల మీద, ఐరాస సహాయ కేంద్రాల మీద 34 రోజులుగా ఇజ్రాయిల్ దాడులు జరుపుతున్నది. వాటిలో పదకొండువేల మంది పాలస్తీనియన్ పౌరులతో పౌరులతో పాటు 88 మంది ఐరాస సహాయ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. అయినప్పటికీ ఖండించటానికి జీ7కు నోరురాలేదు.

ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ మీద అమెరికాతో సహా అనేక దేశాల్లో పెద్దఎత్తున నిరసన వెల్లడి అవుతోంది. హమాస్ తీవ్రవాదులను అణిచివేస్తున్నామని చేస్తున్న ప్రచారం బూటకమని, గాజా ప్రాంతం మొత్తాన్ని మరుభూమిగా మారుస్తున్నారని, మరణిస్తున్నది అసహాయులైన పౌరులేనని రోజురోజుకూ తేటతెల్లం కావటంతో ఒత్తిడి పెరుగుతున్నది. జనాన్ని సంతుష్టీకరించేందుకు అమెరికా నాటకాలాడుతోంది. 'అది మంచిది కాదు', 'ఇది తగదు' అని ధర్మపన్నాలు వల్లించటం తప్ప ఇజ్రాయిల్‌ను నిలువరించేందుకు ఎలాంటి ప్రయత్నమూ లేదు. మధ్యధరా సముద్ర ప్రాంతానికి యుద్ధ ఓడలను పంపి, అరబ్బు దేశాలను రెచ్చగొడుతూ ఆ వివాదాన్ని మరింత రాజేయటం తప్ప మరొకపని లేదు. మారణ కాండను నివారించటంలో జీ7 సమావేశం వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు కూటమిలో పెరిగిన దూరం, అపనమ్మకం కూడా వెల్లడైంది. ధృతరాష్ట్ర కౌగిలిలో చిక్కుకున్న పశ్చిమదేశాలు అమెరికా పాటలకు అనుగుణంగా నృత్యం చేసేందుకు సిద్ధం కాదనే సందేశాలు పంపుతున్నప్పటికీ అవి పూర్తిగా స్వతంత్ర వైఖరిని తీసుకొనే స్థితిలో లేవు. ఇది ఒక్క పాలస్తీనా, మధ్య ప్రాచ్య ప్రాంతానికే కాదు యావత్ ప్రపంచశాంతికి ముప్పు తెచ్చే పరిణామం. అందువల్ల పశ్చిమ దేశాల మానవ హక్కుల బూటకాన్ని ఎండగట్టేందుకు, వాటి మెడలు వంచి దారికి తెచ్చేందుకు సకల శాంతి శక్తులు పూనుకోవాల్సి ఉంది.



గాజాపై ఇజ్రాయిల్ యుద్ధం - మతోన్మాదుల వైఖరి

కేరళలోని కలామస్సెరిలో క్రిస్టియన్ గ్రూపు సమావేశంపై జరిగిన బాంబు పేలుళ్ళను మతతత్వ పెట్టుబడిగా చేసుకోవాలన్న ఆత్రంతో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చేసిన యత్నాలు జుగుప్స కలిగిస్తున్నాయి. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధానికి సంబంధించి బీజేపీ-ఆర్‌ఎస్‌ఎస్ వర్గాల ప్రచారం తాలూకు విషపూరిత స్వభావాన్ని ఇది బయటపెట్టింది.

బాంబు పేలుళ్ల సంభవించిన వెంటనే, చంద్రశేఖర్ మాట్లాడుతూ, క్రిస్టియన్ సమావేశాన్ని జిహాదీ శక్తులు లక్ష్యంగా చేసుకున్నాయని అవాకులు చవాకులు పేలారు. ఆ సమావేశంలో ప్రసంగించేందుకు హమాస్ నేతను కేరళ ప్రభుత్వం అనుమతించిందని, పర్యవసానంగా 24 గంటల్లో బాంబు పేలుడు సంభవించిందని నిందించారు. సీపీ(ఐ)ఎం, కాంగ్రెస్‌లు బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. హమాస్ మాజీ చీఫ్ ఇస్మాయిల్ హనియె చేసిన ప్రసంగ పాఠం ఇంటర్‌నెట్‌లో అందుబాటులో వుంది, దాన్ని ఎవరైనా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, అంతే తప్ప హమాస్ నేత ప్రసంగాన్ని అనుమతించే ప్రశ్నే లేదు. పైగా, చంద్రశేఖర్, ఆయన పార్టీ చెబుతున్నట్లుగా హమాస్ ఐక్యరాజ్య సమితి ప్రకటించిన తీవ్రవాద సంస్థ కాదు.

బాంబు పేలుడు జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే, ఒక వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. ఈ దాడికి తనదే బాధ్యత అని ప్రకటించాడు. ఆ వ్యక్తి క్రైస్తవ గ్రూపులోని అసమ్మతి సభ్యుడు. ఇది మంత్రి చంద్రశేఖర్‌కు ఇబ్బందికరంగా పరిణమించింది కాబోలు. ఆయన చేసిన వ్యాఖ్యల్లోని విషాన్ని నిర్లక్ష్యం చేయరాదు. ఎందుకంటే, బీజేపీ, హిందూత్వ శక్తులకు సంబంధించిన సోషల్ మీడియా గ్రూపులు అదే పనిగా సాగిస్తున్న పాలస్తీనా వ్యతిరేక మతోన్మాద ప్రచారం తరహాలో ఈ వ్యాఖ్యలు వున్నాయి. పాలస్తీనియన్లందరూ జిహాదీలని, హమాస్ తీవ్రవాద సంస్థ అని ముద్ర వేశారు. ఇజ్రాయిల్ ఇప్పుడు ఎలాగైతే తీవ్రవాద హింసను ఎదుర్కొంటోందో అలాగే భారత్‌లో ముస్లింల నుండి కూడా హిందువులు ఇటువంటి ముప్పే ఎదుర్కొంటారని వారు హెచ్చరిస్తున్నారు. ఇస్లామా ఫోబియాను పెంపొందించేందుకు పాలస్తీనియన్లు, హమాస్ అత్యాచారాలకు పాల్పడ్డారంటూ కట్టుకథలు అల్లి, వాటిని విస్తృతంగా ప్రచారంలో పెడుతున్నారు. ఇస్లామిక్ తీవ్రవాదంపై పోరాటంలో ఇజ్రాయిల్‌ను ఒక నమూనాగా చూపుతున్నారు. ఈ మతోన్మాద ప్రాపంచిక దృక్పథం స్వతంత్ర దేశం కోసం పాలస్తీనియన్లు జరుపుతున్న పోరాటాన్ని ముస్లిం సమస్యగా చూస్తోంది. పాలస్తీనియన్లను వారి మాతృభూమి నుండి వెళ్ళగొట్టి జాతి ప్రక్షాళన గావించాలని చూస్తున్న యూదు దురహంకార ప్రాజెక్టుకు సహజంగానే మద్దతునిస్తోంది. తమ హక్కుల కోసం పోరాడుతున్న పాలస్తీనియన్లను తీవ్రవాదులుగా చిత్రిస్తూ ఇజ్రాయిల్ ప్రభుత్వం, యూదు తీవ్రవాదులు సాగించే ప్రచారాన్నే మక్కీకి మక్కీగా ఆర్‌ఎస్‌ఎస్-బీజేపీ అనుసరిస్తున్నాయి. హిందూత్వ వ్యవస్థాపకుడు వి.డి.సావర్కర్ కాలం నుండి హిందూ మితవాద జాతీయవాదులు యూదువాదానికి... అరబ్బులను, పాలస్తీనియన్లను తరిమికొట్టడం ద్వారా ఇజ్రాయిల్ దేశ ఏర్పాటుకు మద్దతునిస్తూనే వున్నారు.

ఈ హిందూత్వ ప్రపంచ దృక్పథమే ఈనాడు మోడీ ప్రభుత్వ వైఖరిని నిర్దేశిస్తోంది. ఇజ్రాయిల్‌ను పూర్తిగా సమర్థిస్తూ, గాజాపై కాల్పుల విరమణకు ఇచ్చే పిలుపులను తిరస్కరిస్తూ జో బైడెన్, రిషి సునాక్, ఒలాఫ్ షల్జులతో నరేంద్ర మోడీ కూడా జతగట్టారు. మానవతా సంధి కోసం పిలుపిస్తూ ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌లో గైర్హాజరవడం ద్వారా భారత్, ప్రపంచ పేద దేశాల వైఖరికి దూరం పాటించింది. ఇజ్రాయిల్‌కు గుడ్డిగా మద్దతిస్తున్న పశ్చిమ దేశాల సరసన చేరింది. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి 120 దేశాలు మద్దతిచ్చాయి. గాజాపై ఆటవిక దాడి, దండయాత్ర జరుగుతుంటే, ఇజ్రాయిల్ సాయుధ బలగాలు పాల్పడుతున్న యుద్ధ నేరాలపై భారత ప్రభుత్వం మౌనం వహిస్తోంది. వంద మందికి పైగా పౌరులు మరణించినటువంటి ఉత్తర గాజాలోని జబాలియా శరణార్ధ శిబిరంపై బాంబు దాడి తర్వాత కొన్ని యూరోపియన్ దేశాల విదేశాంగ మంత్రులు యుద్ధంలో అంతర్జాతీయ నిబంధనలకు కట్టుబడి ఉండాలని ఇజ్రాయిల్‌ను కోరారు. కానీ భారత విదేశాంగ శాఖ మాత్రం ఈ విషయంలో మౌనం వహించింది.

ప్రత్యేక స్వతంత్ర దేశం కావాలని కోరుతున్న పాలస్తీనియన్ల ఆశయం పట్ల నిబద్ధత ఉందంటూనే, మరో పక్క ఇజ్రాయిల్‌కు మద్దతును ఇస్తూ రెండింటినీ సమతుల్యం చేస్తున్నామనే సాకుతో దానికి తిలోదకాలిస్తున్నది. మహిళలు, చిన్నారులతో సహా గాజాలోని ప్రజలపై మూకుమ్మడి హత్యలకు, తినడానికి తిండి, తాగడానికి నీరు లేక సామూహిక ఆకలిచావులకు పాల్పడేందుకు నెతన్యాహు ప్రభుత్వానికి అమెరికా పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. ఈ అమానవీయమైన వ్యూహానికి మోడీ ప్రభుత్వం సహకరిస్తోంది. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో పాలస్తీనా ప్రజలకు మద్దతునివ్వక పోగా, పాలస్తీనియన్లకు మద్దతుగా, ఇజ్రాయిల్ దూకుడుకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు, ఆందోళనలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలు అణచివేస్తున్నాయి. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సమావేశాన్ని నిర్వహించేందుకు యత్నించిన 92 ఏళ్ళ మాజీ జనసంఘ్ నేతను జమ్మూలో అరెస్టు చేయడం ఇందుకు తాజా ఉదాహరణ.

కాల్పుల విరమణకు ఇజ్రాయిల్ ప్రభుత్వం తిరస్కరిస్తుండడం చూస్తుంటే గాజాలో యుద్ధం సుదీర్ఘంగా సాగేలా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో పాలస్తీనియన్లకు సంఘీభావంగా వామపక్షాలు, ప్రజాస్వామ్య శక్తులు తమ పోరాటాన్ని, ఉద్యమాలను మరింత విస్తరించి, ఉధృతం చేయాల్సిన అవసరం వుంది. ఈ అంశంపై మోడీ ప్రభుత్వ విప్లవ ప్రతీఘాత, మతోన్మాద వైఖరిని ఎండగట్టాల్సి వుంది.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కేవలం దయాగుణంతోనే ఈ ప్రపంచాన్ని మార్చొచ్చు



డాక్టర్ దేవరాజు మహారాజు

విశ్వ దయాగుణోద్యమం (GLOBAL KINDNESS MOVEMENT)లో భాగంగా ప్రతి సంవత్సరం 13 నవంబర్ న ప్రపంచ దయాగుణ దినాన్ని (WORLD KINDNESS DAY) జరుపుకుంటున్నాం. మానవీయ విలువల్ని పెంపొందించుకోవడానికి ప్రేమ, సౌహార్ద్రాలతో మానవ జీవనం మనుగడ సాగించడానికి. ఒకరి పట్ల ఒకరికి గల గౌరవాన్ని, బాధ్యతను తెలుపుకోవడానికి ఈ రోజును జరుపుకుంటున్నాం. ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే కాదు జాతుల మధ్య, సమాజాల మధ్య, ప్రాంతాల మధ్య, దేశాల మధ్య కూడా వెల్లివిరియాలని. 'వసుదైక కుటుంబకం' అనే భావన అన్ని రకాలుగా, అన్ని స్థాయిల్లో ఏర్పడాలనీ - అంతకు ముందు ఏర్పడింది వర్ధిల్లుతూ ఉండాలనీ ఒక ఆకాంక్షతో, ప్రపంచ పౌరులు ఈ రోజును జరుపుకుంటున్నారు. సంతోషాన్ని, కృతజ్ఞతా భావాన్ని వ్యక్తం చేయడానికి పసుపు పచ్చరంగును సంకేతంగా ఎంచుకున్నారు. మొదటిసారిగా ఇది 1998లో ప్రారంభమైంది.

> **"ఒక చిరునవ్వే దయాగుణానికి సంబంధించిన అంతర్జాతీయ భాష చెవిటి వాళ్లు వినగలిగేది, గుడ్డివాళ్లు చూడగలిగేది కేవలం దయాగుణాన్ని మాత్రమే".**
> - ప్రపంచ ప్రసిద్ధ రచయిత మార్క్ ట్విన్.

దయాగుణాన్ని మించిన విజ్ఞత మరొకటి లేదు. దయాగుణమనేది ఒక గొప్ప కానుక. అది ఉచితంగా ఇవ్వగలిగేది. దాన్ని తప్పకుండా పంచుతూ పోవాలి. ఎదుటివాళ్లు ఎవరూ అని చూడకుండా, తిరిగి వాళ్లు మనకేమివ్వగలరని చూడకుండా, ఇతరులకు ఇస్తూ ఉండడమే దయాగుణం! అలాంటి వారి దగ్గర ఉన్న దయా ధనం ఎన్నటికీ తరిగిపోదు. ఇతరులకు ఇచ్చి పేదవాడై పోయిన వాడు, చితికి పోయినవాడు, చెడిపోయినవాడు. ప్రపంచంలో ఎవడూ లేడు, దయలోంచి వచ్చిన ప్రేమతో చెప్పిన - చిన్న మాటయినా సరే, ఎదుటి వారి జీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తుంది. ఒక్కోసారి మార్చేస్తుంది కూడా! దయతో చేసే చిన్న సహాయమైనా సరే, దానికి ప్రేమను జత చేస్తే - ఆ సహాయం విలువ ఎన్నోరెట్లు పెరుగుతుంది. అందుకే మనుషుల్లో దయా గుణాన్ని వెలికి తీయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పడానికే ప్రపంచ కరుణ రస దినాన్ని' జరుపుకుంటూ ఉండాలి. మనమంతా మనుషుల మన్నది గుర్తు చేసుకుంటూ ఉండాలి!

మనమంతా ఒక్కటే - అన్న భావన ఉన్నప్పుడే పైవన్నీ జరుగుతాయి. మనుషుల్లో స్థాయీ భేదాలు లేవు. అందరం ఒక్కటే అన్నది ఆధునిక జన్యు శాస్త్రం చెప్పింది. ఇందులో ఏ ఒక్క విషయమూ దేనికదే విడిగా ఉండదు. ఎందుకంటే అన్నీ ఒక దానితో ఒకటి అంతర్గతంగా పెనవేసుకుని ఉన్న విషయాలు మంచితనం లేకపోతే దయాగుణం ఉండదు. మంచివాడు కాగానే సరిపోదు. అతడు జ్ఞానవంతుడైనపుడే సమాజానికి ఉపయోగపడతాడు. అజ్ఞానిగా ఉన్నవాడికి ఏది మంచో ఏది చెడో తెలియదు. దయ ఎప్పుడు ఎవరి మీద చూపాలో తెలియదు. ఇలా ఒక దగ్గర కదిలిస్తే తీగంతా కదులుతుంది. ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన, ప్రపంచం వర్ధిల్లాలంటే ముందు వైజ్ఞానిక దృక్పథం అవసరం. అది నిండుగా ఉన్నవాడే విశ్వ మానవుడవుతాడు. అలా అయినప్పుడే వ్యక్తుల నుండి దేశాల దాకా ఆ స్థాయిలో చేయవల్సిన పనులు ఏమిటన్నది నిర్ణయించుకోగలడు.

దయను చూపించు- 'BE KIND' అని 13 నవంబర్‌న ఒక్కరోజు ఫ్లకార్డులు పట్టుకుని రోడ్ల మీద తిరగడం కాదు. జాతుల మధ్య వైరాల్ని దేశాల మధ్య యుద్ధాల్ని ఆపడానికి చేయాల్సిన కార్యక్రమాలేవో ఆలోచించుకోవడానికి, చర్చించుకోవడానికి, సరైన నిర్ణయాలు తీసుకోవడానికి వాటిని ఆచరించడానికి'WORLD KINDNESS DAY' స్ఫూర్తినివ్వాలి! కులమతాల, జాతుల, ప్రాంతీయ హద్దుల్ని, రాజకీయ విభేదాల్ని, దేశాల సరి హద్దుల్ని దాటి - విశ్వ జనులందరూ ఒక సదభిప్రాయ సోదరత్వ భావనకు రావడానికి ఈ 'వరల్డ్ కైండ్ నెస్ డే' తోడ్పడాలి! మంచి కృషిని అభినందించడానికి, మంచి అవగాహనను పెంచడానికి, మానవాళిని ఒక దయాగుణంతో ఐక్యం చేయడానికి. ప్రపంచ వ్యాప్తంగా మానవుల స్థితిగతుల్ని మెరుగుపరచడానికి 'వరల్డ్ కైండ్‌నెస్ డే' జరుపుకుంటూ ఉండాలి!!



ఈ ప్రపంచాన్ని మార్చడం ఎలాగా? అని తల బద్దలు కొట్టుకోనవసరం లేదు. అది నిస్సందేహంగా దయాగుణంతోనే సాధ్యం. దాన్ని వేల సంవత్సరాల క్రితమే మన దేశంలో గౌతమ బుద్ధుడు ఆచరించి చూపాడు. అనుసరించమన్నాడు. కానీ, కొన్ని దుష్ట శక్తులే ప్రతిబంధకమయ్యాయి. వాటిని ఇప్పుడు ఛేదించుకుంటూ ముందుకు పోవాల్సి ఉంది. 'నువ్వే దీపానివైపో' - అన్నాడు బుద్ధుడు. నువ్వు దీపానివైనపుడు సహజంగా నీ నుండి వెలుగులు ఇతరులకు అందుతాయి. దీపమంటే జ్ఞానం, నువ్వే జ్ఞానానివైనప్పుడు నీ నుండి జ్ఞానం ఇతరులకు అందుతుంది. నువ్వు దీపమైనా, జ్ఞానమైనా-వెలుగుల్ని, జ్ఞానాన్ని ఇతరులకు అందించాలంటే నీకు దయాగుణం ఉండడం తప్పనిసరి! నువ్వే దయా గుణానివై పో- అప్పుడు దయా గుణం నీ నుండి ఇతరులకు అందుతుంది - ప్రపంచంలో దయార్ద్ర హృదయులెందరో ఉన్నారు.నీకు ఎవరూ కనబడడం లేదని బెంబేలు పడతావెందుకూ? నువ్వే దయామయుడవై పోవచ్చు కదా? నీకు ఆ అవకాశముంది. ప్రపంచ పౌరులందరూ ఆ అవకాశాన్ని తీసుకుంటే సమాజాలు దేశాలూ మారిపోతాయి! యుద్ధాలు ఆగిపోతాయ్!!

మూర్ఖుడి దగ్గర బోలెడంత మూర్ఖత్వం ఉంటుందికదా? దాన్ని ఇతరులకు దయతో పంచుతూ ఉంటే ప్రపంచం మూర్ఖ ప్రపంచం అవదా? అని కొందరికి అనుమానం రావచ్చు. ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం గమనించాలి.మూర్ఖుడికి కోపం, క్రోధం, అహంకారం, అసహనం లాంటివి ఉంటాయి. అవి వదిలేస్తేనే వాడు విజ్ఞుడవుతాడు. మంచివాడవుతాడు అప్పుడే అతనికి దయాగుణం అబ్బుతుంది.

అంతర్జాతీయంగా 13 నవంబర్ 1998న ప్రారంభమైన ఈ దయాగుణదినం ఆస్ట్రేలియా, కెనడా, నైజీరియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్, ఇటలీ, యు.కె.లో మాత్రమే కాదు. భారతదేశంలో కూడా జరుపుతున్నారు. వివిధ దేశాలలో సుమారు 38 ప్రధాన ప్రపంచ మహానగరాల్లో జరుపుతున్నారు. దేశాలన్నింటితో సంతకాలు చేయించి. సమైక్యంగా ఒక డిక్లరేషన్ విడుదల చేయించాలని ఐక్యరాజ్య సమితికి నివేదికలు అందాయి. త్వరలో దానికి ఒక రూపం వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి.

ఆ రోజు ఏం చేస్తున్నారంటే - పరిచయం ఉన్నా లేక పోయినా అందరితో చేతులు కలిపి 'హేప్పీ కైండ్‌నెస్ డే' - అని చెప్పుకోవడం. ఒకరికి ఒకరు పసుపు పచ్చని పూలు ఇచ్చుకోవడం. దగ్గరికి తీసుకుని హత్తుకోవడం చేస్తున్నారు. దయాగుణం ఇతివృత్తంగా కొన్ని దేశాల్లో సంగీత కచేరీలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు ప్రత్యేకత గురించి ఎన్నో దేశాల్లో ఉపన్యాసాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రియమైన వారి దగ్గరికెళ్ళి వారి వల్ల తమ జీవితమెంత ఉత్తేజితమయ్యిందో సౌమ్యంగా చెప్పుకుంటారు. లేదా ఒక మెసేజ్/ఇ-మెయిల్ పంపుకుంటారు. అందుబాటులో ఉంటే వారి కంప్యూటర్ స్క్రీన్ మీద గాని, వారి కారు ముందు అద్దం మీద గానీ మంచి సందేశం - కామెంట్ పెడతారు. ఇవన్నీ ఎందుకంటే స్నేహ బంధాల్ని, బాంధవ్యాల్ని మరింత లోతుగా పటిష్ట పరుచుకోవడానికే - ఇలాంటి ప్రయత్నాలు సంఘాల మధ్య, సమాజాల మధ్య, దేశాల మధ్య కూడా జరుగుతున్నాయి. అవి ఇంకా జరగాలి అప్పుడే 'వరల్డ్ కైండ్‌నెస్ డే' సార్థకమౌతుంది.

ఇవన్నీ కాకుండా పాఠశాల, కళాశాల పిల్లలకు - సహాయం చేయడం గురించి, దయ చూపించడం గురించి బోధిస్తున్నారు. ఆ లేత మనసుల్ని మంచి ఆలోచనలతో నింపుతున్నారు. దగా, మోసం వంటి వాటిని అణిచిపెట్టి దయ, సానుభూతి, సహకారం వంటి వాటిని పిల్లల మనసుల్లో నాటుకునేట్లు చేయాలని ప్రయత్నాలు జరుగు తున్నాయి. పిల్లల పట్ల శ్రద్ధ చూపే ఈ కార్యక్రమాలకు ఎన్‌జిఓలు, ప్రయివేట్ సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగాలు అన్నీ కొన్ని దేశాలలో నైతే చాలా చురుకుగా పాల్గొంటున్నాయి. సంప్రదాయాల పేరుతో అబద్ధాల కట్టుకథల ఆధారంగా చేసుకునే పండగలు మానెయ్యాలి. వాస్తవాలేమిటో, నిజాలేమిటో తెలుసుకోగలగాలి. మనిషి కేంద్రంగా అతడు సాధించిన ఘన విజయాల్ని నెమరువేసుకోవాలి! ఆధునిక జీవితానికి దోహదపడే విధంగా సమాంతర వేడుకలకు, ఉత్సవాలకు రూపకల్పన చేసుకోవాలి! పాత నిర్వచనాల్ని తప్పదు - మార్చుకోవాలి!!

దయా గుణానికున్న ఔన్నత్యాన్ని భ్రమల్లో, కల్పితాల్లో ద్విగిణీకృతం చేసుకున్నంత మాత్రాన సమాజంలో మార్పు రాదు. వాస్తవ జగత్తులో ప్రత్యక్షంగా దాన్ని అనుభవంలోకి తెచ్చినపుడే సమాజ స్వరూపం మారుతుంది. జీవిత మంటే నటిస్తూ వినోదం అందించే నాటకమో, సినిమాయో, టి.వి. సీరియలో కాదు. జీవితం ఉన్నది జీవించడానికి! జీవితంలో ఉండాల్సినవి నిజం, నిబద్ధత, ప్రేమ, ఆప్యాయత, సహనం, సహకారం- మనసు లోతుల్లో దయాగుణం లేకపోతే ఇవేవీ ఉండవు -

> **ఒక్క క్షణం - ఒక రోజునే మార్చగలదు**
> **ఒక్క రోజు - ఒక జీవితాన్నే మార్చగలదు**
> **ఒక్క జీవితం - ప్రపంచాన్నే మార్చగలదు** - బౌద్ధ ధమ్మం

A WARM SMILE IS THE UNIVERSAL LAGUAGE OF KINDNESS.

HAPPY KINDNESS DAY TO ALL.

(13 NOVEMBER 2023 WORLD KINDNESS DAY)

- సుప్రసిద్ధ సాహితీవేత్త, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ (మెల్బోర్న్ నుంచి)

> **ఈ ప్రపంచాన్ని మార్చడం ఎలాగా? అని తల బద్దలు కొట్టుకోనవసరం లేదు. అది నిస్సందేహంగా దయాగుణంతోనే సాధ్యం. దాన్ని వేల సంవత్సరాల క్రితమే మన దేశంలో గౌతమ బుద్ధుడు ఆచరించి చూపాడు. అనుసరించమన్నాడు. కానీ, కొన్ని దుష్టశక్తులే ప్రతిబంధకమయ్యాయి. వాటిని ఇప్పుడు ఛేదించుకుంటూ ముందుకు పోవాల్సి ఉంది. 'నువ్వే దీపానివైపో' - అన్నాడు బుద్ధుడు. నువ్వు దీపానివైనపుడు సహజంగా నీ నుండి వెలుగులు ఇతరులకు అందుతాయి. దీపమంటే జ్ఞానం, నువ్వే జ్ఞానానివైనప్పుడు నీ నుండి జ్ఞానం ఇతరులకు అందుతుంది. నువ్వు దీపమైనా, జ్ఞానమైనా-వెలుగుల్ని, జ్ఞానాన్ని ఇతరులకు అందించాలంటే నీకు దయాగుణం ఉండడం తప్పనిసరి!**

> **ఇవన్నీ కాకుండా పాఠశాల, కళాశాల పిల్లలకు - సహాయం చేయడం గురించి, దయ చూపించడం గురించి బోధిస్తున్నారు. ఆ లేత మనసుల్ని మంచి ఆలోచనలతో నింపుతున్నారు. దగా, మోసం వంటి వాటిని అణిచిపెట్టి దయ, సానుభూతి, సహకారం వంటి వాటిని పిల్లల మనసుల్లో నాటుకునేట్లు చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. పిల్లల పట్ల శ్రద్ధ చూపే ఈ కార్యక్రమాలకు ఎన్‌జిఓలు, ప్రయివేట్ సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగాలు అన్నీ కొన్ని దేశాలలో నైతే చాలా చురుకుగా పాల్గొంటున్నాయి. సంప్రదాయాల పేరుతో అబద్దాల కట్టుకథల ఆధారంగా చేసుకునే పండగలు మానెయ్యాలి. వాస్తవాలేమిటో, నిజాలేమిటో తెలుసుకోగలగాలి. మనిషి కేంద్రంగా అతడు సాధించిన ఘన విజయాల్ని నెమరువేసుకోవాలి!**

పాలక ఉల్లంఘనలు- ప్రజాఉదాసీనతలు



సంగిరెడ్డి హనుమంత రెడ్డి
9490204545

ప్రజాప్రతినిధులైన పాలకులు ఏనాడో వాణిజ్యవేత్తల వస్తువులుగా మారారు. ఈనాడు సరుకులు అయ్యారు. విలువలను, విధులను మరిచారు. యథా రాజా తథా ప్రజా. చైతన్యశక్తులు బలహీనపడ్డాయి. ప్రజాఉదాసీనత పెరిగింది. పాలితుల విధులు, బాధ్యతలు, పౌరవిలువలు, ఓటర్ల కర్తవ్యాలు కూడా సరుకులుగా మార్చబడ్డాయి. కేవలం ఉపయోగ విలువ కలిగి, ప్రయోజనాలను మాత్రమే కలిగించే పదార్థం వస్తువు. అమ్మకాలు, కొనుగోళ్ళకు గురయిన వస్తువు సరుకు. అంటే నేటి నాయకుల బాధ్యతలు, విధులు, ప్రజల అభిప్రాయాలు, ఓట్లు అమ్మకాలకు, కొనుగోళ్లకు గురవుతున్నాయన్న మాట. ఈ స్థితికి పాలకులదే బాధ్యత.

అంతర్యుద్ధాన్ని సమర్థతతో ఎదుర్కొని బానిసత్వ నిర్మూలన చట్టం చేసిన అమెరికా పూర్వ అధ్యక్షులు అబ్రహం లింకన్ వర్ణించినట్లు ప్రజల కోసం, ప్రజల చేత ఏర్పడే ప్రజల ప్రభుత్వం ప్రజాస్వామ్యం. కోట్లాది ప్రజలు పాలనలో పాల్గొన లేరు. వారి ప్రతినిధులు ప్రజల తరపున నిర్ణయాలు తీసుకుంటారు. ప్రభుత్వం, చట్టాల ఏర్పాటు, కార్యనిర్వహణలలో పాల్గొంటారు. ఈ ప్రజాప్రతినిధులు ప్రజలకు బాధ్యులుగా, విశ్వసపాత్రులుగా, శ్రేయోభిలాషులుగా ఉండాలి. ఎన్నికల ద్వారా ప్రజా ప్రతినిధులను నియమిస్తారు. ప్రాంతాల, ప్రజా సాంద్రత ఆధారంగా నిర్ణయించిన నియోజకవర్గాల్లో పజాప్రతినిధుల ఎన్నికల్లో అర్హతగల పౌరులు పోటీపడతారు. ఓటు హక్కు గల పౌరులు వారికి ఓటేస్తారు. ఎక్కువఓట్లు పొందిన అభ్యర్థులు ప్రజా ప్రతినిధులవుతారు. మెజార్టీ పార్టీ లేదా కూటమి నాయకుడు ముఖ్యమంత్రి, లేదా ప్రధానమంత్రి అవుతారు. ప్రభుత్వ అధిపతి అవుతారు. ప్రజాస్వామ్యంలో సూత్రప్రాయంగా ప్రజలే నాయకులు. ప్రజాప్రతినిధులు ప్రజల ఆకాంక్షలను, అవసరాలను తీర్చే నిర్ణయాలు తీసుకోవాలి. చట్టాలు చేయాలి. స్వార్థానికి, స్వార్జనకు, ఆశ్రిత పక్షపాతానికి పాల్పడరాదు. ఆదాయ, లాభాల పదవులు చేపట్టరాదు. కొందరు లాభార్జనల వాణిజ్యవేత్తలుగా కొనసాగుతున్నారు. నేడు దీనిపై నియంత్రణ లేదు.


ప్రజలు సమాజానికి బాధ్యతలు గల సజీవ స్తంభాలు. జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించడం, చట్టాలను పాటించడం, దేశాధికారాన్ని, సమైక్యత సమగ్రతలను, ప్రజల ఆస్తులను కాపాడటం, పన్నులు చెల్లించడం, సాంస్కృతిక వారసత్వ స్థలాల, ప్రకృతి, పర్యావరణాల భద్రత, సంరక్షణ, సౌభ్రా తృత్వ నిర్వహణరాజ్యాంగం నిర్దేశించిన పౌరుల నైతిక బాధ్యతలు, విధులు. ప్రజలు తమ హక్కులనే కాదు బాధ్యతలనూ తెలుసుకో వాలి, నిర్వహించాలి. ఇవి సమాజ వికాసానికి, దేశ ప్రగతికి దోహదపడతాయి. చాలామందికి పార్లమెంటు, శాసనసభల సభ్యుల పాత్ర, బాధ్యతలు తెలియవు.

ప్రజాహక్కుల రక్షణ ప్రజాస్వామ్య లక్ష్యం. సమానత్వ, మత స్వేచ్ఛ, దోపిడీ నిరోధం, సంస్కృతి, విద్య, ఆరోగ్యం, స్వేచ్ఛ మొదలగు ప్రాథమిక హక్కులను రాజ్యాంగం ప్రజలకు ఇచ్చింది. ఈ హక్కుల భద్రత ప్రభుత్వ బాధ్యత. ప్రజలకు విద్యావైద్యాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలి. శాస్త్రీయ దృక్పథం, మానవవాదం, జిజ్ఞాస, సంస్కరణల స్ఫూర్తి పెంపునకు పౌరులు పాటుపడాలని రాజ్యాంగం ఆదేశించింది. ఒకరి హక్కులో మరొకరి బాధ్యత ఉంటుంది. పాలకులూ ప్రజలే. వారు బాధ్యతల నిర్వహణలో ఆదర్శంగా ఉండాలి. అప్పుడే ప్రజల హక్కులు రక్షించబడతాయి. బాధ్యతలు, విధుల పట్ల ప్రజల పట్టనితనం కంటే పాలకుల అశ్రద్ధ సమాజానికి, దేశానికి ఎక్కువ హాని చేస్తుంది. ప్రాథమిక హక్కులతో పాటు విధులను ప్రజలు మరువ రాదు. రాజ్య విధాన ఆదేశిక సూత్రాలను పాలకులు తమ అధికార నిర్వహణకు, ఆస్తుల సంపాదనకు కాక ప్రజల సౌకర్యం కోసం అమలు చేయాలి.

నేటి ప్రజాప్రతినిధులలో అత్యధికులు నేరస్తులే. మన పాలకులు విద్య ఆరోగ్యాలను నిజీకరించారు. ప్రయివేటు సంస్థలకు ఇచ్చారు. నియమ నిబంధనలను గాలికొదిలి ప్రకృతి వనరులను, దేశ సంపదను తమ ఆశ్రితులకు అతిచౌకగా అమ్మేస్తున్నారు. తస్మదీయ వాణిజ్యవేత్తలను బెదిరించి వారి అధీనంలోని ప్రజాసౌకర్య వాణిజ్య వనరులను అస్మదీయులకు అప్పజెపుతున్నారు. అనేక రకాల అవినీతులను ప్రోత్సహిస్తున్నారు. ఎన్నికల్లో, ప్రజల, ప్రజాప్రతినిధుల కొనుగోళ్ళకు అక్రమంగా కోట్లాది రూపాయల నిధులు లాక్కుంటున్నారు. వారే ప్రత్యక్ష పరోక్ష అత్యాచారాలకు, హత్యలకు, మతోన్మాద మానవ హననాలకు కారణమవుతున్నారు. ఓటర్లను కొనడం పాత పద్ధతి. ఈ రోజు ప్రజాప్రతినిధులనే కొంటున్నారు. తమ పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వాలను మారుస్తున్నారు. రాజ్యాంగ నిర్దేశిత లౌకికత్వానికి తూట్లు పొడుస్తున్నారు. మన ప్రథమ ప్రధాని నెహ్రూ రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌నే సోమనాథ్ దేవాలయ పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరుకావద్దని, లౌకిక దేశఅధ్యక్షునికి అది తగదని రాశారు. ప్రపంచ సర్వధర్మ (వైదికవాద) సమావేశాలకు వెళ్ళొద్దని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇద్దరికీ సలహా ఇచ్చారు. రెండు సందర్భాలలో వారు మేము హాజరవుతామని భీష్మించారు. ఆ నేపథ్యంలో, మీరు రాజేంద్ర ప్రసాద్‌గా, రాధాకృష్ణన్‌గా వెళ్ళాలి. మీ ప్రాతినిధ్యానికి ఖజానా నుండి రూపాయి కూడా ఖర్చుపెట్టకూడదని ఆంక్షలు విధించారు. నేటి ప్రధాన సేవకుడు మోదీ పౌరోహిత్య అర్హత, సపత్ని సహచరికాకపోయినా దేవాలయాల శంకుస్థాపనలు, ప్రారంభాలు తానే హిందూత్వ విరుద్ధంగా చేస్తున్నారు. రామాలయ నిర్మాణ సంస్థను నియమించమని ప్రభుత్వాన్ని ఆదేశించే అలౌకిక తీర్పుల స్థాయికి కోర్టులను దిగజార్చారు. సమానత, మత స్వేచ్ఛ, పత్రికా స్వేచ్ఛ, జీవించే హక్కులను ఏకపక్ష నల్ల చట్టాలతో రద్దు చేస్తున్నారు. దేశ సమాఖ్య స్వభావాన్ని ధ్వంసం చేశారు. రాష్ట్రాల జాబితాలోని అంశాల్లో చట్టాలు చేస్తున్నారు. వ్యవసాయ, విద్యుత్తు వితరణ సవరణ చట్టాలు ఈ కోవలోవే.

స్టాన్ స్వామి జైలు చావులను, 90 శాతం వికలాంగుడు ఆంగ్ల భాషాచార్యులు సాయిబాబా దశాబ్దాల బెయిలు లేని జైలు జీవితాలను పట్టించుకోని నాయకులు అవినీతి ఆరోపణలపై తమ అరెస్టులు అన్యాయం అంటారు. రోగాలు అప్పుడే బయటపడతాయి. తమదే నిజం అంటారు. తమ మాట నెగ్గింపే ప్రజాస్వామ్య విజయమని యాగీ చేస్తారు. పార్టీ వరిష్ఠ నాయకులను వదిలేసి కుటుంబ సభ్యులే ప్రచారాలు చేస్తారు. వారసత్వ రాజకీయాలకు ఇది నాంది. అధికారులు సొంత కులస్తుల దగ్గర కూడా లంచాలు తీసుకోకుండా తమ విధులను నిర్వహించరు. చట్టాలను గౌరవించరు. పన్నులు ఎగ్గొడతారు. దేశ సమగ్రత, సమైక్యతలు పట్టవు. దేశ సంపద ఆక్రమణలో వారే విక్రములు. తమ కులస్తులకు, మతస్తులకు కూడా సాయం చేయరు. అలా చేసి ఉంటే మతాలయాల ముందు అడుక్కునేవారు ఉండేవారే కాదు. తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను కులమతాల ఆధారంగా విభజిస్తారు. అమాయక ప్రజలు ఈ ఉచ్చులో పడిస్వార్థ రాజకీయ రెచ్చగొట్టుళ్ళకు లొంగుతున్నారు. అప్రజాస్వామికంగా ప్రవర్తిస్తున్నారు. శాస్త్రీయ దృక్పథానికి పాలక పాలిత వర్గాలు రెండూ తిలోదకాలిచ్చాయి. మత అసహనంతో ఇరువర్గాలకు పూనకం వస్తుంది. ఎక్కడా సౌభ్రాతత్వం కనపడదు. ప్రతి చోటా మోసాలు, కుట్రలు, కుతంత్రాలే.

నేటి పాలకులు ఆధిపత్యభావజాల ఆచార్యులు.అధికసంఖ్యాక మతస్తుల పక్షపాతులు. వైదికావాదులే సంఘ్ ప్రజలు. మతోన్మాద పెట్టుబడిదారి పాలకులకు బహుళజాతి సంస్థల యజమానులు, వాణిజ్యవేత్తలు, సంపన్నులు వస్తువులు. పేదలు, దళితులు, స్త్రీలు, వెనక్కు నెట్టబడ్డ కులాలవారు సరుకులు. మానవత్వం, మనిషితత్వం నిరాకరించబడ్డ జీవులు చైతన్యంతో ఆలోచించాలి.



> **మన ప్రథమ ప్రధాని నెహ్రూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్‌నే సోమనాథ్ దేవాలయ పునఃప్రారంభ కార్యక్రమానికి హాజరుకావద్దని, లౌకిక దేశఅధ్యక్షునికి అది తగదని రాశారు. ప్రపంచ సర్వధర్మ (వైదికవాద) సమావేశాలకు వెళ్ళొద్దని రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇద్దరికీ సలహా ఇచ్చారు. రెండు సందర్భాలలో వారు మేము హాజరవుతామని భీష్మించారు. ఆ నేపథ్యంలో, మీరు రాజేంద్రప్రసాద్‌గా, రాధాకృష్ణన్‌గా వెళ్ళాలి. మీ ప్రాతినిధ్యానికి ఖజానా నుండి రూపాయి కూడా ఖర్చు పెట్టకూడదని ఆంక్షలు విధించారు. నేటి ప్రధాన సేవకుడు మోదీ పౌరోహిత్య అర్హత, సపత్ని సహచరి కాకపోయినా దేవాలయాల శంకుస్థాపనలు, ప్రారంభాలు తానే హిందుత్వ విరుద్ధంగా చేస్తున్నారు.**

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లో టెన్షన్..టెన్షన్

మారుతున్న రాజకీయ పరిణామాలే సాక్ష్యం

- పీఠం దక్కేదెవరికో !?



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తొలిదశ ప్రచారం దాదాపు ముగిసినట్టే. శుక్రవారం నామినేషన్ల చివరిరోజు కావడంతో గురువారం జోరుగా నామినేషన్లు దాఖలయ్యాయి. రాజకీయ పార్టీల కదలికలు సైతం విపరీతంగా పెరిగాయి. కప్పదాట్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. జంప్ జిలానీలతో ఆయా పార్టీలకు తిప్పలు తప్పడం లేదు. టికెట్లు, రానివాళ్లు ఇండిపెండెంట్లుగా బరిలోకి దిగుతున్నారు. ఇదిలావుండగా వామపక్షాలు సైతం ఎన్నికల గోదాలోకి దిగాయి. ప్రధానంగా సీపీఐ(ఎం) 19 శాసనసభా నియోజకవర్గాల్లో ఎన్నికల సమరాంగణంలోకి దూకింది. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం మలిదశ ప్రచారానికి రాజకీయ పార్టీలు శ్రీకారం చుట్టనున్నాయి. అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో పీఠం కోసం ఆరాటం రోజురోజుకు అధికమవుతున్నది. వస్తమో, రామో, సీఎం కుర్చీ దక్కుతతో, లేదో అనే పరేషాన్ ఆ రెండు పార్టీలను పీడిస్తున్నది. రకరకాల టీవీలు, పోల్ సర్వే సంస్థల ఫలితాలు ఈ రెండు పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. కొన్ని సర్వేలు బీఆర్ఎస్‌కు మరికొన్ని సర్వేలు కాంగ్రెస్‌కు మొగ్గుచూపుతున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీకి వైఎస్సార్ టీపీ జైకొట్టింది. బీఆర్ఎస్‌కు ఎంఐఎంపై భరోసా ఉంది. బీజేపీకి జనసేన మద్దతు ప్రకటించింది. అయినా ఆపార్టీ లేచే పరిస్థితి కనిపించడం లేదు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు నాలుగైదు సీట్లు ఏమైనా తక్కువతే , అవతలిపక్షం నుంచి ఎమ్మెల్యేలను గుంజుకునే టక్కుటమార విద్యల సంగతి అందరికీ ఎరుకే. బీఆర్ఎస్ ఇందులో ఆరితేరింది. కాంగ్రెస్‌కేమో తమ పక్షం నుంచి ఎక్కడ ఫామ్‌హౌజ్‌కు వెళతారోననే భయం. ఏదీఏమైనా ఇరుపార్టీలకూ కూసింత టెన్షన్ తప్పడం లేదు. హాఫ్ సెంచరీ దాటితే చాలు, ఎలాగైనా గట్టెక్కొచ్చనే భావన రెండుపార్టీల్లోనూ కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నది.

బీఆర్ఎస్..

చంద్రబాబు అరెస్ట్, జైలు ప్రభావం గ్రేటర్ హైదరాబాద్‌లో భారీగానే గులాబీకి సీట్లకు గండికొట్టే ప్రమాదం కనిపిస్తున్నది. బీఆర్ఎస్ నాయకులకు రాత్రిళ్లు నిద్రపట్టే పరిస్థితి లేదు. పదేండ్ల పరిపాలన నేపథ్యంలో రాష్ట్రంలో గ్రాఫ్ బాగా పడిపోయిందనే ఇంటెలిజెన్స్ నివేదిక తరుణంలో బాబు కేసు కేసీఆర్‌ను తీవ్రంగా కలచివేస్తున్నది. అందుకే ఏపీ జగన్‌పై గులాబీ బాస్ గుర్రుగా ఉన్నారనే ప్రచారం ఆ పార్టీ శ్రేణుల్లో సాగుతున్నది. అందుకే హెలికాప్టర్ల సంఖ్య పెంచి మరీ నగరంతోపాటు నగరేతర ప్రాంతాలకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు ప్రచారానికి పరుగు, పరుగున వెళుతున్నారు. వారి ముగ్గురికీ కాళ్లు నిల్వడం లేదు. ఈ ముగ్గురే ప్రధాన స్టార్ క్యాంపెయినర్లుగా ఎన్నికల వ్యవహారాన్ని నడిపిస్తున్నారు. బీఆర్ఎస్‌లోనూ రెబెల్స్ తయారవుతున్నారు. ఆలంపూర్‌లో పరిస్థితి దారుణంగా తయారైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేకు టికెట్ దక్కకపోవడంతో పరిస్థితులు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు, ఆయన నియోజకవర్గంలో ప్రచారం సందర్భంగా స్థానికులు చుక్కలు చూపెడుతున్నారు. కామారెడ్డి పోటీ రసవత్తరమే. కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిది చెప్పలేని పరిస్థితి. ఆర్మూర్‌లో స్థానిక ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి ప్రచారంలో ఎదురుదెబ్బలు తప్పడం లేదు. ఐదేండ్ల సందీ అభివృద్ధి చేయలేదు, ఇప్పుడెందుకు వచ్చినవంటూ అమ్మలక్కలు నిలదీయడం టీవీల్లో అందరూ చూస్తున్నారు. కొడికత్తి దాడి రాజకీయ విమర్శలు చేయడానికి తప్పితే, దేనికి పనికిరాదని తేల్చుకున్నట్టుగా కనిపిస్తున్నది. రాజకీయ విశ్లేషకులు సైతం అదే చెబుతున్నారు. కొందరు మంత్రుల పరిస్థితీ బాగాలేదనే ప్రచారం జరుగుతున్నది. కేసీఆర్ ఎప్పటికప్పుడు ఎత్తుకుపైఎత్తులు వేస్తూ ముందుకుసాగుతున్నా, ఎక్కడో ఏమూలకో ఒకింత అనుమానం. పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నా, లోపల పరేషానే ఉందంటూ ఆ పార్టీ నాయకులు తెలంగాణ భవన్‌లో గుసగుసలు పెడుతుండటం గమనార్హం.

కాంగ్రెస్

కాంగ్రెస్ అప్పుడే కుర్చీమీద కూసున్నట్టు కలలు కంటున్నదని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికే నాకిన్ని, నీకిన్ని అని సీట్లు పంచుకున్న ఆ పార్టీ నేతలు ప్రచారంలోకి వచ్చేసరికి అభ్యర్థుల తిప్పలను పట్టించుకోవడం లేదు. టికెట్లు ఇప్పించుకోవడంలో సాగించుకున్న ఆపార్టీ నేత రేవంత్‌రెడ్డికి, కోమటిరెడ్డి బ్రదర్స్ కొరకరాని కొయ్యలుగా తయారయ్యారు. మధ్యలో కుందూరు జానారెడ్డి సీఎం సీటు తననే వరిస్తుందంటూ పుష్పకవిమానంలో విహరిస్తున్నారు. కానీ, నియోజకవర్గాల్లో మాత్రం పరిస్థితి కాస్త భిన్నంగానే ఉంది. గ్రేటర్ హైదరాబాద్‌లో టీడీపీ ఓట్లన్నీ గంపగుత్తగా కాంగ్రెస్ డబ్బాలో పడతాయనే అత్యాశ కనిపిస్తున్నది. కానీ, ఫీల్డ్‌లో మాత్రం పరిస్థితులు వేరుగానే ఉన్నాయి. అడ్డగోలుగా తిట్టి ఉపఎన్నికల్లో బీజేపీలోకి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి, మళ్లీ ఎన్నికలొచ్చేసరికి కాంగ్రెస్ జాబితాలో చోటుసంపాదించుకోవడం ఆశ్చర్యమే. అదే కాంగ్రెస్ గొప్పతనమంటూ గాంధీభవన్‌లో బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. బండబూతులు తిట్టిన ఆయనకు ఎర్రతివాచి పరిచి మరి టిక్కెటిచ్చారు. దీనికి పార్టీ పెద్దల మౌనమే సమాధానమైంది. దీనికితోడు ఆర్థిక, అంగబలమున్న నేతలకు టికెట్లు అప్పజెబుతున్నారు. వనపర్తి, బోథ్‌లో అభ్యర్థులను అందుకే మార్చారు. చేవెళ్లలోనూ అదే జరగనుందట ! పొంగులేటితోపాటు ఆయన అనుచరులకు టికెట్లు కట్టబెట్టారు. సుమారు ముప్పై స్థానాల్లోని అభ్యర్థులకు సదరు పొంగులేటి ఫైనాన్స్ చేస్తున్నట్టు వినికిడి. వివేక్ రాకతో బాల్కసుమన్‌కు ఎసరుపెట్టొచ్చనే వ్యూహం ఉండనే ఉంది. నర్సాపూర్‌లో అనిల్‌కుమార్ నామినేషన్ వేసి, భారీ ర్యాలినే తీశాడు. ఆవుల రాజిరెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని స్థానిక పార్టీ నేతలు గట్టిగానే వ్యతిరేకిస్తున్నారు. ములుగులో సీతక్క గెలుపుని అడ్డుకునేందుకు బీఆర్ఎస్ సర్వశక్తులనూ ఒడ్డుతున్నది. అక్కడ కాంగ్రెస్‌ను ఖాళీచేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం సవాలుగా మారింది. ఈ పార్టీ ప్రధాన బలహీనత ఇతరపార్టీల్లో నుంచి వచ్చిన వారికి పెద్దపీట వేస్తుండటం. ఇప్పటికే ఉన్నవారిని పట్టించుకోకపోవడం, టికెకట్లను నిరాకరించడం. ఇకపోతే ఆపార్టీలో ఎన్ని గుంపులో లెక్కపెట్టడమూ కష్టమే. ఈ పరిస్థితే కొంపముంచుతుందేమోనని గాంధీభవన్ విశ్లేషకులే సెలవిస్తున్నారు.

ఇబ్రహీంపట్నం రణరంగం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాళ్లదాడి
- ఇరు పార్టీల ర్యాలీలు ఎదురు పడటంతో ఉద్రిక్తత
- ఊహించని పరిణామాలతో పోలీసులు ఉక్కిరిబిక్కిరి
- పలు దఫాలుగా లాఠీలు ఝులిపించిన పోలీసులు



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ నామినేషన్ల ర్యాలీలు రణరంగమై యుద్ధ వాతావరణం తలపించింది. ఇరు పార్టీల నుంచి రాళ్ల వర్షం కురిసింది. రాళ్లదాటికి వందల మంది వరకు గాయాలపాలయ్యారు. పదిమంది పోలీసులు గాయపడ్డారు. పదుల సంఖ్యలో వాహనాలు ధ్వంసమయ్యాయి. ఊహించని రాళ్ల వర్షంతో పోలీసులు అవాక్కయ్యారు. ఇరు పార్టీల కార్యకర్తలను శాంతింపజేసేందుకు ప్రయత్నించినా పోలీసులకు సాధ్యం పడలేదు. దాంతో పరిస్థితి చేయి దాటిపోయింది. పోలీసులు తమ లాఠీలకు పని చెప్పారు. ఈ క్రమంలో ఎదురెదురుగా వస్తున్న ఇరు పార్టీల అభ్యర్థులు తమ వాహనాలను దిగి వెళ్లిపోయారు. అయినా పరిస్థితి అదుపులోకి రాలేదు. పలు దఫాలుగా పోలీసులు ఇరు గ్రూపులపై లాఠీలు ఝులిపించి చెదరగొట్టారు. అయినా కార్యకర్తలు వెనక్కి తగ్గలేదు. గంట సేపు రాళ్ల వర్షం కురుస్తూనే ఉంది. గాయాలపాలైన ఇరు పార్టీల కార్యకర్తలను ఆస్పత్రులకు తరలించారు. రాచకొండ పోలీసు అడిషనల్ కమిషనర్ దగ్గరుండి పరిస్థితి చక్కదిద్దారు. గాయాలపాలైన పోలీసులను రాచకొండ పోలీస్ కమిషనర్ చౌహాన్ పరామర్శించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే..ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా మల్‌రెడ్డి రంగారెడ్డి పోటీలో ఉన్నారు. ఇద్దరు అభ్యర్థులు ఒకేరోజు.. ఒకేసారి నామినేషన్ వేసేందుకు తమ అనుచరులతో ప్లాన్ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున కార్యకర్తలతో తరలివచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి.. శాస్త్రా గార్డెన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ స్థాయిలో ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి అంబేద్కర్ చౌరస్తా నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా వస్తున్నారు. దాంతో ఎటు చూసినా రెండు కిలో మీటర్ల మేరకు నాగార్జున సాగర్ రహదారి స్తంభించింది. ఇరు పార్టీల ర్యాలీలు తారసపడిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాల హెూరెత్తించారు. ఇరువురూ రెచ్చిపోయారు. ఒకరిపై ఒకరు రాళ్లదాడి చేసుకున్నారు. క్షణాల్లోనే ఆ ప్రాంతం రణరంగంగా మారింది. దాంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీఛార్జి చేశారు. ఇండ్ల మధ్యకు పారిపోయిన కార్యకర్తలు మళ్లీమళ్లీ రాళ్లు రువ్వుకున్నారు. దాంతో పోలీసులు దఫదఫాలుగా లాఠీలకు పని చెప్పారు. ప్రత్యేక పోలీసు బలగాలను తెప్పించారు.

ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐఎస్ఓ -21001 గుర్తింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉస్మానియా మెడికల్ కాలేజీకి ఐఎస్ఓ - 21001 గుర్తింపు లభించింది. ఈ నేపథ్యంలో సంస్థ ప్రతినిధి శివయ్య ఐఎస్ఓ - 21001 గుర్తింపు పత్రాన్ని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళా రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ వైద్య కళాశాలకు దక్కని గుర్తింపు మొదటిసారిగా ఉస్మానియా మెడికల్ కాలేజీకి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాలేజీలో నాణ్యమైన విద్యా ప్రమాణాలు, భద్రత అందిస్తున్నట్టు ఆమె చెప్పారు.

1,188 మంది నామినేషన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకుగాను 119 నియోజకవర్గాల్లో 1,188 మంది 1,345 నామినేషన్లను దాఖలు చేసినట్టు ఎన్నికల సంఘం వెల్లడించింది. 1,518 నామినేషన్ సెట్లు దాఖలయ్యాయి. కాగా వీరిలో 1,431 అఫిడవిట్లను అప్‌లోడ్ చేశారు. ఇంకా 87 అఫిడవిట్‌లు ఫైల్ చేయాల్సి ఉన్నది.

జిల్లా జడ్జీల బదిలీలు, పదోన్నతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పలు జిల్లాలకు చెందిన జిల్లా జడ్జీలు బదిలీ అయ్యారు. పదోన్నతులు పొందారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్ర హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ జారీ గురువారం జారీ చేశారు. బదిలీ, పదోన్నతులు పొందిన వారిలో కామారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, కరీంనగర్ తదితర జిల్లాలకు చెందిన జడ్జీలున్నారు.

పతాకస్థాయికి పైత్యం బుల్డోజర్లతో బీజేపీ అభ్యర్థి నామినేషన్

నవతెలంగాణ-పటాన్‌చెరు

పేదల గుడిసెలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్న బీజేపీ పైత్యం పతాకస్థాయికి చేరుకుంది. పటాన్‌చెరు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి టి.నందీశ్వర్ గౌడ్ బుల్డోజర్లతో భారీ ర్యాలీ చేపట్టి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కేంద్రమంత్రి రావు సాహెబ్ దాన్వేతో కలిసి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.

నామినేషన్ ర్యాలీలో అపశృతి

- మంత్రి కేటీఆర్‌కు తప్పిన పెను ప్రమాదం

నవతెలంగాణ-ఆర్మూర్

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి నామినేషన్ ర్యాలీలో అపశృతి చోటుచేసుకుంది. ముందు వరుసలో మంత్రి కేటీఆర్, రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రచార వాహనంపై ఉన్నారు. అందరికీ అభివాదం చేస్తూ ప్రచార వాహనం ముందుకు వెళుతుండగా కరెంటు వైర్లు అడ్డంగా ఉండటాన్ని గమనించిన డ్రైవర్ సడన్ బ్రేకు వేశారు. దీంతో వాహనంపై చుట్టూ ఉన్న రైలింగ్ ఊడిపోయి ఒక్కసారిగా కింద పడ్డారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది కేటీఆర్‌ను పట్టుకున్నారు. సురేష్‌రెడ్డికి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనపై మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. అదృష్టవశాత్తు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని, తన ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందొద్దని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

మా గ్రామ సమస్యలు పరిష్కరించలేదు

- ఓట్లను బహిష్కరిస్తున్నామని బాబానగర్ వాసుల ప్రకటన

నవతెలంగాణ- జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం రంజోల్‌లో గల బాబానగర్‌లో నెలకొన్న సమస్యలను ఎవ్వరూ పరిష్కరించడం లేదు. దీంతో ఈ శాసనసభ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్టు స్థానికులు తీర్మానం చేశారు. గురువారం బాబానగర్‌వాసులంతా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. బయట నుంచి తమ గ్రామంలోకి ఏ పార్టీ నాయకులూ ప్రచారానికి రావొద్దని, తాము ఎట్టి పరిస్థితుల్లో ఓట్లు వేయబోమని భీష్మించుకూర్చున్నారు. ఈ స్థానికులు నర్సింలు, రాజు, రవికుమార్, పద్మమ్మ, నరసమ్మ చంద్రకళ, రవి తదితరులు మాట్లాడుతూ.. అధికారులు, పాలకుల లెక్కల్లో తమ బస్తీ లేకుండా పోయిందన్నారు. దీంతో ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నామని తెలిపారు. తమ గ్రామం ఏర్పడి దాదాపు 35 ఏండ్లకు పైగా గడుస్తోందని, ఇంత వరకు తమ ఓట్లు వేయించుకోవడమే గానీ, సమస్యలను ఒక్కటీ పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్ పట్టణానికి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్న బాబానగర్‌ను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. రోడ్లు, మురికి కాల్వలను మరమ్మతు చేయాలన్నారు. రేషన్, వంటగ్యాస్, ఆసుపత్రి, పాఠశాలలకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని జహీరాబాద్‌కు వెళ్లాల్సి వస్తోందన్నారు. వీటన్నింటినీ పరిష్కరించే వరకు ఓట్లు వేయబోమని నిర్ణయించుకున్నట్టు చెప్పారు.

తడిబట్టతో గొంతులు కోసే రకం కేసీఆర్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తడిబట్టలతో ప్రజల గొంతు కోసే రకం కేసీఆర్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శించారు. 70 నుంచి 80 మంది దాకా తమ అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు దాఖలు చేశారనీ, మిగతావారు శుక్రవారం వేస్తారని తెలిపారు. గురువారం సాయంత్రం హోటల్ కత్రియాలో పలువురు అభ్యర్థులకు బీ-ఫామ్‌లు అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. బీసీ సీఎం ప్రకటనకు మంచి స్పందన వస్తున్నదనీ, యువత మద్దతు తమకుందని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాఫియా మారి ప్రజలను వణికిస్తున్నారని ఆరోపించారు. డబ్బులతోనే ఎన్నికల్లో గెలుస్తామనే భ్రమల్లో కేసీఆర్ ఉన్నారనీ, ఆయనకు ప్రజలపై నమ్మకం లేదని చెప్పారు. తెలంగాణ ఆర్థిక మూలాలను దెబ్బతీసే పనిలో ఆయన ఉన్నారని విమర్శించారు. కర్నాటకలో ప్రజలకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందన్నారు. రాష్ట్రాన్ని ఆదుకునే, ఆర్థిక స్థితిని గాడిన పెట్టే శక్తి బీజేపీకి మాత్రమే ఉందన్నారు. 11న మోడీ హైదరాబాద్‌కు వస్తున్నారనీ, ఆయన మరో రెండు, మూడు సభల్లో పాల్గొంటారని చెప్పారు. అమిత్‌షా రోడ్డు షో ఉంటుందనీ, నేతలే ప్రజల వద్దకెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. దీపావళి రోజు బూత్ స్థాయిలో ప్రతి గడపకూ వెళ్తామన్నారు. కొన్ని సంస్థలు సెల్‌ఫోన్లలో సర్వేలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. తప్పుడు, దొంగ సర్వేలను నమ్మొద్దని పిలుపునిచ్చారు. ఐటీ అధికారులు తమ పని తాము చేసుకుంటూ పోతున్నారనీ, తమకేమీ సంబంధం లేని చెప్పారు. ఐటీ అధికారులు దాడి చేస్తారని పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ముందే ఎలా తెలుసని ప్రశ్నించారు.

ప్రచారానికి పీఎంతో పాటు కేంద్ర మంత్రులు : ఎన్వీ.సుభాశ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అమిత్‌షా, కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వరుసగా రాబోతున్నారని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్వీ.సుభాశ్ తెలిపారు. గురువారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 11న ప్రధాని మోడీ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభలో పాల్గొంటారని చెప్పారు. మునుగోడు, పాలకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, వరంగల్ ఈస్ట్, వెస్ట్ నియోజకవర్గాల్లో కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్, పురుషోత్తం రూపాల, అశ్వినికుమార్ చౌబే పాల్గొంటారని తెలిపారు. ప్రచారానికి మరికొంత మంది జాతీయ నేతలు కూడా రాబోతున్నారని చెప్పారు.

టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్‌గా తీన్మార్ మల్లన్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన తీన్మార్ మల్లన్నకు ఆ పార్టీ కీలక బాధ్యతలు అప్పగించింది. టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్‌గా ఆయన్ను నియమించింది. ఈమేరకు గురువారం టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ కమిటీకి ఎల్బీనగర్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్ ప్రచార కమిటీ చైర్మెన్‌గా కొనసాగుతున్నారు.

టికెట్ల కేటాయింపుల్లో ఎలాంటి ఇబ్బంది లేదు

- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ అభ్యర్థులకు టికెట్ల కేటాయింపుల్లో ఎలాంటి ఇబ్బందులు లేవని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. రాష్ట్రంలో 70 సీట్లు గెలుచుకుని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తోందన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఇందిరాభవన్ నుంచి ఆయన జూమ్‌మీటింగ్‌లో మాట్లాడారు. ఎన్నికల ప్రచారంపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న స్థానాలకు వెంటనే ప్రకటిస్తామన్నారు. కర్నాటకలో కాంగ్రెస్‌కు వచ్చిన వాతావరణమే ఇక్కడ కూడా కనిపిస్తోందన్నారు. తెలంగాణలో అవినీతి పాలనకు కాంగ్రెస్ చరమగీతం పాడబోతుందని తెలిపారు. కాంగ్రెస్‌లో ఎలాంటి గ్రూపులు లేవన్నారు. అందరూ కలిసికట్టుగా పని చేస్తున్నారని చెప్పారు.

నేను పార్టీ మారట్లేదు : అద్దంకి దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఆ పార్టీ సీనియర్ నేత అద్దంకి దయాకర్ ఖండించారు. తాను పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ తరపున తుంగతుర్తి అభ్యర్థిగా శుక్రవారం నామినేషన్ వేయనున్నట్టు ప్రకటించారు. పార్టీ మారుతున్నట్టు జరుగుతున్న ప్రచారం...బీఆర్ఎస్‌లోని కొంత మంది తనపై చేస్తున్న కుట్రలో భాగమేనని విమర్శించారు. ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ అధిష్టానం తనకు అండగా ఉందనీ, బీఫాం ఇస్తుందని ధీమావ్యక్తం చేశారు. తుంగతుర్తిలోని తమ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో కలిసి శుక్రవారం నామినేషన్ వేస్తానని ఆయన చెప్పారు.

త్వరలోనే రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయం

- కర్నాటకలో కాంగ్రెస్ వచ్చింది కరెంటు పోయింది
- నీళ్లు కావాలా.. కన్నీళ్లు కావాలా..?
- కృష్ణా జలాలతో ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం : కొడంగల్ రోడ్ షోలో మంత్రులు : కేటీఆర్, పట్నం మహేందర్ రెడ్డి.
- నామినేషన్ వేసిన బీఆర్ఎస్ అభ్యర్థి : పట్నం నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-కొడంగల్/కోస్గి

ఓటుకు నోటు కేసులో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి త్వరలోనే జైల్‌కు వెళ్లడం ఖాయమని మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గతంలో 'ఓటుకు నోటు.. ఇప్పుడు సీటు రేటు' అంటూ రేవంత్‌పై ఘాటు విమర్శలు చేశారు. గురువారం వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పట్నం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని మరోసారి కొడంగల్ ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రమోషన్ పక్కాగా ఇప్పిస్తామన్నారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతోనే కరెంటు పోయిందని ఎద్దేవా చేశారు. కర్నాటక రైతులు కొడంగల్‌కు వచ్చి తాము కాంగ్రెస్‌ను గెలిపించి తప్పు చేశామంటూ ధర్నా చేశారని గుర్తు చేశారు. రైతుల సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంటును ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు కష్టాలు తప్పవని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రధాని మోడీ రూ.400 గ్యాస్‌ను రూ.1200 వందలకు పెంచారని గుర్తు చేశారు. రెండేండ్లలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను కొడంగల్‌కు తీసుకొచ్చి.. 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, నరేంద్ర మోడీ దండయాత్ర చేస్తున్నారన్నారు. ఎవరు వచ్చినా భయపడేది లేదన్నారు. రేవంత్‌రెడ్డికి ఓట్లు వేస్తే కొడంగల్‌ను ప్లాట్లు చేసి అమ్ముతారని తెలిపారు. కోటి రూపాయలతో నలుగురు సర్పంచులను కొనాలని చూసిన రేవంత్ రెడ్డిని డబ్బులతో పోలీసులకు పట్టించిన సర్పంచ్ నరసింహను అభినందించారు. అన్యాయంగా సంపాదించిన డబ్బుతో లీడర్లని కొంటున్నావు కానీ.. కొడంగల్ ప్రజలను మాత్రం కొనలేవని అన్నారు. తెలంగాణ రైతులు దేశానికి అన్నం పెడుతున్నారని అన్నారు. 93 లక్షల రేషన్ కార్డుదారులకు రూ.5లక్షల కేసీఆర్ బీమా, రైతుబంధు రూ.16 వేలకు పెంపు, ఆరోగ్య శ్రీ రూ.15 లక్షలకు పెంపు, సౌభాగ్య లక్ష్మీ పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.3000, ఆసరా పింఛన్లను విడతల వారీగా రూ.5వేలకు పెంచుతామంటూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించారు. సభ అనంతరం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. సభలో బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థి సంఘ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేడే

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- 80 శాతం ఓటింగ్ నమోదు
- ఎస్ఎఫ్ఐ-ఏఎస్ఏ-టీఎస్ఎఫ్ : కూటమికే విజయావకాశాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) విద్యార్థి సంఘ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా ముగిశాయి. హెచ్‌సీయూ ప్రాంగణంలో గురువారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 5,300 ఓట్లున్నాయి. అందులో 4,240 (80 శాతం) మంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకున్నట్టు విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు. శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక కార్యదర్శి, క్రీడల కార్యదర్శి పోస్టులకు ఎన్నికలను నిర్వహించారు. వాటితోపాటు స్కూల్ బోర్డు సభ్యులు, స్కూల్ కౌన్సిలర్లు, అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) ప్రతినిధుల పోస్టులకు పలువురు పోటీపడ్డారు. ఈ ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, టీఎస్ఎఫ్ కూటమి, ఏబీవీపీ కూటమి, ఏఐఓబీసీఎస్ఏ, ఏఐఎస్ఏ, బీఎస్ఎఫ్, డీఎస్‌యూ కూటమి, ఎన్ఎస్‌యూఐ కూటమి పోటీ చేశాయి. ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, డీఎస్‌యూ, టీఎస్ఎఫ్ కూటమి నుంచి అధ్యక్షులుగా ఎండీ అతీక్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా జల్లి ఆకాశ్, ప్రధాన కార్యదర్శిగా దీపక్‌కుమార్ ఆర్య, సంయుక్త కార్యదర్శిగా లావుడి బాల ఆంజనేయులు, సాంస్కృతిక కార్యదర్శిగా షమీమ్ అక్తర్ షేక్, క్రీడల కార్యదర్శిగా అతుల్ పోటీ చేశారు. ఏబీవీపీ కూటమి నుంచి అధ్యక్షులుగా షేక్ ఆయేషా, ఉపాధ్యక్షులుగా తరుణ్, ప్రధాన కార్యదర్శిగా రాజేశ్ పిల్లా, సంయుక్త కార్యదర్శిగా రాథోడ్ వసంత్ కుమార్, సాంస్కృతిక కార్యదర్శిగా ఆంటోని బసుమతారి, క్రీడల కార్యదర్శిగా జ్వాలా ప్రసాద్ పోటీలో చేస్తున్నారు. ఎస్ఎఫ్ఐ కూటమి, ఏబీవీపీ కూటమి మధ్యే ప్రధాన పోటీ ఉన్నది. దీంతో ఈ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఏ, టీఎస్ఎఫ్ కూటమికి విజయావకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది.

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే

- ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటీ దాడులు
- ప్రజా ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం
- మీట్ ద ప్రెస్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేననీ, ఆ పార్టీల మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులపై ఐటీ, ఈడీ దాడులే అందుకు నిదర్శనమని అన్నారు. వాళ్లు బీఆర్ఎస్‌లో ఉన్నపుడు ఈ దాడులు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో చాడ వెంకట్‌రెడ్డితో మీట్ ద ప్రెస్ నిర్వహించారు. ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు మాజిద్ సమన్వయకర్తగా వ్యవహరించగా, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విరాహత్‌అలీ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణతోపాటు మరో నాలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న ఎన్నికలు దేశానికి దశ దిశ చూపిస్తాయని చెప్పారు. ప్రపంచ రికార్డ్ అంటూ చెప్పుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు కుంగిపోయిన రికార్డ్ సాధించిందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్ అమలు కావడం లేదన్నారు. ధనిక రాష్ట్రంలో పేదల ఆదాయం ఎందుకు పెరగడం లేదని అడిగారు. మునుగోడు ఎన్నికల సమయంలో ప్రగతిశీల శక్తులతో కలిసి పనిచేస్తామన్న సీఎం కేసీఆర్ ఆ తర్వాత మాట తప్పారని విమర్శించారు. అన్ని గ్రామాలకూ మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చారా?అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. భూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలనీ, సామాజిక న్యాయం కావాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయకుండా, దళితబంధు, బీసీ బంధు అమలు చేస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు బడా బాబుల కోసమా?, బడుగుల కోసమా?అన్నది అర్థం కావడం లేదన్నారు.ధరణి లొసుగుల తొలగింపునకు కొత్త ప్రభుత్వంలో కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ మాటలతోనే కడుపు నింపుతున్నదని చెప్పారు. నిరుద్యోగ భృతిని అమలు చేయడం లేదన్నారు.ఎన్నికల్లో ధన ప్రభావం పెరిగిందనీ, నైతిక విలువలు కరువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజాసేవకులు కనుమరుగయ్యారనీ, ప్రజాభక్షకులు, రౌడీలు, గూండాలు రాజకీయాల్లోకి వస్తున్నారని చెప్పారు. దేశంలో మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగం నిరాదరణకు గురవుతున్నదనీ, ఆర్ఎస్ఎస్ ఎజెండాను కేంద్రం అమలు చేస్తున్నదని అన్నారు. సాయిబాబా, వరవరరావు వంటి వారిపై రాజద్రోహం కేసు పెట్టారనీ, స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లయినా ఇంకా రాజద్రోహం చట్టాలేంటని ప్రశ్నించారు.రాచరిక పాలనలో ఉన్నామా?అని అడిగారు. ఈ ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం) కలిసి పోటీ చేయాలని నిర్ణయించినా విధిలేని పరిస్థితుల్లోనే అది సాధ్యం కాలేదన్నారు. అనివార్య తప్పనిసరి పరిస్థితుల్లోనే కొత్తగూడెం, రెండు ఎమ్మెల్సీలకు కాంగ్రెస్‌తో ఒప్పందం కుదిరిందని చెప్పారు. ఎన్నికల వరకే పొత్తులనీ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

Format C-7

(for political parties to publish in the news papers, social media platforms & website of the party)

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates

As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'b1e Supreme Court in contempt petition(C) no.2192 of 2018 in WP(C) no.536 of 2011)

Name of Political Party : COMMUNIST PARTY OF INDIA (MARXIST)
***Name of the Election : ELECTION TO THE LEGISLATIVE ASSEMBLY -2023**
Name of State : TELANGANA
1) Name of the Constituency : **PALAIR**
Name of the candidate : **THAMMINENI VEERABHADRAM**

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 143, 188, 341 R/W 149 IPC (PS: Vijayapuri(T)) 2) 341,118 IPC (PS: BHONGIR TOWN)
	b.	Case no.	1) 76/2017 (Case in PT vide CC No.37/2019) 2) 230/2017 (PT vide CC No 1329/17)
	c.	Name of the Court	1) IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT NIDAMANOOR2) 2-Addl. Judl. Magistrate of first class, Bhuvanagiri
	d.	Whether charges have been framed or not(Yes/No)	-
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		He is state party secretary and senior leader. He his a EX- Member of Parliament and Member of Legislative Assembly and committed social worker
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is sincere leader of our party and working for the cause of the poor since long time. Allegations are made with a vindictive attitude of the opponents.

2) Name of the Constituency : WYRA(ST)
Name of the candidate : BHUKYA VEERABHADRAM

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) PS, KHANAPURAM HAVELI, 447, 448, 149 IPC, SECTION 3 AND 4 OF LAND GRABBING ACT
	b.	Case no.	CRIME NO.79/2007, (CC NO.227/18)
	c.	Name of the Court	II ADDL JFCM, KHAMMAM
	d.	Whether charges have been framed or not(Yes/No)	YES
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party cadre who has been working for the cause of the poor people.
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is a senior cadre and the charges leveled against him were only with vindictive approach while agitating for house sites to the poor.

3) Name of the Constituency : SATHUPALLI (SC)
Name of the candidate : MACHARLA BHARATHI

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	143, 448, 427, 186 R/W 149 IPC
	b.	Case no.	19/2018
	c.	Name of the Court	MADHIRA COURT
	d.	Whether charges have been framed or not(Yes/No)	NO
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is a sincere and dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		She is well experienced leader of our party working for on various issues of women. The charges leveled were false and do not have substance. Allegations are made with a vindictive attitude of the opponents.

4) Name of the Constituency : ASWARAOPETA (ST)
Name of the candidate : PITTALA ARJUN

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 188, 269, 270 R/w 149 IPC 2) 341, 143, 283 R/w 149 IPC 3) 143, 341, 506, R/w 149 IPC 4) 341, 143, 283 R/w 149 IPC
	b.	Case no.	1) 229/21 (PT, vide CC No.1392/21) PS Aswaraopet 2) 9/20 (PT, vide CC No.1179/22) PS Aswaraopet 3) 203/19 (PT, vide CC No.1169/22) PS Aswaraopet 4) 3) 64/20 (PT, vide CC No.1661/22) PS Aswaraopet
	c.	Name of the Court	FIRST ADDL. JUDICIAL FIRST CLASS MAGISTRATE AT KOTHAGUDEM
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	1) N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party cadre who has been working for the cause of the deprived section of the people
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is a sincere leader of our party. The charges mentioned above are not facts and do not have substance. We believe that there will be no adverse outcome against these allegations.

5) Name of the Constituency : BHONGIR
Name of the candidate : KONDAMADUGU NARSIMHA

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 188, 269 IPC
	b.	Case no	118/2020 (CC No. 540/2020) PS: Bhongiri TownConviction 500 fined at 08.09.2023)
	c.	Name of the Court	
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is a sincere and dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		

6) Name of the Constituency : NALGONDA
Name of the candidate : MUDIREDDY SUDHAKER REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 143, 188, 341, r/w149 IPC 2) 143, 341, R/w 149 IPC
	b.	Case no.	1) 76/2017 (case in PT vide CC No.37/2019) PS:(Vijayapiri (T) 2) 273/2019 (The Case was is PT vide CC No.2267/2019) PC Nalgonda-II Town
	c.	Name of the Court	1) IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT NIDAMANOOR 2) Nalgonda Magistrate Court
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party cadre who has been working for the cause of the poor people
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is our senior leader. The charges mentioned above are not facts and do not have substance

7) Name of the Constituency : MIRYALAGUDEM
Name of the candidate : JULAKANTI RANG REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 143, 188, 341, r/w149 IPC
	b.	Case no.	1) 76/2017 (case in PT vide CC No.37/2019) PS:(Vijayapiri (T)
	c.	Name of the Court	1) IN THE COURT OF THE JUDICIAL FIRST CLASS MAGISTRATE AT NIDAMANOOR
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is our senior party leader who has been working for the cause of the poor for a long time. He is sincere and dedicated to the party.
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is well experienced leader who was elected three times as Member of Legislative Assembly and senior leader of our party working for the people's cause. Charges mentioned in the charge sheet are not facts and do not have substance. Allegations are made with a vindictive attitude of the opponents.

8) Name of the Constituency : PAGADALA YADAIAH
Name of the candidate : IBRAHIMPATNAM

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 353, 504, 506, 212 IPC (PT VIDE CC NO.475/2019) MANCHAL PS 2) 186, 506 IPC (PT VIDE CC NO.477/2019) MANCHAL PS 3) 447, 427, 504, 506, 109 r/w 34 IPC (PT VIDE CC NO.640/2021– MANCHAL PS 4) 447, 427, 506, 109 r/w 34 IPC (PT VIDE CC NO.385/2021 – MANCHAL PS 5) 420, 406, 504, 506 IPC, AND SEC 3(1)(r), 3(1) (f), 3(2) (Va) SC & ST POA ACT 2015 – ACP IBRAHIMPATNAM MANCHAL PS 6) 447, 427 IPC SEC OF PDPP ACT 41 & CRPC – ABDULLAPUR PS
	b.	Case no.	N/A
	c.	Name of the Court	1) IBRAHIMPATNAM 2) IBRAHIMPATNAM 3) IBRAHIMPATNAM 4) IBRAHIMPATNAM 5) IBRAHIMPATNAM
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to thequalifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		He is a sincere leader of our party. The charges mentioned above are not facts and do not have substance
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is sincere and senior leader of the party and experienced peoples representative in local bodies as MPP and ZPTC. The charges mentioned above are not facts and do not have substance.

9) Name of the Constituency : JANGAON
Name of the candidate : MOKU KANAKA REDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 147, 341, 188 R/W 149 IPC 2) 188 IPC 3) 3(1) (r)(s) SC/ST POA ACT 4) 143, 447, 427, 386, 506 r/w 149 IPC, Sec 3(1)(f)(g) (r)(s)&3(2)(v-a) SC/ST POA Act 1989 5) 143, 447, 427, 386, 506 r/w 149 IPC
	b.	Case no.	1) 386/2016 (PT 307/2016) PS: JANAGAON 2) 440/2018 (PT CC NO.997/2018) PS: JANAGAON 3) 311/2021 (PT SC.NO,198/2021) PS: JANAGAON 4) 89/2023 PS: BACHANNAPET 5) 92/2023 PS: BACHANNAPET
	c.	Name of the Court	1) JANAGAMA COURT 2) JANAGAMA COURT 3) HANMAKONDA SC, ST COURT 4) HANMAKONDA SC, ST COURT 5) JANAGAMA COURT
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party cadre who has been working for the cause of the poor people
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is a sincere leader of our party. The charges mentioned above are not facts and do not have substance. We believe that there will be no adverse outcome against these allegations.

10) Name of the Constituency : KHAMMAM
Name of the candidate : YERRA SRIKANTH

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 188, 269, 270 IPC R/W SEC.3 OF EPIDEMIC DISEASES ACT 1987 2) 341, 188, 269, 270 IPC AND SEC.3 OF EPIDEMIC DISEASES ACT 1897 3) 341, 188, 269, 270 IPC AND SEC.3 OF EPIDEMIC DISEASES ACT 1897 4) 188, 269, 270 IPC, SEC3 OF E.D. ACT 1897 5) 143, 188, 269, r/w 149 IPC SEC.3 OF E.D. ACT 1897 6) 143, 147, 447, 427, r/w 149 IPC. SEC 3 OF PDPP ACT 7) 171G, r/w 34 IPC 8) 501, 505 r/w 34 IPC 9) 151 Cr.PC 10) 151 Cr.PC 11) 151 Cr.PC 12) 151 Cr.PC 13) 151 Cr.PC
	b.	Case no.	1) 223/2020 (PT VIDE CC 1760/20) PS: KHAMMAM 1T 2) 225/2020 (PT VIDE CC 1761/20) PS: KHAMMAM 1T 3) 288/2020 (PT VIDE CC 3090/20) PS: KHAMMAM 1T 4) 298/2020 CHARGED ON 21.07.2020 CC NO.3063/2020 PT) PS: KHAMMAM 2T 5) 388/2020 CHARGED ON 23.03.2021 CC NO.918/2020 PT) PS: KHAMMAM 2T 6) 475/2020 CHARGED ON 30.01.2021 CC NO.404/2020 PT) PS: KHAMMAM 2T 7) 434/2018 CHARGED ON 15.12.2018 CC NO.72/2019 PT) PS: KHAMMAM 2T 8) 119/2017 (CASE IS PT VIDE CC NO.563/19) PS:Khammam 2T9) 453/2019 B/O ON 20.12.2019 10) 190/2008 BIND OVER 11) 392/2020 (B/O ON 09.08.2020, PS:Khammam 2T 12) 565/2020 (B/O ON 10.12.2020, PS:Khammam 2T 13) 379/2021 (B/O ON 02.09.2021, PS:Khammam 2T
	c.	Name of the Court	
	d.	Whether charges have been framed or not(Yes/No)	
	e.	Date of conviction, if any	N/A
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is a sincere and dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		

11) Name of the Constituency : ELLENDU
Name of the candidate : DUGGI KRISHNA

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	151CRPC151CRPC151CRPC151CRPC151CRPC
	b.	Case no.	1) 154/2023 2) 725/2020 3) 75/2023 4) 179/2019 5) 101/2011 KAMEPALLY POLICE STATION, KHAMMAM DISTRICT
	c.	Name of the Court	KHAMMAM
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is an affective tribal leader of our party. The charges leveled against him were only with vindictive approach and we believe that that there will be no adverse outcome on the allegations.

పొంగులేటి ఇంటిపై ఐటీ దాడులు

బంధువుల ఇండ్లతో సహా ఏకకాలంలో 33 చోట్ల రైడింగ్

- ఉదయం 5 గంటల నుంచి సోదాలు ప్రారంభం
- రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగుతూనే...
- ఖమ్మంలో పొంగులేటి ఇంటివద్ద ఉద్రిక్తత
- కలత చెంది పొంగులేటి అభిమాని ఆత్మహత్యాయత్నం
- నామినేషన్ రోజే దాడులపై కాంగ్రెస్ శ్రేణుల ఆగ్రహం



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఊహించినట్లుగానే పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఆదాయ పన్నుశాఖ అధికారులు దాడులు చేశారు. గురువారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో చెన్నై, బెంగళూరు నుంచి వచ్చిన ఐటీ అధికారులు పొంగులేటి బంధువుల ఇండ్లతో సహా ఏకకాలంలో ఆయనకు సంబంధించిన కార్యాలయాలు, ఇండ్లు, కళ్యాణ మండపాల్లో సోదాలు చేపట్టారు. గురువారం రాత్రి పొద్దుపోయే వరకు ఈ దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. హైదరాబాద్‌లోని పొంగులేటి, ఆయన సోదరుడు ప్రసాద్‌రెడ్డి ఇంటితో పాటు రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాలు, ఖమ్మంలోని ఆయన ఇల్లు, రాఘవ కార్యాలయం, ఎస్‌ఆర్ కన్వెన్షన్, గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలం సాయిగణేశ్‌నగర్‌లోని పొంగులేటి ఎన్నికల కార్యాలయాలతో పాటు క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి ఇల్లు, కల్లూరు మండలం నారాయణపురంలోని ఇల్లు, ఇతరత్ర ఆయన బంధువుల ఇండ్లలోనూ సోదాలు చేపట్టారు. పొంగులేటి సహా ఆయన కుటుంబసభ్యులు భార్య మాధురి, కుమారుడు హర్ష, కుమార్తె స్వప్నీరెడ్డి, ఆయన సోదరుడు ప్రసాదరెడ్డి, భార్య శ్రీలక్ష్మి ఖమ్మంలోనే ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఐటీ అధికారులు వచ్చీరాగానే కుటుంబసభ్యులతో పాటు సెక్యూరిటీ సిబ్బంది, ఆ సమయంలో అక్కడున్న అందరి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 8 వాహనాల్లో వచ్చిన 15 మందికి పైగా ఐటీ అధికారులు, పది మంది సీఆర్పీఎఫ్ సిబ్బంది ఈ దాడులు చేపట్టారు. వారికి కావాల్సిన ఫైల్స్ అన్నీ పొంగులేటి అందజేశారు. ఇంట్లో అన్ని రూమ్‌లనూ జల్లెడ పట్టారు. హైదరాబాద్‌లోని పొంగులేటి ఇల్లు, కార్యాలయాల్లో ఉన్న లాకర్స్ ఓపెన్ చేసేందుకు వేలిముద్ర కోసం గురువారం ఉదయం నామినేషన్ పూర్తయిన వెంటనే ఆయన భార్య మాధురిని హైదరాబాద్ రావాల్సిందిగా అధికారులు కబురు చేశారు. వెంటనే ఆమె అక్కడికి వెళ్లారు. సాయంత్రం ఆయన సోదరుడు ప్రసాదరెడ్డిని సైతం హైదరాబాద్ తీసుకుని వెళ్లారు. కాగా, రెండు, మూడు రోజుల్లో తనపై దాడులు జరుగుతాయని పొంగులేటి చెప్పిన 24 గంటల్లోపే ఐటీ దాడులు చేపట్టడం గమనార్హం. ఇలాంటి దాడులతో కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేరని ఈ సందర్భంగా పొంగులేటి అన్నారు.

పొంగులేటిపై ఐటీ దాడులు కొనసాగుతున్నాయని తెలిసిన వెంటనే కాంగ్రెస్ కార్యకర్తలు, ఆయన అభిమానులు పెద్దసంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకొని గేటు ఎదుట రోడ్డుపై బైటాయించి ఆందోళన చేపట్టారు. కేసీఆర్ డౌన్ డౌన్.. అంటూ నినాదాలు చేశారు. పొంగులేటి అభిమాని కొమ్ము ఉపేందర్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునేందుకు యత్నించగా.. అక్కడున్న వారు అడ్డుకొని ఆస్పత్రికి తరలించారు. పొంగులేటి బీఆర్‌ఎస్‌లో ఉన్నప్పుడు గత ఎన్నికల సందర్భంలోనూ ఆయన ఇంటిపై దాడులు చేశారు. ఇప్పుడు కేసీఆర్ అవినీతిపై నేరుగా ప్రశ్నిస్తుండటంతో ఆయన్ను ఏదో ఒకరకంగా ఇబ్బందులకు గురిచేయాలనే బీఆర్‌ఎస్ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.

14 నుంచి లాసెట్ కౌన్సెలింగ్

- 21 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్, ధ్రువపత్రాల పరిశీలన
- 23,24 తేదీల్లో వెబ్‌ఆప్షన్ల నమోదు
- 25న తొలివిడత సీట్ల కేటాయింపు
- డిసెంబర్ 4 నుంచి తరగతులు ప్రారంభం
- షెడ్యూల్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2023-24 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్ నోటిఫికేషన్ శనివారం విడుదల కానుంది. ఈనెల 14 నుంచి లాసెట్ కోర్సుల్లో ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. గురువారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి అధ్యక్షతన లాసెట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు ఎస్‌కే మహమూద్, వి వెంకటరమణ, కార్యదర్శి ఎన్ శ్రీనివాసరావు, లాసెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రమేష్‌బాబు లాసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 14 నుంచి 21 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌తోపాటు ధ్రువపత్రాల పరిశీలన కోసం ఫీజు చెల్లింపు, ధ్రువపత్రాల పరిశీలనకు వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసే ప్రక్రియ ఉంటుందని వివరించారు. 16 నుంచి 19 వరకు ప్రత్యేక కేటగిరీ (సీఏపీ, ఎన్‌సీసీ) అభ్యర్థులకు హైదరాబాద్‌లో భౌతికంగా ధ్రువపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. 22న అర్హులైన అభ్యర్థుల వివరాలను పొందుపరుస్తామనీ, ఏమైనా సవరణలుంటే ఈమెయిల్ ద్వారా స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఈనెల 23, 24 తేదీల్లో అభ్యర్థులు వెబ్‌ఆప్షన్ల నమోదుకు అవకాశముంటుందని వివరించారు. 25న తొలివిడత సీట్లు కేటాయిస్తామని తెలిపారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈనెల 29 నుంచి డిసెంబర్ రెండు వరకు కేటాయించిన కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో చేరాలని కోరారు. ట్యూషన్ ఫీజును చలానా ద్వారా చెల్లించాలని సూచించారు. వచ్చేనెల నాలుగు నుంచి ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టర్ తరగతులు ప్రారంభమవుతాయని వివరించారు. ఇతర వివరాల కోసం www.lawcetadm.tsche.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. లాసెట్-2023లో 29,049 మంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. 26 లా కాలేజీల్లో ఎనిమిది వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. మూడేండ్ల లా కోర్సులో 20,234 మంది ఉత్తీర్ణులైతే, 22 కాలేజీల్లో 4,790 సీట్లు, ఐదేండ్ల లా కోర్సులో 6,039 మంది అర్హత సాధించగా, 19 కాలేజీల్లో 2,280 సీట్లు, పీజీలాసెట్‌లో 2,776 మంది ఉత్తీర్ణులుకాగా, 17 కాలేజీల్లో 930 సీట్లున్నాయి.

12) Name of the Constituency : KODADA
Name of the candidate : MATTIPALLY SAIDULU

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	1) 143,341,188 IPC 2) 143, 353, 341, 506 r/w 149 IPC
	b.	Case no.	1) 251/2019 (1352/2019) PS: SURYAPET 2) 96/2023 PS: MOTHE
	c.	Name of the Court	1) MEGISTRATE COURT SURYAPET 2) MEGISTRATE COURT SURYAPET
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference to the qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is sincere and dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is an affective tribal leader of our party. The charges leveled against him were only with vindictive approach and we believe that that there will be no adverse outcome on the allegations.

13) Name of the Constituency : MUNUGODU
Name of the candidate : DONURI NARSIREDDY

Sl. No.			
1	Criminal antecedents		
	a.	Nature of the offences	498-A IPC and Sec 3&4 DP act
	b.	Case no.	566/2023 PS: Pet Baseerabad, Cyberabad
	c.	Name of the Court	
	d.	Whether charges have been framed or not	(Yes/No)
	e.	Date of conviction, if any	
	f.	Details of punishment undergone, if any	N/A
	g.	Any other information required to be given	N/A
2.	The reasons for the selection of the candidate. Selectionshall be with reference tothe qualifications, achievements and merit of the candidate, and not mere "winnability" at the polls (not morethan100words)		The selected candidate is a dedicated party leader who has been working for the cause of the poor for a long time
3.	Reasons as to why other individuals without criminalAntecedents could not be selected as candidates(not more than 100 words)		He is a sincere leader of our party. The charges mentioned above are not facts and do not have substance.

(THAMMINENI VEERABHADRAM)
STATE SECRETARY, COMMUNIST PARTY OF INDIA (MARXIST)
(Signature of office bearer of the Political Party)

కార్మికులపై యోగి సర్కారు ఉక్కుపాదం

డిమాండ్ల సాధన కోసం 112 హెల్ప్‌లైన్ కార్మికుల ఆందోళన

విరుచుకుపడ్డ యూపీ పోలీసులు



లక్నో: యూపీలోని యోగి సర్కారు కార్మికుల హక్కులను కాలరాస్తున్నది. డిమాండ్ల సాధన కోసం నిరసన చేస్తున్న 112 హెల్ప్‌లైన్ కార్మికులను అణచివేస్తున్నది. వారిపై పోలీసులను ఉసిగొల్పింది. దీంతో నిరసన చేస్తున్న కార్మికులపై పోలీసులు విరుచుకుపడ్డారు. వారి పట్ల అమానుషంగా ప్రవర్తించారు. యూపీలోని డయల్ 112లో కమ్యూనికేషన్ స్పెషలిస్ట్ అయిన గీత.. ఆత్మహత్య, అగ్నిప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, రోడ్డు పక్కన సహాయానికి సంబంధించిన దాదాపు 500 రోజువారీ కాల్‌లకు హాజరవుతుంది. పండుగ సీజన్‌లో కాల్‌ల సంఖ్య రోజుకు 700-800కి చేరుకుంటుంది. అయితే, ఇంత పని ఒత్తిడిలో ఉన్న తమకు అవసరానికి సెలవులు కూడా నిరాకరించబడుతున్నాయని గీత లాంటి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

గీత గత ఆరేండ్లుగా యూపీ ప్రభుత్వంలో కాంట్రాక్టు కార్మికురాలిగా పనిచేసి డజన్ల కొద్దీ ప్రాణాలను కాపాడింది. తమకు జీతాలు తక్కువేననీ, జీతాలను పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. "మాకు నెలకు రూ. 11,800 లభిస్తున్నది. గత ఏడేండ్లుగా మా జీతం పెరగలేదు. మేము 365 రోజులు పని చేయవలసి వచ్చింది. మేం బందిపోటు కార్మికులమా? రోజువారీ కూలీ కూడా నెలకు రూ.15,000 నుంచి 20,000 సంపాదిస్తున్నాడు. మేము అవిశ్రాంతంగా పని చేయాలని భావిస్తున్నాము. అది కూడా తక్కువ జీతాలతో" అని గీత అన్నారు. కనీస వేతనాలతో కుటుంబాన్ని పోషించుకోలేక సొంత ఖర్చులు భరించలేక పోతున్నామని ఆమె అన్నారు. ప్రస్తుతమున్న రూ.11,800 నుంచి రూ.18,000 పెంచాలనీ, వారానికోసారి సెలవులు, నెలకు రెండు వేతనంతో కూడిన సెలవులు, గ్రాట్యుటీ, ప్రావిడెంట్ ఫండ్‌తో కూడిన అన్ని ప్రయోజనాలతో ఉద్యోగ భద్రత కల్పించాలని కార్మికులు డిమాండ్ చేశారు. "మేము ఆదివారం నుంచి సమ్మె చేస్తున్నాం. కానీ ప్రభుత్వం మాతో మాట్లాడటానికి కూడా పట్టించుకోలేదు" అని నిరసన తెలుపుతున్న మహిళలు అన్నారు. ప్రభుత్వం తమకు మెరుగైన జీతాలు, సౌకర్యాలు కల్పిస్తే తప్ప పని చేయలేమని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.

తమ సమస్యను పరిష్కరించేందుకు సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను కలవాలని డిమాండ్ చేయడంతో కొందరు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తరువాత, పోలీసులు 'బలవంతంగా' నిరసనను సుశాంత్ గోల్ఫ్ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని అర్జుగన్ నుంచి ఎకో గార్డెన్‌కు మార్చారు. "మమ్మల్ని మగ, ఆడ పోలీసులు కొట్టారు. కనికరం లేకుండా లాగారు. మేము నిరసనను విరమిస్తాము అనుకుంటే వారు పొరబడినట్టే "అని నిరసనకారులు అన్నారు. 2019లో సీఎం ఆదిత్యనాథ్ యూపీలో 112లో ఇంటిగ్రేటెడ్ ఎమర్జెన్సీ సర్వీస్‌ను ప్రారంభించారు. పలు నంబర్‌లను గుర్తుంచుకోవాల్సిన అవసరాన్ని తొలగించ డానికి ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (ఈఆర్ఎస్ఎస్) కింద పోలీసు, అగ్నిమాపక దళం, అంబులెన్స్, ఇతర సేవలను పొందటం కోసం ఇది అన్నింటినీ కలుపుకొని ఉన్న అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్. ఈ సంఖ్య భారతదేశం అంతటా పని చేస్తుంది. మరోవైపు, మాజీ ముఖ్యమంత్రి, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సీఎంను కలవక ముందే రాత్రంతా చలిలో కూర్చొని డిమాండ్లు చేస్తున్న నిరసనకారులను ఉదయం అదుపులోకి తీసుకున్నారని ఆరోపించారు.

చట్టాన్ని ఉల్లంఘిస్తే కేసులే

- పొలాల్లో మంటలు పెడితే ఎఫ్ఐఆర్‌లు
- రైతులకు పంజాబ్ ప్రభుత్వం హెచ్చరిక



న్యూఢిల్లీ: వరి గడ్డిని కాల్చేస్తున్న రైతులపై కఠినంగా వ్యవహరించాలని పంజాబ్ ప్రభుత్వం పోలీసులకు, రాష్ట్ర పరిపాలనకు వివరణాత్మక ఆదేశాలు జారీ చేసింది. నవంబర్ 8 (బుధవారం) నాటికి రాష్ట్రంలో ఒకే రోజులో వ్యవసాయ అగ్నిమాపక సంఖ్య 2,000 మార్కును దాటిన తర్వాత ఇది రావటం గమనార్హం. పంజాబ్‌లో ఈ సీజన్‌లో దాదాపు 23,000 వ్యవసాయ అగ్నిప్రమాదాల కేసులు నమోదయ్యాయి. నవంబర్ 6 వరకు ఐపీసీ సెక్షన్ 188 కింద 18 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని సమాచారం. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్, ఆయన మంత్రివర్గంలోని ముగ్గురు సభ్యుల స్వస్థలమైన సంగ్రూర్‌లో బుధవారం అత్యధిక సంఖ్యలో పొలాల్లో మంటల కేసులు నమోదయ్యాయి. పంట పొలాల వ్యర్థాల దహనంపై రోజువారీ సమాచారం వచ్చిన తర్వాత జిల్లా మేజిస్ట్రేట్లు, పోలీసు కమిషనర్లు, సీనియర్ పోలీసు సూపరింటెండెంట్లు (ఎస్ఎస్పీలు) సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనురాగ్ వర్మ కోరారు. జిల్లా మేజిస్ట్రేట్‌లు, ఎస్ఎస్పీలు కూడా క్రమం తప్పకుండా క్షేత్ర పర్యటనలు నిర్వహించాలని కోరారు. భారతీయ కిసాన్ యూనియన్ (డాకుందా) ప్రధాన కార్యదర్శి జగ్‌మోహన్ సింగ్ మాట్లాడుతూ.. "రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది రైతులు సబ్సిడీ ధరలపై పంట అవశేషాల నిర్వహణ (సీఆర్ఎం) యంత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే 25,000 మంది మాత్రమే వాటిని పొందగలిగారు. సీఆర్ఎం యంత్రాల లభ్యతకు, డిమాండ్‌కు మధ్య ఉన్న ఈ భారీ అంతరం రైతులను పంట వ్యర్థాలను తగలబెట్టేలా చేసింది" అని అన్నారు.

మోడీ వర్సెస్ రాహుల్

ఎంపీ ఎన్నికల ప్రచారంలో మాటల యుద్ధం

- రాహుల్‌పై ప్రధాని 'సిల్వర్ స్పూన్' వ్యాఖ్యలు
- దేశాన్ని 90 మంది బ్యూరోక్రాట్లు నడుపుతున్నారన్న రాహుల్



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌ల మధ్య మాటల యుద్ధం కాక పుట్టిస్తున్నది. ముఖ్యంగా, ఆ పార్టీల అగ్రనేతలు రంగంలోకి దిగి ప్రచారాలు నిర్వహించటం, బహిరంగ సభల్లో పాల్గొనటం, అధికారమే పరమావధిగా ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేయటం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తున్నాయి. ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీలు మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచార పర్వంలో పాల్గొన్నారు. ఒకరిపై ఒకరు మాటల తూటాలు పేలుస్తున్నారు. మోడీ కేవలం 90 మంది బ్యూరోక్రాట్లతో దేశాన్ని నడుపుతున్నారని గాంధీ ఆరోపించారు. "వెండి చెంచాలతో పుట్టిన" కాంగ్రెస్ నాయకులు అంటూ మోడీ రాహుల్‌ను ఉద్దేశిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఛతర్‌పూర్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించిన ప్రధాని మోడీ కనీసం 100 ఏండ్ల పాటు కాంగ్రెస్‌కు అధికారం లేకుండా చేయాలని ఓటర్లను కోరారు. దేశ ప్రగతిని రివర్స్ గేర్‌లో తీసుకెళ్లడంలో ఆ పార్టీ నైపుణ్యం కలిగి ఉన్నదని ఆరోపించారు. "ఇంతకుముందు, ఈ కాంగ్రెస్ నాయకులు తమ విదేశీ స్నేహితులకు భారతదేశ పేదరికాన్ని చూపించేవారు. వెండి చెంచాతో పుట్టిన కాంగ్రెస్ నాయకులకు.. పేదరికం పర్యాటకంగా ఉన్నది" అనిమోడీ అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని అశోక్‌నగర్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి కాంగ్రెస్ అగ్రనేత గాంధీ మాట్లాడుతూ.. మోడీతో పాటు 90 మంది అధికారులు భారత ప్రభుత్వాన్ని నడుపుతున్నారని తెలిపారు. "ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని నడుపుతారనే అపోహ ఉన్నది. నేను ప్రభుత్వాన్ని లోపల నుంచి చూశాను. భారత ప్రభుత్వాన్ని ప్రధాని మోడీతో పాటు 90 మంది అధికారులు నడుపుతున్నారు. ఈ 90 మంది అధికారులు భారతదేశ బడ్జెట్‌ను కేటాయిస్తున్నారు" అని రాహుల్ అన్నారు. "ఇది ఓబీసీ ప్రభుత్వమని అంటున్నారు. ఈ 90 మంది అధికారుల్లో ఓబీసీలు ఎంతమంది?" అని రాహుల్ ప్రశ్నించాడు.

తమిళనాడులో భారీ వర్షాలు..స్కూళ్లకు సెలవులు



చెన్నై : ఈశాన్య రుతుపవనాల ప్రభావం తమిళనాడుపై పడింది. తమిళనాడు వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. కోయంబత్తూరు, తిరుపూర్, మధురై, థేనీ, దినిదిగుల్ జిల్లాల్లో కుండపోత వాన పడుతోంది. నీల్‌గిరి జిల్లాలోని ఐదు తాలుకాలను వర్షం ముంచెత్తింది. ఈ క్రమంలో ఈ జిల్లాల్లోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు అధికారులు సెలవులు ప్రకటించారు. రాబోయే 24 గంటల్లో తమిళనాడు, కేరళ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని భారత వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. గత కొద్ది రోజుల నుంచి కేరళ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే.

లీడర్ వర్సెస్ లీడర్

పేలుతున్న మాటల తూటాలు

- తారాస్థాయికి చేరిన వ్యక్తిగత దూషణలు
- బూతు పురాణం అందుకుంటున్న నేతలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్



తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరంలో మొదటి అంకమైన నామినేషన్ల పర్వం పూర్తి కాకుండానే ప్రచారహోరు రణ రంగాన్ని తలపిస్తోంది. గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగిన నేతలు అంది వచ్చిన ప్రతి అవకాశాన్నీ వాడుకుంటున్నారు. తాము చేసిన పనులు, చేయాల్సిన పనుల గురించి కాకుండా వ్యక్తిగత విమర్శలకు పదును పెడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల లీడర్ల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి.. విమర్శల బాణాలు ఎక్కు పెడుతున్నారు. కొందరు ఏకంగా బూతుపురాణం అందుకుంటున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఒకరిపై ఒకరు మాటలతో దాడి చేసుకుంటున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అనేలా వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారు. రెండు పార్టీలకు చెందిన ప్రధాన నాయకులే పదునైన పరుష పదజాలాన్ని వాడుతుండటంతో ఎమ్మెల్యే అభ్యర్థులు సైతం అదే బాట పడుతున్నారు. "కాంగ్రెస్ సీఎం అభ్యర్థి రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ... అమరవీరుల స్తూపం వద్దకు వచ్చి మద్యం, డబ్బు పంచకుండా ప్రమాణం చేద్దాం అంటున్నాడు.. నోట్ల కట్టలతో దొరికిన దొంగకు అధికారం కట్టబెడితే రాష్ట్రాన్ని కోరిలో చారానాకు అమ్మేస్తాడు.. రేవంత్‌రెడ్డి తెలంగాణ పప్పు అయితే, ఆలిండియా ముద్దపప్పు రాహుల్ గాంధీ అని" కేటీఆర్ విమర్శల బాణాలు సంధించారు. రేవంత్ అంతే ధీటుగా సమాధానం ఇస్తూ.. "నేను కందిపప్పు లాంటి వాడిని.. కంది పప్పు తింటే ఆరోగ్యానికి మంచిది.. కేటీఆర్ గన్నేరు పప్పు లాంటివాడు.. అది తింటే చస్తారు" అని కౌంటర్ ఇచ్చారు.

మల్కాజిగిరి నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు ఏకంగా బూతు పురాణం మొదలుపెట్టారు. పత్రికలో రాయలేని భాషలో తిట్టుకుంటున్నారు. "మైనంపల్లి హన్మంతరావు ఓ రౌడీ.. గూండా.. భస్మాసురుని లాగా ఆయన నెత్తిమీద ఆయనే చెయ్యి పెట్టుకున్నాడు.. బీఆర్ఎస్ గెంటేస్తే కాంగ్రెస్‌లోకి వెళ్లిన మైనంపల్లి పిచ్చోడయ్యారు" అని మంత్రి మల్లారెడ్డి పరుష పదజాలం ప్రయోగించారు. అంతే ధీటుగా మైనంపల్లి కౌంటరిస్తూ.. "నన్ను విమర్శిస్తే ఖబర్దార్.. భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్‌మెంట్లు, దళిత, గిరిజనుల భూములు లాక్కోవుడే మల్లారెడ్డి పని... అంగుటాచాప్(వేలిముద్రల) మంత్రి మల్లారెడ్డి" అంటూ విమర్శించారు. అయినా వెనక్కి తగ్గని మల్లారెడ్డి మాటల దాడిని ఆపడం లేదు. పదునైన, పరుష పదజాలంతో మాటల తూటాలు పేల్చుతూనే ఉన్నాడు. ఖమ్మంలో పువ్వాడ అజయ్, తుమ్మల మధ్య వ్యక్తిగత దూషణలు తారాస్థాయికి చేరాయి. "పువ్వాడ అజయ్ మాఫియాను పెంచి పోషిస్తున్నారు.. ప్రజలు అర చేతిలో ప్రాణం పెట్టుకుని బిక్కు బిక్కుమంటూ బతుకుతున్నారు.. దొంగ ఓట్లు నమోదు చేయించి నీచాతినీచానికి పాల్పడుతున్నారు" అని తుమ్మల విమర్శించారు.

అంతే ధీటుగా పువ్వాడ కూడా ఎదురుదాడికి దిగారు. "ఖమ్మం, పాలేరులో ప్రజలు ఇంటికి పంపిస్తే పొర్లు దండాలు పెడుతూ ఓట్లు అడుక్కుంటున్నారు.. తుమ్మలకు బూతులు మాట్లాడటం తప్ప మరేం రాదు.. ఓటమి భయంతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు" అని అజయ్ ఘాటుగా విమర్శలు గుప్పించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరికి వారు గెలుపుకోసం పోరాడుతూ.. ఇదే క్రమంలో మాటాల తూటాలు పేల్చుతున్నారు. వ్యక్తిగత దూషణలతో ఎన్నికల వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.

ముగిసిన హాలీవుడ్ నటీనటుల చారిత్రాత్మక సమ్మె

- వేతన పెంపు, ఏఐ వినియోగంపై కుదిరిన ఒప్పందం



లాస్‌ఏంజెల్స్: వేతనాలను పెంచాలని, కృత్రిమ మేధ (ఏఐ)కి వ్యతిరేకంగా హాలీవుడ్ నటీ నటులు నాలుగు మాసాలుగా సాగిస్తున్న చారిత్రాత్మక సమ్మె విజయవంతమైంది. అలయెన్స్ ఆఫ్ మోషన్ పిక్చర్స్ అండ్ టివి ప్రొడ్యూసర్స్ (ఎఎంపిటిపి)కి, స్క్రీన్ యాక్టర్స్ గిల్డ్ - అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టివి అండ్ రేడియో ఆర్టిస్టు (ఎస్ఎజి-ఎఎఫ్‌టిఆర్ఎ) మధ్య బుధవారం ఒప్పందం కుదరడంతో హాలీవుడ్ చిత్ర పరిశ్రమ ఊపిరిపీల్చుకుంది. మరి కొద్ది రోజుల్లో తిరిగి తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. నటీ నటుల సంఘం ఎస్ఎజి -ఎఎఫ్‌టిఆర్ఎ ప్రపంచవ్యాపితంగా 1,60,000 మంది వృత్తి నిపుణులకు ప్రాతినిధ్యం వహిస్తుండగా, లాస్ ఏంజెల్స్ కేంద్రంగా ఏర్పడిన ఎఎంపిటిపి 350 మంది అమెరికన్ టెలివిజన్ అండ్ ఫిల్మ్ ప్రొడక్షన్ కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఇంచుమించు ఇవే డిమాండ్లపై హాలీవుడ్ రచయితలు నెల రోజుల పాటు నిర్వహించిన సమ్మె సెప్టెంబరు చివరి వారంలో ముగిసింది. 2023 జులై 14న ఈ సమ్మె మొదలైంది. నెలల తరబడి చర్చలు, రాజీలు, ఆఫర్లు, తిరస్కారాలతో అనేక మలుపులు తిరిగి చివరికి ఇరు పక్షాల మధ్య తాత్కాలికంగా ఒక ఒప్పందం కుదిరింది. స్టూడియోలతో కుదిరిన ఒప్పందం అసాధారణమైనదని, వంద కోట్ల డాలర్ల విలువైనదని ఎస్ఎజి-ఎఎఫ్‌టిఆర్ఎ ఒక ప్రకటనలో తెలిపింది. నటీ నట్టులకు మెరుగైన వేతనాలు చెల్లించేందుకు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విచ్చల విడిగా వాడకుండా తగు చర్యలు తీసుకునేందుకు, ఆర్టిస్టులకు కొన్ని రక్షణలు కల్పించేందుకు ఫిలిం ప్రొడక్షన్ కంపెనీలు అంగీకరించాయి.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	60,760	▼	440
22 క్యారెట్లు	55,700	▼	400
కిలో వెండి	76,200	▼	300



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 99
రిటైల్ (లైవ్)	రూ. 121
స్కిన్‌తో	రూ. 175
స్కిన్‌లెస్	రూ. 200

బిజినెస్

అపోలో హాస్పిటల్స్ లాభాల్లో 14% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో అపోలో హాస్పిటల్స్ ఏడాదికేడాదితో పోల్చితే 14 శాతం వృద్ధితో రూ.233 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.204 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.4,251 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ2లో 14 శాతం పెరిగి రూ.4,846.9 కోట్లుగా చోటు చేసుకుందని ఆ సంస్థ గురువారం వెల్లడించింది. వచ్చే నాలుగో త్రైమాసికంలో తమ డిజిటల్ హెల్త్ వేదిక అపోలో హెల్త్‌కో లాభాల్లోకి రానుందని అపోలో హాస్పిటల్స్ అంచనా వేసింది. సెప్టెంబర్ 27న కోల్‌కత్తా, సోనాపూర్‌లోని రెండు మల్టీ స్పెషాలిటీ హాస్పిటళ్లను కొనుగోలు చేసింది. వీటి సామర్థ్యం 325 పడకలుగా ఉన్నాయి. పూణెలోని కొత్త హాస్పిటల్‌లో రూ.675 కోట్లతో 250 పడకలను పెంచనున్నట్లు పేర్కొంది. దీంతో మహారాష్ట్రలోని ముంబయి, పూణె, నాసిక్‌లోని తమ హాస్పిటల్స్‌లో 1000 పడకలకు విస్తరించనున్నట్లు వెల్లడించింది. గురువారం బిఎస్ఇలో అపోలో హాస్పిటల్స్ షేర్ 3.78 శాతం పెరిగి రూ.5,304 వద్ద ముగిసింది.

ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్‌కు రూ.77 కోట్ల రెవెన్యూ

కూలింగ్ సొల్యూషన్స్ సంస్థ ఐస్ మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో రూ.77.02 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.67.31 కోట్ల రెవెన్యూ ప్రకటించింది. ఇదే సమయంలో రూ.4.63 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం త్రైమాసికంలో రూ.4.47 కోట్లుగా నమోదయ్యింది. 2023-24 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్‌తో ముగిసిన ప్రథమార్థం (హెచ్1)లో 18.23 శాతం వృద్ధితో రూ.132.22 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు ఐస్‌మేక్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సిఎం చంద్రకాంత్ పటేల్ తెలిపారు.

గ్రాన్యూల్స్ ఇండియా లాభాల్లో తగ్గుదల

ప్రముఖ ఔషధ ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియా 2023-24 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 30 శాతం తగ్గుదలతో రూ.10.21 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే సెప్టెంబర్ త్రైమాసికంలో రూ.14.51 కోట్ల చొప్పున లాభాలు నమోదు చేసింది. ఇంతక్రితం జూన్ త్రైమాసికంలో రూ.4.79 కోట్ల లాభాలు ప్రకటించింది. క్రితం క్యూ2లో కంపెనీ రెవెన్యూ 3 శాతం పెరిగి రూ.118.95 కోట్లుగా నమోదయ్యింది. తమ కంపెనీ ఐటి భద్రతను మెరుగుపర్చుతున్నామని గ్రాన్యూల్స్ ఇండియా సిఎండి డాక్టర్ కృష్ణ ప్రసాద్ చిగురుపాటి అన్నారు.

భారత్‌లో వ్యాపారాన్ని కొనసాగిస్తాం

- డిస్నీ సిఇఒ వెల్లడి

న్యూయార్క్ : భారత్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని డిస్నీ సిఇఒ బాబ్ ఐగర్ స్పష్టం చేశారు. అమెరికాకు చెందిన ఈ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన వ్యాపారాలను విక్రయించనుందని గత కొన్ని రోజులుగా వస్తున్న ఊహాగానాలను ఐగర్ ఖండించారు. తమ వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి అనేక మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. భారత్‌లో తమ వ్యాపారం సజావుగా సాగుతోందని.. లాభాలను ఆర్జిస్తున్నామన్నారు. అత్యధిక జనాభా కలిగిన భారత్‌లో మార్కెట్ కోసం ప్రయత్నిస్తున్నామన్నారు.

హెచ్ఎఎల్‌తో ఎయిర్‌బస్ భాగస్వామ్యం

పూణె : ప్రభుత్వ రంగంలోని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో భాగంగా ఇరు సంస్థలు సంయుక్తంగా భారత్‌లో విమానాల మెయింటనెన్స్, రిపేర్ అండ్ ఓవరాల్ (ఎంఆర్ఒ) సర్వీసింగ్ సేవలను అందించనున్నాయి. భారత విమానయాన రంగంలో ఎంఆర్ఒ పరిశ్రమ వృద్ధికి మద్దతు లభించనుంది. హెచ్ఎల్ విజన్‌లో భాగంగా ఎంఆర్ఒ హబ్‌ను ఏర్పాటు చేయనుందని.. ఇందుకోసం తమ నాసిక్ సంస్థ కృషి చేయనుందని హెచ్ఎల్ సిఇఒ సాకేత్ చతుర్వేది పేర్కొన్నారు. భారత్‌లో విమానయాన రంగం పెరుగుతున్న నేపథ్యంలో బలమైన ఎంఆర్ఒ కేంద్రాలు అవసరమని ఎయిర్‌బస్ ఇండియా ప్రెసిడెంట్, ఎండి రెమి మిలార్డ్ అన్నారు.

నయారా ఎనర్జీ పండుగ రివార్డింగ్ ఆఫర్లు

ముంబయి : ప్రస్తుత పండుగ సీజన్ సందర్భంగా నయారా ఎనర్జీ తమ వినియోగదారులకు ప్రత్యేక రివార్డులను అందిస్తున్నట్లు తెలిపింది. ఇందుకోసం 'సబ్ కి జీత్ గ్యారెంటీడ్'ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ క్యాంపెయిన్‌లో వినియోగదారులు రూ.200 కంటే ఎక్కువ పెట్రోల్ కొనుగోళ్లపై రూ.1,000 వరకు ఖచ్చితమైన వోచర్లను అందిస్తున్నట్లు పేర్కొంది. వోచర్లతో పాటు కస్టమర్లు స్మార్ట్‌ఫోన్లు, 2 వీలర్ల నుండి కార్ల వరకు అనేక బహుమతులను గెలుచుకునే అవకాశం ఉందని తెలిపింది.

ఆన్‌లైన్ చాట్ వేదిక ఒమెగల్ మూసివేత

న్యూయార్క్ : ఆన్‌లైన్ చాట్ వేదిక ఒమెగల్ మూత పడింది. దీంతో 14 ఏళ్ల ఆ సంస్థ ప్రస్థానానికి ముగింపు పలికినట్లయ్యింది. తమ వెబ్‌సైట్‌ను ఇక ఎంతోకాలం నడిపే ఆర్థిక స్థోమత, మానసిక భారాన్ని తట్టుకునే సామర్థ్యం తమకు లేదని ఆ సంస్థ వ్యవస్థాపకుడు లీఫ్ కే బ్రూక్స్ పేర్కొన్నారు. అపరిచితులు ఆన్‌లైన్ వేదికగా కలుసుకుని, కనెక్ట్ కావడానికి వీలుగా బ్రూక్స్ 18 ఏళ్ల వయస్సులోనే 2009లో దీన్ని రూపొందించడం విశేషం.

'ఎస్సీ జాబితాలో చేర్చాలి'

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేరుస్తామని స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీని దళిత క్రైస్తవుల ఎస్సీ రిజర్వేషన్ సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నాగళ్ల పోచయ్య ఒక ప్రకటన విడుదల చేశారు.

అయ్యో దానం..పాపం మల్లారెడ్డి

అప్పుల్లో దానం నాగేందర్

- కారు కూడా లేని మంత్రి మల్లారెడ్డి
- ఎన్నికల అఫిడవిట్లో సిత్రాలే సిత్రాలు

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

అబద్దాలు ఆడినా అతికినట్టుండాలే అని ఎనకటికి ఒక సామెత ఉంది. తిమ్మిని బమ్మిని చేయడంలో నాలుగాకులు ఎక్కువ చదివిన మన నేతలు అబద్దాలను నిజాలుగా నమ్మించడంలో ఘనాపాటీలు.. ప్రస్తుత ఎన్నికల్లో పోటీబడుతున్న అభ్యర్థుల అఫిడవిట్లు ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. రోల్స్ రాయల్, మెర్సిడార్ బెంజ్, ఆడి లాంటి ఖరీదైన కారుల్లో తిరిగే నేతలు సైతం తమకేమీ లేదని ఎన్నికల్లో అఫిడవిట్లు దాఖలు చేస్తూ జనం చెవిలో పువ్వులు పెడుతున్నారు.

700 ఎకరాలున్నా కారు లేదంట..



ఒకనొక టైమ్‌లో పాలమ్మిన మంత్రి మల్లారెడ్డి నేడు కోట్లకు పడగలెత్తారు. ల్యాండ్ సెటిల్‌మెంట్ల నుంచి విద్యాసంస్థల వరకు ఈయన చేయని వ్యాపారం అంటూ లేదు. ఈ మధ్యన సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ల్యాండ్ కబ్జాలకు సంబంధించి ఆయనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తూ.. "తనకే 700 ఎకరాల భూమి ఉంది.. భూకబ్జాలు చేయాల్సిన అవసరం లేదు" అని కుండబద్దలు కొట్టారు.

హైదరాబాద్ చుట్టు పక్కల ఎకరా భూమి కనీసం రూ. కోటి నుంచి రూ.10 కోట్ల వరకు ధరలు పలుకుతున్నాయి. మంత్రి గారు చెప్పిన లెక్కల ప్రకారం చూసినా ఆస్తి విలువ ఎంతుంటుందో ఊహించుకోవచ్చు. తాజాగా ఆయన సమర్పించిన ఎన్నికల అఫిడవిట్లో మాత్రం తనకు సొంతగా కారు కూడా లేదని చెప్పారు. రూ.90 కోట్ల స్థిరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

అందులో రూ.38 కోట్లు భార్య కల్పన పేరున ఉన్నాయని తెలిపారు. అయితే, తన పేరున రూపాయి కూడా నగదు లేదని పేర్కొన్నారు. వందల కోట్ల భూములు తనకు ఉన్నాయని స్వయంగా ఒప్పుకున్న మంత్రిగారు అఫిడవిట్లో మాత్రం కనీసం కారు కూడా పేర్కొనడం కొసమెరుపు.

అప్పుల్లో దానం నాగేందర్



1994 నుంచి 2018 సాధారణ ఎన్నికల వరకు ఆసీఫ్‌నగర్, ఖైరతాబాద్ నియోజకవర్గాల నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర దానం నాగేందర్‌ది. వైఎస్ రాజశేఖరరెడ్డి, అనంతరం రోశయ్య మంత్రివర్గాల్లో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా పని చేశారు. నిత్యం ఖరీదైన కార్లు, విమానాల్లో ప్రయాణం చేసే కార్పొరేట్ మంత్రికి స్థిర చరాస్తుల కంటే అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఎన్నికల అఫిడవిట్లో పేర్కొన్నారు. తన పేరున రూ.22 కోట్ల ఆస్తులుండగా, బ్యాంకులు, వివిధ సంస్థల్లో రూ.47 కోట్ల అప్పులున్నాయని తెలిపారు. భార్య అనిత పేరున ఉన్న స్థిర, చరాస్తులు సైతం తనుకు ఉన్న అప్పుల కంటే తక్కువగా ఉన్నాయని చెప్పడం గమనార్హం.

పోరాటానికి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

కర్రలాగా సీపీఐ(ఎం) పనిచేస్తుంద న్నారు. రాజకీయాలతో మ్యూజికల్ చైర్స్ ఆడుకునే వాళ్లను గెలిపించుకోవాలా? నిరంతరం ప్రజలు, ప్రజా ఉద్యమాల కోసం పనిచేసే వాళ్లను గెలిపించుకోవాలా? ఆలోచన చేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీని ఓడించమనే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా.. కాంగ్రెస్‌కు ఓట్లేయమనడం సహేతుకం కాదన్నారు. వామపక్షాలకు కాకుండా బూర్జువా పార్టీలకు ఓట్లేస్తామనడం సరికాదన్నారు. రాజకీయాలను ఉద్యమ రాజకీయాలుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు.

బీజేపీని ఓడించడమే లక్ష్యం..

దేశంలో బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో ఆ పార్టీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తామన్న ప్రతి ఒక్కర్ని ఆహ్వానించేలా తమ పార్టీ విధానాన్ని రూపొందించుకొని, అన్ని పార్టీలను ఐక్యం చేస్తున్నామని తెలిపారు. కేరళలో కాంగ్రెస్, బెంగాల్‌లో తృణమూల్‌తో తగాదాలున్నా బీజేపీని ఓడించేందుకు సహకరిస్తున్నామన్నారు. తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు కొంత ప్రయత్నం చేసిందని, అలాంటి స్థితిలో మునుగోడులో బీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ గొప్ప పార్టీ అనో.. ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తెస్తుందనో.. ప్రజలకు మేలు చేస్తుందనో.. కాదన్నారు. రాష్ట్రంలో తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పోరాటం చేసింది సీపీఐ(ఎం) మాత్రమేనని స్పష్టంచేశారు. పోడు భూములు, ఇండ్ల స్థలాల గురించి పోరాటాలు చేస్తుంది సీపీఐ(ఎం) కాదా.. కేసులు పెడుతుంది బీఆర్ఎస్ కాదా.. అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదు..

బీఆర్ఎస్‌కు బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి లేదన్నారు. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్ ఏమైనా పని కొస్తుందేమో.. అనుకున్నామని, కానీ ఇండియా కూటమిలో భాగస్వాములు కాబట్టి సీపీఐ(ఎం)తో ఎలా కలుస్తామని బీఆర్ఎస్ ప్రశ్నించిందని తెలిపారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కొని ఉందని, బీజేపీకి భయపడి కమ్యూనిస్టులతో పొత్తుకు బీఆర్ఎస్ ముందుకు రాలేదన్నారు. రేపు ఎన్నికలయ్యాక కాంగ్రెస్ ఊపు ఉంటే దాని చంకన, లేదంటే బీజేపీ చంకన కేసీఆర్ ఎక్కుతాడని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలోనూ బీఆర్ఎస్ లేదా.. అని ప్రశ్నించారు.

కాంగ్రెస్‌కు ఊడిగం చేయాలా?



కాంగ్రెస్ అనేక ప్రజా వ్యతిరేక చట్టాలు తెచ్చిందని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. 'ఖమ్మంలో ఒక్క స్థానం లేకుండా పొత్తులో ఎక్కడికి పోవాలి, వారికి ఊడిగం చేయడానికి పోవాలా..' అని ప్రశ్నించారు.

కేరళలో సీపీఐ(ఎం)ను ఓడించాలని.. తెలంగాణలో కమ్యూనిస్టుల ఉనికి లేకుండా చేయాలని కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నా.. ఆ పార్టీ కన్నా బీజేపీ ప్రమాదకారి కాబట్టి కాంగ్రెస్‌తోపాటు ఇండియా కూటమిలో ఉన్నామని తెలిపారు. అంబాని, అదానీలు తప్ప ఈ దేశంలో ఎవరూ లేనట్టు బీజేపీ వ్యవహరి స్తోందన్నారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ తరపున ఇప్పుడు పోటీ చేస్తున్నవాళ్లు గతంలో ఎక్కడున్నారని, రేపు ఏ పార్టీలో ఉంటారో వాళ్లకైనా తెలుసా అని ప్రశ్నించారు. వీళ్లు రాజకీయ దళారీలు తప్ప నాయకులు కాదన్నారు. కాంగ్రెస్ హ్యాండ్ పార్టీ కాదు.. హ్యాండ్ ఇచ్చే పార్టీ అని తెలిపారు. పదవులు, అధికారం తప్ప బీజేపీని ఓడించాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్‌కు లేదన్నారు. బీజేపీని ఎదుర్కొనే శక్తి ఒక్క సీపీఐ(ఎం)కు మాత్రమే ఉందన్నారు. ధనవంతులు, కార్మికులు, వ్యవసాయదారులు, కార్పొరేట్లు, ఉత్పత్తిదారులు దోపిడీదారులకు మధ్య పోటీ ఇదని అన్నారు.

బి.వెంకట్, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు

సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటాం: తమ్మినేని



ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపిస్తే సమస్త హక్కుల కోసం పోరాడే వాణిగా ఉంటామని పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తుల విషయంలో అనుసరించిన మోసపూరిత వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు గడ్డిపోచతోనైనా జట్టు కడతామన్నారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీ గెలిచి ఉంటే రాష్ట్ర రాజకీయాలే మారేవని, కానీ వామపక్షాల అండతో దాన్ని అడ్డుకోవడం వల్లనే బీజేపీని అక్కడ ఓడించగలిగామని తెలిపారు. అనంతరం భారీ ప్రదర్శనగా వెళ్లి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో తమ్మినేని నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు ఖమ్మం అభ్యర్థిగా యర్రా శ్రీకాంత్ నామినేషన్ వేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, ఖమ్మం, వైరా, సత్తుపల్లి అభ్యర్థులు యర్రా శ్రీకాంత్, భూక్యా వీరభద్రం, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, వై.విక్రమ్, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ తుది జాబితా విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించిన నీలం మధను పక్కన బెట్టి ఆయన స్థానంలో కట్టా శ్రీనివాస్‌గౌడ్‌కు టికెట్ కేటాయించారు. చార్మినార్‌కు మహ్మద్ ముజీబుల్లా షరీఫ్, మిర్యాలగూడకు బత్తుల లక్ష్మారెడ్డి, సూర్యాపేటకు రామిరెడ్డి దామోదం రెడ్డి, తుంగతుర్తికి ఎస్సీ మందుల సునిల్‌ను అభ్యర్థులుగా ప్రకటించారు. నామినేషన్లకు శుక్రవారం చివరి కావటంతో ఆయా నియోజక వర్గాలలో పోటీ చేసేందుకు ఆసక్తి కనబరిచిన అభ్యర్థులు తుది జాబితాకై ఉత్కంఠగా ఎదురు చూశారు. కాంగ్రెస్ అధిష్టానం తుది జాబితా ప్రకటించటంతో ఆ ఉత్కంఠతకు తెరపడినట్టయింది.


పాలస్తీనా స్వతంత్రమవుతుంది

- ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న మద్దతు
- అనేక దేశాల్లో మద్దతుగా ర్యాలీలు, ప్రచారాలు

న్యూఢిల్లీ : పాలస్తీనాపై ఇజ్రాయెల్ బాంబుదాడికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇజ్రాయెల్ తీరును తప్పుబడుతూ.. పాలస్తీనాకు మద్దతుగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ర్యాలీలు, ప్రచారాలు జరుగుతున్నాయి. పాలస్తీనాపై ఇజ్రాయెల్ జరిపిన బాంబుదాడిలో 30 రోజులలో పది వేల మంది పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్టు తెలుస్తున్నది. పాలస్తీనా ప్రజలను అమానవీయంగా హతమార్చటం, బెదిరించటం వంటివి ఇజ్రాయెల్ చేసిందని మానవ హక్కుల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈనెల 4న ప్రపంచవ్యాప్తంగా 300 నగరాల్లో పాలస్తీనాకు మద్దతుగా ర్యాలీలు జరిగాయి. గాజాలో తక్షణ కాల్పుల విరమణ, దిగ్బంధనానికి ముగింపు పలకాలనీ, పాలస్తీనాకు మద్దతుగా నిలబడాలని డిమాండ్‌లు ఈ ర్యాలీలో వినిపించారు. పాలస్తీనా ప్రజలు విముక్తి కోసం పోరాటం చేస్తున్నారని సామాజికవేత్తలు, మేధావులు, నిపుణులు తెలిపారు.యూఎస్ చరిత్రలోనే అతిపెద్ద పాలస్తీన సంఘీభావ ప్రదర్శనకు ఆ దేశ రాజధాని వాషింగ్టన్ డీసీ కేంద్రమైంది. దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు ఇందులో పాల్గొన్నారు. అలాగే, కెనడాలోని కింగ్‌స్టన్, ఒట్టావా, టొరంటో, విన్నిపెగ్‌లతో సహా 30కి పైగా నగరాల్లో పాలస్తీనాకు మద్దతుగా నిరసనలు జరిగాయి. ఈజిప్టులోని త్రైజ్ గవర్నరేట్‌లో కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీలు పాలస్తీనా సమస్యలకు మద్దతు ఇవ్వటానికి భారీ ప్రదర్శనను నిర్వహించాయి. ట్యునీషియా, మొరాకో, ఘనా, లెబనాన్, సిరియా, ఇరాక్, ఫిలిప్పీన్స్‌తో సహా దక్షిణ, ఆగ్నేయాసియాలోని కొన్ని ప్రాంతాలలో కూడా పాలస్తీనాకు మద్దతుగా ర్యాలీలు, కార్యక్రమాలు జరిగాయి.

ఇచ్చంపల్లి నుంచి గోదావరి జలాల తరలింపు యోచన



నదుల అనుసంధానంపై రేపు కీలకభేటి

- డీపీఆర్ ఆమోదం పొందితే రాష్ట్రం హక్కులకు విఘాతం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం నదుల అనుసంధానాన్ని మళ్లీ తెరమీదికి తెచ్చింది. గోదావరి జలాలను కృష్ణా, పెన్నా నదుల ద్వారా కావేరికి మళ్లీంచడానికి ఉపక్రమించింది. రాష్ట్రానికి 1975లో బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన గోదావరి జలాలు ఇంతవరకు వినియోగించలేదు. 980 టీఎంసీల గోదావరి జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులో 680 టీఎంసీలు మాత్రమే వాడుకుంటున్నది. గోదావరిపై నిర్మాణం చేసిన కాళేశ్వరం ప్రస్తుతం ఉపయోగంలోకి వచ్చే అవకాశంలేదు. నదుల అనుసంధానంతో తెలంగాణకు నష్టంకలిగే అవకాశాలే కనిపిస్తున్నాయి. ఎలాంటి సమస్యాలేని గోదావరి జలాల విషయంలో కేంద్ర ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్‌తో కొత్త సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అనేక ప్రతిపాదనలతో రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చోపచర్చలు చేస్తున్నది. ఇలా ఇప్పటికే 17 సమావేశాలు నిర్వహించింది. దీనికి నదుల అనుసంధానం అనే పేరు పెట్టింది. ఏపీకి చెందిన వెదిరె శ్రీరామ్‌ను చైర్మెన్‌గా పెట్టి కార్యక్రమాన్ని నడిపిస్తున్నది.

పునర్విభజన చట్టంలో భాగంగా చేసిన జల కేటాయింపులతోనే ఇప్పటివరకు నడుస్తున్నది. గత రెండేండ్లుగా గోదావరి-కృష్ణా- పెన్నా-కావేరీ నదుల లింక్ పేర గోదావరి జలాలను ఇతర రాష్ట్రాలకు తీసుకుపోయేందుకు ఇప్పటికే ఓ ప్రతిపాదన రూపొందించిన సంగతి తెలిసిందే. దీనిపై ఆయా రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం సాధించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రయత్నం చేస్తున్నది. ఇందుకు నదుల అనుసంధానం కోసం టాస్క్‌ఫోర్స్ కమిటీని వేసింది.18వ అత్యున్నత సమావేశం శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో జరగనుంది. దీనికి కేంద్ర జలసంఘం చైర్మెన్, నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ, ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, చత్తీస్‌గఢ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సాగునీటి శాఖ కార్యదర్శులతోపాటు ఇతర సభ్యులు హాజరవుతున్నారు. ఎజెండాలో గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్టు, కెన్-బెట్వా లింక్ ప్రాజెక్టు, పర్భతి-కలిసింద్-చంబల్ ప్రాజెక్టు, కోసి-మెచీ లింక్ ప్రాజెక్టు, ఇతర అంశాలు ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఇందులో కోసి-మెచి లింక్ ప్రాజెక్టు ద్వారా మన దేశానికి సాగునీటిని తీసుకుపోయేందుకు నేపాల్ ప్రభుత్వం అంగీకరించడం లేదు. దీంతో ఈవిషయంలో ఎలా ముందుకుపోవాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని టాస్క్‌ఫోర్స్ కమిటీ కోరుతున్నది. అలాగే గోదావరి ద్వారా కావేరికి 4189 మిలియన్ క్యూమెక్ (ఎంసీఎం)ల నీటిని మళ్లించే ప్రాజెక్టును తెరమీదకు తెచ్చారు. దీని సాధ్యాసాధ్యాలపై కూడా చర్చించనున్నారు. దీనికి సంబంధించిన నివేదిక ఈ ఏడాది జనవరిలోనే ఆయా రాష్ట్రాలకు పంపించారు. అందుకే ఆయా రాష్ట్రాలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై చర్చించి ఎంవోయూ చేయడమే లక్ష్యంగా చర్చలు సాగనున్నాయి.

అయితే ఈ విషయంలో సాగునీటిరంగ నిపుణులు మరోవిధంగా స్పందిస్తున్నారు. మన నీళ్లు మనకే ఉండేలా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ వస్తున్నది. గోదావరిలో 1460 టీఎంసీలకు గాను తెలంగాణకు 980 టీఎంసీలు కేటాయించారు. మిగతా 480 టీఎంసీలను ఏపీ వాడుకోవచ్చు. అయితే ఏపీకి కేటాయించిన వాటికంటే అదనంగా వాడుకుంటున్నదనే విమర్శలున్నాయి. అయితే ఇప్పుడు నదుల అనుసంధానం ద్వారా ఇచ్చంపల్లి-నాగార్జున సాగర్-సోమశిల ద్వారా గోదావరి జలాలను దిగువకు తీసుకుపోయే ప్రయత్నం జరుగుతున్నదనేది సాగునీటిరంగ నిపుణుల అభిప్రాయం. దీన్ని అడ్డుకోవాలంటూ తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్.మధ్రప్రదేశ్ మధ్య కెన్-బెట్వా ప్రాజెక్టు రూ.44,605 కోట్లతో డీపీఆర్ తయారుచేశారు. దీనికి కేంద్రం రూ.39,317 కోట్లను ఇవ్వడానికి అంగీకరిస్తూ ఒప్పందం సూతం ఇప్పటికే చేసుకున్నారు. దీనిలోని సమస్యలను సైతం ఈ భేటీలో చర్చించాలని నిర్ణయించారు.

బ్రెజిల్ అధ్యక్షుడిపై తిరుగుబాటు కుట్రకు యత్నం

- ఐదుగురికి జైలు శిక్ష విధించిన సుప్రీం

బ్రసీలియా: బ్రెజిల్ అధ్యక్షుడుగా ఎన్నికైన లూలా డసిల్వా విజయాన్ని తారుమారు చేసేందుకు ఈ ఏడాది జనవరి 8న జరిగిన కుట్ర ప్రయత్నంలో ప్రమేయమున్న ఐదుగురికి సుప్రీం కోర్టు జైలు శిక్ష విధించింది. మంగళవారం నాడు ఐదుగురిని దోషులుగా తేల్చడంతో ఇప్పటివరకు ఈ తిరుగుబాటు నేరంలో దోషులుగా నిర్ధారించిన వారి సంఖ్య 25కి చేరుకుంది. సాయుధ నేరంలో పాలుపంచుకోవడం, ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ప్రక్రియను హింసాత్మకంగా రద్దుచేయడానికి ప్రయత్నించడం, కుట్రకు పాల్పడడం, విధ్వంసానికి దిగడం వంటి అభియోగాలపై జరిగిన విచారణలో వారు దోషులుగా తేలారు. అయితే వారికి విధించాల్సిన శిక్షలపై న్యాయ స్థానం ఏకాభిప్రాయానికి రాలేక పోయింది.

పాలస్తీనా పిల్లల ప్రాణాలే లక్ష్యంగా..



పాలస్తీనాకు చెందిన గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిలో హతులవుతున్న వారిలో పిల్లల శాతం ఎందుకు ఎక్కువగా ఉందో చెప్పటానికి లండన్ నుంచి వెలువడే ప్రముఖ పత్రిక "ద ఎకనామిస్టు" ఒక వ్యాసంలో ప్రయత్నించింది. రెండు బలమైన దేశాల మధ్య దీర్ఘ కాలంటీ కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధంలో చనిపోయిన దాదాపు 10వేల మంది పౌరులలో పిల్లల సంఖ్య కేవలం 550. కాబట్టి గాజాలో పిల్లలు ఎక్కువ సంఖ్యలో చనిపోవటానికి ఒక ముఖ్య కారణం పాలస్తీనా జనాభాలోగల యువత ప్రాబల్యమేనని "ద ఎకనామిస్టు" తేల్చింది. అయితే అసలు విషయం ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగా పౌరుల ను ముఖ్యంగా పిల్లలను లక్ష్యంగా చేసుకుని మారణకాండను కొనసాగిస్తూ యుద్ధ నేరానికి పాల్పడుతోంది. దీనికి పశ్చిమ దేశాల మద్దతు ఉంది. "ద ఎకనామిస్టు" రాసింది పాలస్తీనాలో జరుగుతున్న మానవ హననంపై పశ్చిమ దేశాల మీడియా రాస్తున్న కదనాలకు ఒక చక్కని ఉదాహరణ.

పాలస్తీనా పౌరుల ప్రాణాల విలువ, వేదన ఇజ్రాయిల్ పౌరుల ప్రాణాల విలువకు, వేదనకు సమానం కాదని చెప్పటమే ఇటువంటి కదనాల ఉద్దేశమని మిడిల్ ఈస్ట్ ఇన్స్టిట్యూట్స్ ప్రోగ్రాం ఆన్ పాలస్తీనియన్-ఇజ్రాయిలీ అఫైర్స్ డైరెక్టర్, ఖాలిద్ ఎల్గిండీ న్యూస్ వీక్ పత్రికకు వివరించాడు. ఇతరుల ప్రాణాలు అంతగా విలువైనవి కావనే భావన మానవ హననంలో ప్రధానాంశంగా ఉంటుందని 1948 లో జరిగిన యుఎన్ జనొసైడ్ కన్వెన్షన్ పేర్కొందని, పాలస్తీనాలో ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండ ఒక పాఠ్య పుస్తకంలో రాసినట్టుగా జరుగుతోందని హోలకాస్ట్ నిష్ణాతుడు రాజ్ సెగల్ అన్నాడు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవ హననాన్ని వివరించటంలో పశ్చిమ దేశాల ప్రభుత్వాలు, మీడియా చేస్తున్న వక్రీకరణలు ఇజ్రాయిల్ లోని ఫాసిస్టు పాశవికతను బలోపేతం చేస్తాయి. మరోవైపు పాలస్తీనా వాసులకు సహాయ సహకారాలను అందించాలని ఆశించేవారిని టెర్రరిస్టుల మద్దతుదారులుగా ముద్రవేసి వారిపట్ల సహానుభూతి లేకుండా చేయటానికి ఈ వక్రీకరణలు ఉపయోగపడతాయి.

గాజాలో ఇజ్రాయిల్ కావాలనే పిల్లలను హతమారుస్తున్నదన్న వాస్తవాన్ని దాచిపెట్టి పిల్లల సంఖ్య ఎక్కువగా ఉండటంవల్లనే చనిపోయిన వారిలో పిల్లలు ఎక్కవగా ఉంటున్నారని "ద ఎకనామిస్టు" ఎంతగా వక్రీకరించినా అసలు విషయం దాగదు. ఇజ్రాయిల్ అనుంగు మిత్రదేశం అమెరికా ప్రకారం పాలస్తీనా వాసులను హింసించటం, చంపటం ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ హక్కును కాపాడుకోవటం కొరకే చేస్తోంది. నిజానికి ఇజ్రాయిల్ దురాక్రమణదారు. దురాక్రమణ చేసే దేశానికి స్వీయ రక్షణ హక్కు ఉండదనేది అందరికీ తెలిసిన విషయమే. పాలస్తీనా వాసులు పిల్లల సంఖ్యను పెంచటాన్ని ఆయుధంగా వాడుతున్నందున ఇజ్రాయిల్ తన స్వీయ రక్షణ కొరకు వారిని లక్ష్యంగా చేసుకుని హతమార్చటం సరియైన చర్యేనని "ద ఎకనామిస్టు" ప్రచురించిన వ్యాసం సమర్ధిస్తోంది.

ప్రస్తుతం గాజాలో ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దురాక్రమణలో 10వేల మంది పాలస్తీనీయులు చపోయారు. వీరిలో సగం మంది పిల్లలు. ఇంతటి హేయమైన మానవ హననాన్ని సమర్థిస్తున్న అమెరికా ప్రపంచంలో ఒంటరి అవుతోంది. ఈ మారణ కాండను మానవాళి మరువదు. మన్నించదు.

దివాళా అంచున ఉక్రెయిన్!



ఉక్రెయిన్‌ని రష్యాపై యుద్ధానికి ఎగదోసిన అమెరికా తాను అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని స్థిరంగా ఉంచలేకపోతోంది. ఉక్రెయిన్‌కు అమెరికా అందిస్తున్న నిధుల సరఫరా అడుగంటిందని, దానితో ఉక్రెయిన్ ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని ఉక్రెయిన్‌కు అందిస్తున్న సహాయాన్ని పర్యవేక్షిస్తున్న అమెరికన్ ప్రభుత్వ ఏజన్సీ హెచ్చరించింది. "మాకు ప్రత్యక్ష బడ్జెట్ మద్దతు ఇక ఎంతమాత్రం లేదు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో చివరి నిధుల విడుదల కూడా పూర్తయింది. రానున్న నెలల్లో ఆర్థిక స్థిరత్వాన్ని నిర్వహించటానికిగల ఉక్రెయిన్ సామర్థ్యం బలహీనపడటమే కాకుండా యుద్ధాన్ని కొనసాగించగల శక్తిని కూడా ఉక్రెయిన్ కోల్పోతుంది." అని యుఎస్ ఎయిడ్ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటర్ ఎరిన్ మెకీ సెనేట్ విదేశీ సంబంధాల కమిటీ ముందు వాంగ్మూలం ఇచ్చింది.

అమెరికా ప్రభుత్వ ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్30వ తేదీనాడు ముగిసింది. ఉక్రెయిన్ తన సైనిక, సైనికేతర వ్యయం కోసం అమెరికాపైనే ఆధారపడుతోంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్, ఇజ్రాయిల్ దేశాలకు సంయుక్తంగా అత్యవసర సహాయాన్ని అందించటానికి 106 బిలియన్ డాలర్ల మొత్తాన్ని ప్రతిపాదించాడు. అయితే ఇంతవరకు అమెరికా కాంగ్రెస్ ఉక్రెయిన్ కోసం నిర్దేశించిన సహాయాన్ని ఆమోదించలేదు. అమెరికా తక్షణమే ఉక్రెయిన్ కు సహాయాన్ని అందించకపోతే ఆ దేశం నగదును ముద్రించటం లేక వేతనాలను చెల్లించకపోవటం వంటి చర్యలకు ఉపక్రమించవలసి ఉంటుంది. అదే జరిగితే ఉక్రెయిన్ లో అతి ద్రవ్యోల్బణం వస్తుంది. అది ఆ దేశ యుద్ధ సన్నద్ధతను దెబ్బతీస్తుంది. దానితో యుద్ధంలో రష్యా గెలుపు, ఉక్రెయిన్ ఓటమి ద్వారా అమెరికా ఓటమి కూడా ఖాయం అవుతుంది.

నవచిత్రం



కొత్త సినిమా షూటింగ్ మొదలైంది

బాలకృష్ణ

బాలకృష్ణ, బాబీ కొల్లి కాంబినేషన్‌లో ఓ భారీ యాక్షన్ చిత్రం రూపొందనుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ యాక్షన్ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోంది.

'ఎన్‌బికె 109' (వర్కింగ్ టైటిల్)గా తెరకెక్కనున్న ఈ సినిమా చిత్రీకరణ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు తెలియజేస్తూ మేకర్స్ ఒక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పదునైన గొడ్డలి, ఆంజనేయ స్వామి తాయెత్తు, అలాగే గొడ్డలిపై ఉంచిన కళ్ళద్దాలలో అసురులపై నరసింహ స్వామి ఉగ్రరూపం చూపుతున్న ప్రతిబింబాన్ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. క్రియేటివ్‌గా రూపొందించిన ఈ పోస్టర్ సినిమాపై మరింత క్యూరియాసిటీ పెంచింది. ఇప్పటికే బాలకృష్ణ, బాబీ కాంబినేషన్ కోసం అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా విడుదలైన సృజనాత్మక పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచేసింది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. 'బాలకృష్ణ 49 ఏండ్ల కెరీర్‌లో ఇప్పటికే ఎన్నో బ్లాక్‌బస్టర్లు, బాక్సాఫీస్ లెక్కల్ని తిరగరాసిన రికార్డులు కోకొల్లలు. యాక్షన్ సినిమాలకు, ప్రయోగాత్మక సినిమాలకూ ఆయన కేరాఫ్‌గా మారారు. ఇలాంటి తరుణంలో బాలకృష్ణ, బాబీ కాంబోలో రాబోతున్న సినిమా సైతం ఘన విజయం సాధించే చిత్రమవుతుంది' అని చిత్ర బృందం నమ్మకాన్ని వ్యక్తం చేసింది.



మోహన్‌బాబు, శరత్‌కుమార్

కన్నప్ప కోసం..

మంచు విష్ణు నటిస్తూ నిర్మిస్తున్న కొత్త సినిమా 'కన్నప్ప'. పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్ లాల్, శివ రాజ్ కుమార్ తదితరులు నటిస్తుండటంతో జాతీయ స్థాయిలో దీనిపై అందరిలోనూ మంచి ఆసక్తిని రేకెత్తించింది. తాజాగా ఈ భారీ తారాగణంలోకి శరత్ కుమార్, మోహన్ బాబు కూడా చేరారు. దక్షిణాదిలో శరత్ కుమార్‌కు హీరోగా, నటుడిగా ఉన్న క్రేజ్ అందరికీ తెలిసిందే. హీరోగా, ప్రముఖ పాత్రల్లో ఎంతో విలక్షణంగా నటించి ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్న శరత్ కుమార్ ఇప్పుడు కన్నప్ప చిత్రంలో నటించేందుకు రెడీ అయ్యారు. కొన్ని దశాబ్దాలుగా ఇక మోహన్ బాబు తన అద్భుతమైన నటనతో తెలుగు ప్రేక్షకులపై చెరగని ముద్ర వేశారు. ఈ ఇద్దరూ కన్నప్ప సెట్స్‌లోకి రావడంతో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. శివ భక్తుడైన కన్నప్ప జీవిత చరిత్ర చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుంది. ఆయన భక్తిని, ఆయన భక్తికి ఉన్న శక్తిని తెలియజేసే చిత్రమిది. శ్రీకాళహస్తిలోని గుడిలో ఈ చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. మహాభారతం సీరియల్ దర్శకుడు ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

ఐకాన్ స్టార్ ముఖ్య అతిథిగా..



అల్లు అర్జున్

అజయ్ భూపతి దర్శకత్వం వహించిన తాజా చిత్రం 'మంగళవారం'. పాయల్ రాజ్‌పుత్, 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ జంటగా నటించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి అజయ్ భూపతి ఎ క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ నిర్మిస్తున్నారు. ఈనెల 17న ప్రపంచవ్యాప్తంగా తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.

ఈ నేపథ్యంలో ఈ నెల 11న శనివారం హైదరాబాద్ జె.ఆర్.సి. కన్వెన్షన్ సెంటర్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఆ ఫంక్షన్‌కు అగ్ర కథానాయకుడు అల్లు అర్జున్ ముఖ్య అతిథిగా రానున్నారు. అల్లు ఆర్మీ, అభిమానుల సమక్షంలో ఈ వేడుక జరగనుంది. 'మంగళవారం' ట్రైలర్ ఇప్పటికే విడుదలైంది. సినిమాలో మూడు పాటలను కూడా విడుదల చేశారు. వాటికి మంచి స్పందన లభిస్తోంది. 'ఆర్‌ఎక్స్ 100' తరహాలో మరోసారి డిఫరెంట్ కంటెంట్ అండ్ కమర్షియల్ బేస్డ్ సినిమాతో అజయ్ భూపతి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారనే నమ్మకం ప్రేక్షకులలో కలిగించింది. సినిమాపై బజ్ క్రియేట్ అయ్యింది.

జీవ పిండం.. బ్రహ్మాండం

శ్రీకాంత్ శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటిస్తున్న చిత్రం 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటోంది. గురువారం దర్శకుడు అనిల్ రావిపూడి చేతుల మీదుగా ఈ సినిమాలోని 'జీవ పిండం..' గీతం విడుదలైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పిండం చిత్ర టీజర్ చూశాను, అద్భుతంగా ఉంది. సాంగ్ కూడా చాలా బాగుంది. పాటలోనే కథ ప్రయాణం ఎలా ఉండ బోతుందో చెప్పారు. ఎంతో ఆసక్తికరంగా అనిపించింది.



సాయికిరణ్ దైదా, అనిల్ రావిపూడి, యశ్వంత్ దగ్గుమాటి

ది స్కేరియస్ట్ ఫిల్మ్ అనే క్యాప్షన్‌కి తగ్గట్టుగానే ఉంది. మంచి ఆర్టిస్ట్‌లు, మంచి టెక్నీషియన్స్ కలిసి పని చేసిన చిత్రమిది' అని తెలిపారు.

కృష్ణ సౌరభ్ సూరంపల్లి స్వరపరిచిన అద్భుతమైన సంగీతంతో మనల్ని పిండం ప్రపంచంలోకి తీసుకెళ్ళారు. కవి సిద్ధార్థ సాహిత్యం అందించిన ఈ గీతాన్ని అనురాగ్ కులకర్ణి ఆలపించారు. కంప్లీట్ హర్రర్ చిత్రమిది. ఇంతటి భయానక హర్రర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని చిత్ర బృందం చెబుతోంది. ఈ చిత్ర కథ ప్రస్తుతం అలాగే 1990, 1930లలో.. ఇలా మూడు కాల క్రమాలలో జరిగేదిగా కనిపిస్తుంది. స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి హైలైట్‌గా నిలవ నుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.



పాటల రికార్డింగ్‌తో త్రిష ప్రారంభం



'త్రిష' చిత్ర బృందం

పాటల రికార్డింగ్‌తో దర్శకుడు ఆర్.కె గాంధీ తెరకెక్కిస్తున్న 'త్రిష' ప్రారంభమైంది. 'సంభవామి యుగే యుగే' అనేది దీనికి ఉపశీర్షిక. హీరో సుమన్ ప్రధానపాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని స్నేహాలయం క్రియేషన్స్- బి.ఆర్ మూవీస్ పతకాలపై రవీంద్ర బూసం - ఈశ్వర్ నాగనాథ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. దీనికి సమర్పణ కిరణ్ కుమార్ గుడిపల్లి. హనుమంత రాయప్ప లైన్ ప్రొడ్యూసర్. ఎం.ఎల్.రాజా సంగీతంతోపాటు సాహిత్యం సైతం సమకూర్చుతున్నారు. ఈ చిత్రం కోసం సాయి చరణ్ ఆలపించిన గీతాన్ని అభేరి స్టుడియోలో బుధవారం రికార్డ్ చేశారు.

ఈ నెల 14 నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించుకోనున్న ఈ సినిమా కర్ణాటకలోనూ కొన్ని కీలక సన్నివేశాలు చిత్రీకరణ జరుపుకోనుంది. ఒక దివ్యాంశ సంభూతుడు దుష్టశక్తులను, దుష్టపన్నాగాలను ఎలా అరికట్టాడు అనే కథాంశంతో తెరకెక్కుతన్న ఈ చిత్రంలో కాలకేయ ప్రభాకర్, సురేష్ సూర్య, ఖుషీ గౌడ్, యుపీన, కృష్ణేంద్ర, ధీరజ్ అప్పాజీ, ఆనంద్ మట్ట ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఆద్యంతం ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసేలా ఈ సినిమా ఉంటుందని దర్శకుడు ఆర్.కె.గాంధీ చెప్పారు.

మారో తీన్‌మార్ ఆటలు





ప్రపంచకప్‌లో నేడు
దక్షిణాఫ్రికా x అఫ్గనిస్థాన్
వేదిక : అహ్మదాబాద్
సమయం : మ. 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

భారత్ X కివీస్!

ఆసీస్‌తో సఫారీ ఢీ
సెమీస్ బెర్త్‌లు ఖరారు

2023 ఐసీసీ ప్రపంచకప్ సెమీఫైనల్ బెర్త్‌లు ఖరారయ్యాయి. 8 మ్యాచుల్లో 8 విజయాలు సాధించిన టీమ్ ఇండియా అగ్రస్థానం పదిలం చేసుకోగా.. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలు వరుసగా 2, 3 స్థానాల్లో నిలిచాయి. న్యూజిలాండ్ ఐదో విజయంతో నాల్గో సెమీస్ బెర్త్ సొంతం చేసుకుంది. దీంతో నవంబర్ 15న ముంబయి వాంఖడె స్టేడియంలో తొలి సెమీఫైనల్లో ఆతిథ్య భారత్‌తో న్యూజిలాండ్ తలపడనుంది. అక్టోబర్ 16న కోల్‌కత ఈడెన్‌గార్డెన్స్‌లో రెండో సెమీఫైనల్లో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా ఢీకొట్టనున్నాయి. గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడనున్న పాకిస్థాన్, అఫ్గనిస్థాన్‌కు సాంకేతికంగా సెమీస్ అవకాశాలు ఉన్నాయి. అయితే, ఇంగ్లాండ్‌పై పాక్ 300 పైచిలుకు పరుగుల తేడాతో నెగ్గాలి. లేదంటే, తొలుత ఇంగ్లాండ్ 150 పరుగులు చేస్తే.. లక్ష్యాన్ని పాక్ 3.4 ఓవర్లలోనే ఛేదించాలి. న్యూజిలాండ్ సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుందనే చెప్పాలి.

నాయకుడు దారి చూపగా..!

- కొత్త పాత్రలో మెప్పిస్తున్న రోహిత్ శర్మ
- పవర్‌ప్లేలో హిట్‌మ్యాన్ ధనాధన్ షో

ప్రపంచ క్రికెట్‌లో దశాబ్ద కాలంగా అటు రెడ్ బాల్ ఫార్మాట్‌లో, ఇటు వైట్‌బాల్ ఫార్మాట్‌లో అగ్రజట్టుగా వెలుగొందుతున్న జట్లలో టీమ్ ఇండియా ఒకటి. 2015, 2019 ప్రపంచకప్ సెమీఫైనల్ సహా 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు చేరిన భారత్ పరుగుల వేటలో సంప్రదాయ పద్ధతులను వీడటం లేదనే విమర్శ ఎక్కువగా వినిపించేది. 2023 ప్రపంచకప్ వేటలో ఆ విమర్శకు జవాబు ఇచ్చిన రోహిత్ శర్మ.. జట్టు నుంచి ఏ తరహా ప్రదర్శన ఆశిస్తున్నాడో స్వీయ ఆట నుంచి చూపిస్తున్నాడు.

నవతెలంగాణ క్రీడావిభాగం

టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ 2023 ప్రపంచకప్‌లో తన జట్టును సరికొత్త పంథాలో నడిపిస్తున్నాడు. కొత్త బంతిపై పవర్‌ప్లేలో పరుగుల వేట ముమ్మరం చేసిన రోహిత్ శర్మ.. ఫీల్డింగ్ పరిమితులు ఉన్న తొలి పది ఓవర్లలో దంచికొట్టిన బ్యాటర్లలో ముందున్నాడు. వన్డే క్రికెట్‌లో 200 ప్లస్, అత్యధిక వ్యక్తిగత స్కోరుకు చిరునామా రోహిత్ శర్మ. రోహిత్ శర్మ కెరీర్ అంతా.. ఆరంభంలో నెమ్మదిగానే ఆడాడు. ఓ ఎండ్‌లో శిఖర్ ధావన్ దూకుడుగా ఆడితే, రోహిత్ మాత్రం సావధానంగా ఇన్నింగ్స్‌కు వేగం తీసుకొచ్చేవాడు. కానీ 2023 వరల్డ్‌కప్‌లో కథ మారింది. పవర్‌ప్లేలో ప్రత్యర్థి బౌలర్లపై దండయాత్ర చేసే బాధ్యత స్వయంగా నాయకుడే తీసుకున్నాడు. యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఆ బాధ్యత ఇవ్వకుండా తనే దంచికొడుతున్నాడు. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా ఎంతో రిస్క్ తీసుకున్న రోహిత్ శర్మ ఆ ఫలాలను ఇప్పుడు ఆస్వాదిస్తున్నాడు. రోహిత్ నయా శైలిలో జట్టుతో పాటు అతడూ అజేయ పథంలోనే నడుస్తున్నాడు.

కంఫర్ట్ జోన్ వీడి..

చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ ద్వయం జట్టు ప్రణాళికల్లో పెద్దగా మార్పులు చేయలేదు. కానీ ఆటగాళ్ల కంఫర్ట్ జోన్ వీడి ఆడేందుకు అవకాశాలు కల్పించారు. దీంతో ప్రస్తుత టీమ్ ఇండియా వికెట్‌కు పెద్దగా విలువ ఇవ్వటం లేదు. పరుగుల వేటపైనే గురి పెడుతోంది. సహచర క్రికెటర్లు కంఫర్ట్ జోన్ వీడి ఆడాలంటే.. తొలుత కెప్టెన్‌గా తనే ఆ పని చేయాలని రోహిత్ శర్మ నిశ్చయించుకున్నాడు. అందులో భాగంగానే పవర్‌ప్లేలో పవర్‌ఫుల్ ప్రదర్శన చేస్తున్నాడు. పవర్‌ప్లేలో ఏకంగా 30 శాతం బంతులను రోహిత్ శర్మ బౌండరీలుగా మలచాలని చూస్తున్నాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిశ్ హెడ్ ఒక్కడే ఈ అంశంలో రోహిత్ కంటే ముందున్నాడు. కానీ 77 శాతం షాట్ నియంత్రణ, సక్సెస్ రేట్‌తో రోహిత్ శర్మ ముందంజలో కొనసాగుతున్నాడు. ప్రపంచకప్ గ్రూప్ దశ మ్యాచుల్లో ఆస్ట్రేలియా మాత్రమే పవర్‌ప్లేలో భారత్ కంటే ఎక్కువ పరుగులు చేసింది.



ఆసీస్ తరఫున ఇద్దరు ఓపెనర్లు డెవిడ్ వార్నర్, ట్రావిశ్ హెడ్ ఎదురుదాడి చేస్తుండగా.. భారత్ నుంచి రోహిత్ శర్మ ఒక్కడే ఆ పని చేస్తున్నాడు.

కోహ్లిపై నమ్మకమే!!

రోహిత్ శర్మ ఎదురుదాడి వెనుక మరో రెండు బలమైన కారణాలు ఉన్నాయి. ఇన్నింగ్స్ తొలి ఐదు



ఓవర్లలో రోహిత్ ఆచితూచి ఆడుతున్నాడు. పిచ్ నుంచి పేసర్లకు స్వింగ్ లభిస్తుందా? లేదా అని పరిశీలిస్తున్నాడు. స్వింగ్ లేదని నిర్ధారణకు వచ్చాక అతడు ఆగటం లేదు. భీకర పేసర్లతో కూడిన సఫారీ బౌలర్లు పవర్‌ప్లేలో బంతి వేసేందుకు ఎంతగా తడబడ్డారో చూశాం. అందుకు కారణం, రోహిత్ శర్మ వీరోచిత హిట్టింగే. ఆరంభంలోనే భీకర పేసర్లపై ఎడాపెడా బౌండరీలు బాదుతున్న రోహిత్.. బౌలర్ల ఆత్మ స్థైర్యం దెబ్బతీస్తున్నాడు. పవర్‌ప్లేలో వేగంగా పరుగులు రావటంతో మిడిల్ ఓవర్లలో బ్యాటర్లపై పెద్దగా ఒత్తిడి ఉండటం లేదు. ఇదే సమయంలో, క్లిష్ట పరిస్థితుల్లో విరాట్ కోహ్లి ఉన్నాడనే నమ్మకం సైతం రోహిత్ శర్మను ఎదురుదాడికి ఉసిగొల్పుతుంది. ఆరంభంలో రోహిత్ శర్మ దూకుడుగా ఆడే బాధ్యత తీసుకోగా.. ఇన్నింగ్స్ ఆఖరు వరకు క్రీజులో నిలిచి భారీ స్కోరు సాధించే బాధ్యత కోహ్లి తీసుకుంటున్నాడు. దీంతో ఆరంభంలోనే వికెట్ పడితే ఎలా? అనే ఆందోళన డ్రెస్సింగ్‌రూమ్‌లో పెద్దగా కనిపించటం లేదు. విరాట్ కోహ్లి సక్సెస్ సైతం రోహిత్ శర్మ భయమెరుగని బ్యాటింగ్‌కు ఓ కారణం.

నాయకుడి నిర్ణయమే

రోహిత్ శర్మ పవర్‌ప్లేలో నయా రూపం, కొత్త బంతిపై భయమెరుగని ఎదురుదాడి వెనుక డ్రెస్సింగ్‌రూమ్ ప్రణాళికల గురించి బ్యాటింగ్ కోచ్ విక్రమ్ రాథోర్‌ను అడుగగా.. పవర్‌ప్లేలో పరుగుల వేట ఫార్ములా పూర్తిగా నాయకుడి నిర్ణయమే అని చెప్పాడు. 'ప్రపంచకప్‌లో ఆటగాళ్లకు వ్యక్తిగతంగా ఎటువంటి ప్రణాళికలు నిర్దేశించలేదు. క్రీజులో ఉన్నంతసేపు వీలైనన్ని పరుగులు చేయటమే మా ఫార్ములా. పిచ్ బాగుంటే, ఎదురుదాడికి వెళ్లటమే. అది పూర్తిగా రోహిత్ శర్మ నిర్ణయం. జట్టు సారథిగా మాటలతో కాకుండా యాక్షన్‌తో మెప్పిస్తున్నాడు. జట్టు నుంచి తను ఏం ఆశిస్తున్నాడో.. తను అది ఆచరించి చూపిస్తున్నాడు. గొప్ప బ్యాటర్ల, కెప్టెన్ల లక్షణం ఇదే' అని విక్రమ్ తెలిపారు.

సెమీస్‌కు చేరినట్టే!

- శ్రీలంకపై కివీస్ ఘన విజయం
- శ్రీలంక 171/10, కివీస్ 172/5
- ఐసీసీ 2023 ప్రపంచకప్

ఐసీసీ 2023 ప్రపంచకప్ నాల్గో సెమీఫైనల్ బెర్త్ న్యూజిలాండ్ సొంతమైంది. గ్రూప్ దశలో వరుసగా నాలుగు పరాజయాలు చవిచూసిన కేన్‌సేన.. చిన్నస్వామిలో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో విజయం సాధించి మళ్లీ గెలుపు బాట పట్టింది. 172 పరుగుల లక్ష్యాన్ని 23.2 ఓవర్లలోనే ఊదేసిన న్యూజిలాండ్ ఐదో విజయం నమోదు చేసి సెమీస్ బెర్త్ లాంఛనం చేసుకుంది. పాకిస్థాన్, అఫ్గనిస్థాన్‌కు సైతం టెక్నికల్‌గా అవకాశాలు ఉన్నప్పటికీ.. ఆ రెండు ఇప్పటివరకు క్రికెట్ చూడని అద్భుతం చేస్తేనే కివీస్‌ను దాటి సెమీస్‌కు చేరగలవు.

నవతెలంగాణ-బెంగళూర్

న్యూజిలాండ్ ఎట్టకేలకు మళ్లీ ఓ విజయం సాధించింది. వరుసగా నాలుగు విజయాలతో ప్రపంచకప్ వేటను ఘనంగా మొదలుపెట్టిన న్యూజిలాండ్.. ధర్మశాలలో టీమ్ ఇండియా చేతిలో ఓడి లయ కోల్పోయింది. ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓటమి చవిచూసింది. తాజాగా ప్రపంచకప్ గ్రూప్ దశ చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై 5 వికెట్ల తేడాతో గెలుపొంది ఓటములకు చెక్ పెట్టడమే కాకుండా సెమీఫైనల్ బెర్త్ సైతం దాదాపు సొంతం చేసుకుంది. 172 పరుగుల ఛేదనలో ఓపెనర్లు డెవాన్ కాన్వే (45, 42 బంతుల్లో 9 ఫోర్లు), రచిన్ రవీంద్ర (42, 34 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సులు), డార్లీ మిచెల్ (43, 31 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) కదం తొక్కారు. 23.2 ఓవర్లలోనే లాంఛనం ముగించిన న్యూజిలాండ్ కీలక నెట్ రన్‌రేట్‌ను అమాంతం మెరుగుపర్చుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక 46.4 ఓవర్లలో 171 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ కుశాల్ పెరీరా (51, 28 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), టెయిలెండర్ మహీశ్ తీక్షణ (38 నాటౌట్, 91 బంతుల్లో 3 ఫోర్లు) లంకేయులకు గౌరవప్రద స్కోరు అందించారు. కివీస్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ (3/37) మూడు వికెట్ల ప్రదర్శనతో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు.

దంచికొట్టారు

లక్ష్యం 172 పరుగులు. పెద్ద విషయం కాదు. కానీ వర్షం సూచనలు ఉన్నాయి. అసలే అదృష్టం ఏమాత్రం కలిసిరాని జట్టు. దీంతో న్యూజిలాండ్ ఏమాత్రం రిస్క్ తీసుకోలేదు. చిన్న టార్గెట్‌ను సైతం గట్టిగానే కొట్టారు. ఓపెనర్లు డెవాన్ కాన్వే (45), రచిన్ రవీంద్ర (42) తొలి వికెట్‌కు 86 పరుగులు జోడించి గెలుపు ఖాయం చేశారు. మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో మెరిసిన రచిన్ రవీంద్ర ఐసీసీ ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన అండర్-25 బ్యాటర్‌గా సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. 1996 ప్రపంచకప్‌లో



సచిన్ 523 పరుగులు చేయగా.. రచిన్ ఈ టోర్నీలో 565 పరుగులు సాధించాడు. ప్రమాదకర ఓపెనర్లు వెన్వెంటనే నిష్క్రమించినా.. డార్లీ మిచెల్ (43) తర్వాత కథ చూసుకున్నాడు. కేన్ విలియమ్సన్ (14), మార్క్ చాప్‌మన్ (7) త్వరగా అవుటైనా.. కివీస్ ఎటువంటి ఒత్తిడికి గురి కాలేదు. వేగంగా ఆడిన మిచెల్ శ్రీలంక ఆశలను ఆవిరి చేశాడు. మధుశంక ఓవర్లో వరుస బౌండరీలు బాదిన గ్లెన్ ఫిలిప్స్ లాంఛనం ముగించాడు. శ్రీలంక బౌలర్లలో ఎంజెలో మాథ్యూస్ 2 వికెట్లు పడగొట్టాడు.

లంక విలవిల

తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక.. కివీస్ బౌలర్ల ధాటికి విలవిల్లాడింది. 70 పరుగులకే ఐదు వికెట్లు చేజార్చుకున్న లంకేయులు.. 171 పరుగులు చేస్తుందని ఎవరూ ఊహించలేదు. ట్రెంట్ బౌల్ట్ మూడు వికెట్లతో విజృంభించగా.. లాకీ ఫెర్గుసన్, మిచెల్ శాంట్నర్, రచిన్ రవీంద్రలు రెండేసి వికెట్లతో మెరిశారు. ఓపెనర్ కుశాల్ పెరీరా (51) టాప్ ఆర్డర్‌లో ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు. అర్ధ సెంచరీతో ఓ ఎండ్‌లో నిలబడ్డాడు. 128 పరుగులకే 9 వికెట్లు కోల్పోయినా.. మహీశ్ తీక్షణ (38 నాటౌట్) తెగువతో శ్రీలంక 171 పరుగులు చేసింది. నిశాంక (2), మెండిస్ (6), సమరవిక్రమ (1), అసలంక (8), కరుణరత్నె (6) విఫలమయ్యారు. గ్రూప్ దశలో 9 మ్యాచుల్లో ఏడింట ఓడిన శ్రీలంక ఐసీసీ 2025 చాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించలేదు!.

స్కోరు వివరాలు

శ్రీలంక ఇన్నింగ్స్ : నిశాంక (సి) లేథమ్ (బి) సౌథీ 2, పెరీరా (సి) శాంట్నర్ (బి) ఫెర్గుసన్ 51, మెండిస్ (సి) రవీంద్ర (బి) బౌల్ట్ 6, సమరవిక్రమ (సి) మిచెల్ (బి) బౌల్ట్ 1, అసలంక (ఎల్బీ) బౌల్ట్ 8, మాథ్యూస్ (సి) మిచెల్ (బి) శాంట్నర్ 16, ధనంజయ (సి) మిచెల్ (బి) శాంట్నర్ 19, కరుణరత్నె (సి) లేథమ్ (బి) ఫెర్గుసన్ 6, తీక్షణ నాటౌట్ 38, చమీర (సి) బౌల్ట్ (బి) రవీంద్ర 1, మధుశంక (సి)



లేథమ్ (బి) రవీంద్ర 19, ఎక్స్‌ట్రాలు : 4, **మొత్తం: (46.4 ఓవర్లలో ఆలౌట్) 171.**

వికెట్ల పతనం : 1-3, 2-30, 3-32, 4-70, 5-70, 6-104, 7-105, 8-113, 9-128, 10-171.

బౌలింగ్ : ట్రెంట్ బౌల్ట్ 10-3-37-3, టిమ్ సౌథీ 8-0-52-1, లాకీ ఫెర్గుసన్ 10-2-35-2, మిచెల్ శాంట్నర్ 10-2-22-2, రచిన్ రవీంద్ర 7.4-0-21-2, గ్లెన్ ఫిలిప్స్ 1-0-3-0.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : కాన్వే (సి) డిసిల్వ (బి) చమీర 45, రవీంద్ర (సి) డిసిల్వ (బి) తీక్షణ 42, విలియమ్సన్ (బి) మాథ్యూస్ 14, డార్లీ మిచెల్ (సి) అసలంక (బి) మాథ్యూస్ 43, చాప్‌మాన్ రనౌట్ 7, గ్లెన్ ఫిలిప్స్ నాటౌట్ 17, టామ్ లేథమ్ నాటౌట్ 2, ఎక్స్‌ట్రాలు : 2, **మొత్తం : (23.2 ఓవర్లలో 5 వికెట్లకు) 172.**

వికెట్ల పతనం : 1-86, 2-88, 3-130, 4-145, 5-162.

బౌలింగ్ : దిల్షాన్ మధుశంక 6.2-0-58-0, మహీశ్ తీక్షణ 7-0-43-1, ధనంజయ డిసిల్వ 2-0-22-0, దుష్మంత చమీర 4-1-20-1, ఎంజెలో మాథ్యూస్ 4-0-29-2.



క్రమం తప్పితే..?

జీవన శైలి మార్పులు మహిళలు, యువతుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. హార్మోన్ల అసమతుల్యత, అధిక బరువు, తక్కువ బరువు, జంక్ ఫుడ్, వ్యాయామం లేకపోవడం, పని ఒత్తిడి, నిద్ర లేకపోవడం, మానసిక సమస్యల కారణంగా మహిళల్లో రుతుచక్రం క్రమం తప్పుతుంది. ఈ ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఇతర శారీరక, మానసిక సమస్యలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయి. రుతుచక్రం క్రమం తప్పితే బరువు పెరగడం, ముఖంపై అవాంఛిత రోమాలు, మూడ్ స్వింగ్స్, కడుపు ఉబ్బరం వంటి అనారోగ్య సమస్యలకు దారి తీస్తాయి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, ఆరోగ్యకరమైన బరువు, పోషహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం... వంటి అలవాట్ల ద్వారా పిరియడ్స్ రెగ్యులర్‌గా వస్తాయి. వీటితో పాటు కొన్ని ఆహార పదార్థాలు రుతుక్రమ సమతుల్యతను ప్రేరేపిస్తాయి. అవేంటంటే..

విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు : విటమిన్-సి అధికంగా ఉండే ఆహార పదార్థాలు రుతుక్రమం క్రమం తప్పకుండా కాపాడతాయి. బొప్పాయిలో ఉండే కెరోటిన్‌కు ఈస్ట్రోజెన్ హార్మోన్‌ను ప్రేరేపించగల సామర్థ్యం ఉంటుంది. ఇది పీరియడ్స్ ముందే వచ్చేలా చేయగలదు. సి విటమిన్ అధికంగా ఉండే మరో పండు పైనాపిల్. దీనికి కడుపులో మంటను నిరోధించగలిగే శక్తి ఉంటుంది. తద్వారా ఇది పీరియడ్స్ రెగ్యులర్‌గా వచ్చేలా చేయగలదు. నారింజ, నిమ్మ, కివి, మామిడి పండ్ల నుంచి కూడా విటమిన్ సి అధికంగా అందుతుంది. సీజన్‌ను బట్టి ఇలాంటి పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య దరిచేరదు.

అల్లం : రుతుక్రమం అదుపు తప్పకుండా కాపాడే దివ్య ఔషధం అల్లం. ఆహారంలో అల్లంను క్రమం తప్పకుండా తీసుకుంటే ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్య ఎదురుకాదు. ఇప్పటికే సమస్య ఎదుర్కొంటున్న మహిళలు ఒక చెంచా తేనె, తురిమిన అల్లం మిశ్రమాన్ని రోజూ తీసుకోవాలి. దీనితో కొద్ది రోజుల్లోనే మంచి ఫలితం కనిపిస్తుంది. అల్లంను నేరుగా తీసుకోవడానికి ఇష్టపడనివారు వంటల్లో దాన్ని వాడుకోవచ్చు.

పసుపు : గర్భాశయం లోపలి భాగం, కటి ప్రాంతంలో రక్త ప్రసరణను పసుపు ఉత్తేజపరుస్తుంది. పసుపులో ఉండే యాంటిస్పాస్మోడిక్ గుణాలు శరీరంపై అత్యుత్తమ ప్రభావం చూపుతాయి. ఇది గర్భాశయాన్ని విస్తరిస్తూ, పీరియడ్స్ రెగ్యులర్‌గా వచ్చేలా ప్రేరేపిస్తుంది. రుతుక్రమానికి సంబంధించిన అవకతవకలను నిరోధించడానికి పసుపు పాలను క్రమం తప్పకుండా తీసుకోవాలి.

బెల్లం : బెల్లంలో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉంటాయి. బెల్లంలో అల్లం, నువ్వులు, పసుపు వంటివి కలిపి ఒక మిశ్రమంలా తయారు చేసుకోవాలి. దీన్ని వేడి నీటిలో కలిపి టీ లాగా తాగొచ్చు. దీన్ని క్రమం తప్పకుండా తాగడం వల్ల రుతుక్రమానికి సంబంధించిన అన్ని రకాల అనారోగ్యాలు నయమవుతాయి. పీరియడ్స్ ముందే వచ్చేలా చేయగలిగే శక్తి ఈ పదార్థాలకు ఉంది.

బీట్‌రూట్ : బీట్‌రూట్‌లో ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ వంటి సూక్ష్మ పోషకాలు ఉంటాయి. శరీరం నీటిని సంగ్రహించే శక్తిని బీట్రూట్ మెరుగుపరుస్తుంది. ఇవన్నీ పీరియడ్స్ క్రమం తప్పకుండా కాపాడతాయి. ఆ సమయంలో వచ్చే కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం వంటి అసౌకర్యాలను బీట్రూట్ తగ్గించగలదు. ఇతర దుంపలతో పోలిస్తే ఇది మెరుగైన పోషక వనరు. అందుకే బీట్‌రూట్‌ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. పచ్చి దుంపలను తినడానికి ఇష్టపడనివారు రసం తీసి తాగవచ్చు.

ఇర్రెగ్యులర్ పీరియడ్స్ సమస్యతో బాధపడే వారు ఈ సూపర్‌ఫుడ్‌లను తీసుకోవడం వల్ల మంచి ఫలితం కనిపిస్తుంది. కానీ సమస్య అధికంగా ఉన్నవారు గైనకాలజిస్ట్ సలహా తీసుకోవడమే ఉత్తమమైన మార్గం.

ఇట్ల చేద్దాం



కోకోనట్ ఆయిల్‌తో చేసే వంటకాలు తినడం వల్ల కొవ్వు కరిగి అధిక బరువు కోల్పోతారని అధ్యయనాలు చెబుతున్నాయి. రోజూ రెండు టేబుల్ స్పూన్స్ కోకోనట్ ఆయిల్ ఆహారంలో భాగంగా తీసుకుంటే పొట్ట భాగంలో పేరుకుపోయిన కొవ్వు కరిగే అవకాశం ఉందట.



ప్రసూతి సెలవులకు అర్హులే

పెండ్లి, పిల్లలు మహిళల కెరీర్ విషయంలో కొన్ని ఆటంకాలు సృష్టిస్తాయి. వాటిని కూడా దాటుకొని అన్ని రంగాల్లో రాణిస్తున్న తల్లులు ఎందరో ఉన్నారు. విజయ పథంలో దూసుకుపోతున్నవారు మన ముందు ఎందరో ఉన్నారు. అయితే ఆర్మీ , వైమానిక, సైనిక దళాల్లో మహిళల చేరికే తక్కువ. ఇక పిల్లలు పుట్టిన తర్వాత ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆ రంగంలోకి వెళ్ళడానికి మహిళలు అంతగా ఆసక్తి చూపరు. అయితే ఇటీవలె ఆ రంగంలో ప్రసూతి సెలవులు, పిల్లల పెంపకానికి సంబంధించి కేంద్ర మంత్రిత్వ శాఖ ఒక గొప్ప నిర్ణయం తీసుకుంది.



మహిళా సైనికులు, నావికులు, వైమానిక యోధులకు ప్రసూతి, పిల్లల సంరక్షణ, పిల్లల దత్తత సెలవులకు అర్హులు అని భారత రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ నిర్ణయం సాయుధ దళాల్లో మహిళల చేరికను సృష్టించడంలో మరింతగా మార్గం సుమగం చేసింది. మహిళలందరికీ వారి ర్యాంక్‌లతో సంబంధం లేకుండా సమానమైన చికిత్స, మద్దతు లభిస్తుందని నిర్ధారిస్తుంది.

సమతుల్యతను సాధించేలా

సాయుధ దళాలలో మహిళలను కలుపుకొని పోవాలని కేంద్ర మంత్రిత్వ శాఖ గట్టి నిర్ణయం తీసుకుంది. మహిళలందరికీ ప్రసూతి ప్రయోజనాలను విస్తరించడం ద్వారా, సైన్యంలోని మహిళలు తరచుగా ఎదుర్కొనే కుటుంబ, సామాజిక బాధ్యతలను సాయుధ దళాలు అంగీకరిస్తున్నాయి. ఈ చొరవ సాయుధ దళాలలో మహిళల పని పరిస్థితులను మరింతగా పెంచుతుందని, వారి వృత్తిపరమైన కట్టుబాట్లు, కుటుంబ జీవితం మధ్య మరింత ప్రభావవంతంగా సమతుల్యతను సాధించేలా చేస్తుంది.



మహిళలను స్వాగతించారు

సాయుధ దళాలు ఇటీవలు వారి అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ మోడల్‌ను ప్రారంభించాయి. మొదటిసారిగా ఆఫీసర్ ర్యాంక్ (PBOR) కేడర్ కంటే తక్కువ సిబ్బందిలోకి మహిళలను స్వాగతించారు. అగ్నివీర్స్ అని పిలవబడే ఈ పథకం కింద క్షుణ్ణంగా స్క్రీనింగ్ చేసిన తర్వాత, వారిలో 25శాతం మందిని అదనంగా 15 ఏండ్ల పాటు రెగ్యులర్ సర్వీస్‌లో కొనసాగించాలనే నిబంధనతో నాలుగేండ్ల పాటు మహిళలను రిక్రూట్ చేస్తున్నారు. ముఖ్యంగా భారతీయ నావికాదళం ఇప్పటికే అగ్నిపథ్ పథకం కింద మహిళలను నియమించే ప్రక్రియను ప్రారంభించింది. వైమానిక దళం, సైన్యం రెండూ కూడా దీనిని అనుసరించడానికి సిద్ధంగా ఉన్నాయి. మహిళా అగ్నివీర్‌ల పరిచయం మహిళా సిబ్బంది ధైర్యం, అంకితభావం, దేశభక్తితో సాయుధ దళాలను పటిష్టం చేస్తుందని, దేశ భూమి, సముద్రం, వాయు సరిహద్దులను అచంచలమైన నిబద్ధతతో రక్షించడానికి వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.

అడ్డంకులను అధిగమించి

రక్షణ మంత్రిత్వ శాఖ తీసుకున్న ఈ నిర్ణయం సాయుధ దళాలలో మహిళలు సాధించిన అద్భుతమైన పురోగతిని నొక్కి చెబుతుంది. మహిళలు అడ్డంకులను అధిగమించి వివిధ రంగాలలో రాణిస్తున్నారు. సియాచిన్ వంటి సవాళ్లతో కూడిన భూభాగాలలో కార్యాచరణ విస్తరణ నుండి యుద్ధనౌకలలో సేవ చేయడం, ఆకాశానికి నాయకత్వం వహించడం వరకు భారతీయ మహిళలు సాయుధ దళాలలో గణనీయమైన పురోగతిని సాధిస్తున్నారు. అంతేకాకుండా పర్మినెంట్ కమిషన్, షార్ట్ సర్వీస్ కమీషన్ ఆఫీసర్లతో సహా మహిళా అధికారులకు శిశు సంరక్షణ సెలవులను అందించడం, సాయుధ దళాలలోని మహిళలకు వారి వృత్తిపరమైన, వ్యక్తిగత ప్రయాణాలలో మద్దతు ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతోంది.

కామారెడ్డికి కాళేశ్వరం నీళ్లు తెస్తా..

(మొదటిపేజీ తరువాయి)

ఎంఆర్ఓ, ఆర్ఐ, వీఆర్ఓల చేతుల్లోకి వెళ్లిపోతుందన్నారు. 33 వేల కోట్ల చేపలను మన దేశం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. దీని ద్వారా రాష్ట్రంలోని మత్స్యకారులు ఉపాధిని పొందుతున్నారని గుర్తు చేశారు. కేసీఆర్ జీవించి ఉన్నంతకాలం తాను తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు కొనసాగుతాయని స్పష్టంచేశారు. తనను గంప గోవర్ధన్ చాలాసార్లు కామారెడ్డి నుంచి పోటీ చేయాలని కోరారని, తన హయాంలో అభివృద్ధి చేస్తున్నానని, ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా కామారెడ్డికి వస్తే కామారెడ్డి మరింత అభివృద్ధి చెందుతుందని అనడంతో తాను ఇక్కడి నుంచి పోటీ చేస్తున్నానని తెలిపారు. మా అమ్మ పుట్టిన ఊరు కామారెడ్డి నియోజకవర్గంలోని బీబీపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామం అని, గతంలో దాన్ని గోసానిపల్లి అని పిలిచేవారని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. సభలో ఎంపీ కే. కేశవరావు, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే గంప గోవర్ధన్, ఎంపీ బీబీ పాటిల్, హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ముదిరాజుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, కామారెడ్డి జిల్లా పరిషత్ చైర్మెన్ దఫేదర్ శోభ రాజు, వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ తిరుమలరెడ్డి, ఐసీడీసీఎంఎస్ వైస్ చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, బీబీపేట్ వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాగా పని చేయాలి.. భారీ మెజార్టీ తీసుకురావాలి

(మొదటిపేజీ తరువాయి)

ఆర్డీఓ కార్యాలయం వరకు కారులో వెళ్లారు. అక్కడ నామినేషన్ పూర్తిచేసుకుని తిరిగి శివాలయ గ్రౌండ్‌కి చేరుకొని.. ప్రచార రథం మీద నిలబడి కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేస్తూ ఉత్సాహపర్చారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. ఈ 20 రోజులు కష్టపడితే ఫలితం వస్తుందన్నారు. కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. తొమ్మిదేండ్లుగా గజ్వేల్ నియోజకవర్గంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇంకా మరింత అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. బూత్‌స్థాయిలో కార్యకర్తలు పటిష్టంగా ఉండి ప్రతి 100 ఓట్లుకు ఒక ప్రతినిధి, ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించాలని సూచించారు. నామినేషన్ సందర్భంగా సీఎం వెంట.. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మెన్ ఒంటేరు ప్రతాపరెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ చైర్మెన్ హేమలత శేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్మెన్లు రాజమౌళి, రాఘవేంద్ర గౌడ్, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మెన్ జాకీర్, జిల్లా సహకార బ్యాంక్ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు దేవి రవీందర్, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మణికొండ లక్ష్మి కాంతారావు, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి, ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పిటిసి మల్లేశం తదితరులు ఉన్నారు.

డిసెంబర్ 4 నుంచి పార్లమెంట్ సమావేశాలు

న్యూఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 4 నుంచి ప్రారంభంకానున్నాయి. 4 నుంచి 22 వరకు ఈ సమావేశాలు నిర్వహించనున్నట్టు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి గురువారం వెల్లడించారు. పార్లమెంట్ వ్యవహారాలు, ఇతర అంశాలపై అమృత్‌కాల్‌లో ముందుకుసాగనున్నట్టు తెలిపారు. కాగా ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను మారుస్తూ ప్రతిపాదించిన బిల్లులపై సమావేశాల్లో చర్చ జరుగవచ్చునని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇటీవలే ఈ మూడు నివేదికలను హెూం శాఖ స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. ఎన్నికల కమిషనర్ల బిల్లు కూడా ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నది. అలాగే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టుల ఫోన్లపై నిఘా అంశం చర్చనీయాంశం కానుంది.

ముప్పేట దాడి..

(మొదటిపేజీ తరువాయి)

నివాసాలపై దాడులు చేయించడమే మీ ఉద్దేశమా? మీరు బూటకపు ఆధారాలతో కుట్రలు పన్నవచ్చు. మీకు వ్యతిరేకంగా మా వద్ద పెన్‌డ్రైవ్‌ల వంటి నికార్సయిన ఆధారాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు మేము వాటిని బయటపెట్టడం లేదు' అని ఆమె అన్నారు. ఇలాంటి చౌకబారు ఎత్తుగడలు ఓట్లను రాబట్టేందుకు బీజేపీకి ఉపయోగపడవని చెప్పారు.

సహాయకులను భయపెట్టి...

పాలకుల ఆదేశాలతో ఈడీ రహస్య కార్యకలాపాలు సాగిస్తుండడం మరో ప్రమాదకరమైన ధోరణి. ప్రతిపక్ష నేతల వద్ద గతంలో సహాయకులుగా పనిచేసిన వారిని నయానో భయానో ఒప్పించి, వారితో తప్పుడు సాక్ష్యం ఇప్పించి చివరికి కేసులు బనాయిస్తున్నారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్‌పై చేసిన అవినీతి ఆరోపణ ఈ తరహాకు చెందినదే. బఘేల్‌కు రూ.508 కోట్లు ఇచ్చానంటూ ఓ వ్యక్తి చెప్పడంతో ప్రధాని, బీజేపీ ప్రతినిధి స్మృతి ఇరానీ నుండి కింది స్థాయి పార్టీ కార్యకర్త వరకూ ఆయనపై దాడి చేయడం మొదలు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం హవాలా సొమ్మును ఉపయోగిస్తోందంటూ గగ్గోలు పెడుతున్నారు. ఆప్ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్ సహాయకుడు చేసిన ఆరోపణ కూడా ఇలాంటిదే. రాజ్‌కుమార్ హవాలా మార్గంలో చైనాకు ఏడు కోట్ల రూపాయలు పంపారంటూ ఈడీ విచారణ సందర్భంగా ఆ సహాయకుడు చెప్పుకొచ్చాడు. ఈ ఆరోపణలకు నిర్దిష్ట ఆరోపణలు ఉన్నాయా అంటే అలాంటివేమీ లేవని అర్థమవుతోంది.

ఈడీ అధికారుల తీరు

ఈడీ మాజీ అధిపతి సంజయ్ కుమార్ మిశ్రా రెండు 'ఘనకార్యాలు' సాధించారు. ఒకటి బీయస్పీ అధినేత్రి మాయావతి నోరు మూయించడం. రెండు మహారాష్ట్రలో శివసేన, ఎన్సీపీ పార్టీలను చీల్చడం. అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజబల్ వంటి పలువురు ఎన్సీపీ, శివసేన ఫిరాయింపుదారులకు వ్యతిరేకంగా ఎఫ్ఐఆర్‌లు, కేసులు నమోదయ్యాయి. అజిత్ పవార్‌ను పాతిక వేల కోట్ల రూపాయల కుంభకోణంలో ఇరికించారు. పటేల్‌పై మనీ లాండరింగ్ కేసు పెట్టారు. అయితే ఆ తర్వాత వీరు బీజేపీ తీర్థం పుచ్చుకోవడంతో పవిత్రులైపోయారు. విచారణ నుండి రక్షణ పొందారు. ఇప్పుడు ఈడీ అధిపతిగా వచ్చిన రాహుల్ నవీన్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా కార్యాలయం కనుసన్నల్లో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రతిపక్షాలకు సన్నిహితంగా ఉండే సంస్థలు, వ్యక్తులపై పెద్ద ఎత్తున దాడులు జరుగుతున్నాయి.

దాడులే అస్త్రంగా...

ఎన్నికల వేళ కేంద్ర దర్యాప్తు సంస్థలు ప్రత్యేకించి కర్నాటకపై దృష్టి కేంద్రీకరించాయి. అక్కడి ప్రభుత్వం శాసనసభ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కాంగ్రెస్ నిధులు సమీకరిస్తోందని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. ప్రతిపక్షాలను భయాందోళనలకు గురిచేయడానికి ఎన్నికలకు ముందు ఈ దాడులను ఓ అస్త్రంగా ప్రయోగిస్తున్నారు.

ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో దర్యాప్తు సంస్థల దాడులు ఎక్కువయ్యాయి. ఛత్తీస్‌గఢ్‌లో ఎన్నికలకు ఐదు రోజుల ముందు ఈడీ ఐదు కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకుంది. బెట్టింగ్ యాప్ ద్వారా ఓ రాజకీయ పార్టీకి ఈ డబ్బు పంపారని ఆరోపించింది. తెలంగాణలో ఈ నెల 2న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల ఇళ్లపై దాడులు చేశారు. ఎంత సొమ్ము స్వాధీనం చేసుకున్నదీ వెల్లడించలేదు. రాజస్థాన్‌లో జల జీవన్ మిషన్‌కు చెందిన 25 ప్రదేశాలపై ఈ నెల 3న ఈడీ దాడి చేసింది. దీనికి ప్రతిగా ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏసీబీని ప్రయోగించింది. పదిహేను లక్షల రూపాయల లంచం తీసుకున్నారంటూ ఇద్దరు ఈడీ అధికారులను అరెస్ట్ చేసింది. ఓ వైపు రాజకీయ పార్టీలు అభ్యర్థుల ఎంపికలో తలమునకలై, ప్రచారాన్ని ఉధృతం చేస్తుంటే మరోవైపు దర్యాప్తు సంస్థలు ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులను ముమ్మరం చేస్తున్నాయి.

రాజస్థాన్‌లో ఒకే రోజు పీసీసీ అధ్యక్షుడు, ఇతర కాంగ్రెస్ నేతల నివాసాలపై వేర్వేరు కేసుల్లో ఈడీ దాడులు చేసింది. మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నేత కమల్‌నాథ్ కుమారుడు రతుల్ పురీని ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఇక ఆమ్‌ఆద్మీ పార్టీ నేతలపై లెఫ్టినెంట్ గవర్నర్‌తో పాటు ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులు, ఢిల్లీ పోలీసులు ముప్పేట దాడి చేస్తున్నారు. రాజస్థాన్ మంత్రి రాజేంద్ర యాదవ్‌పై మధ్యాహ్న భోజన పథకం కుంభకోణం కేసు పెట్టారు. ఆ రాష్ట్రంలో మొత్తంమీద తొమ్మిది మంది నేతలపై కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులు నడుస్తున్నాయి. వారిలో ముఖ్యమంత్రి గెహ్లాట్ కుమారుడు, సోదరుడు, మంత్రులు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

ఒక్క మాటలో చెప్పాలంటే ప్రతిపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల నేతలు, మంత్రులు జైళ్లలోనో లేదా ఈడీ నిఘాలోనే ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వానికి చెందిన ముగ్గురు మంత్రులు జైలులో కాలం గడుపుతున్నారు. ఇప్పుడు నాలుగో మంత్రిపై దాడులు మొదలయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో మాజీ మంత్రి జ్యోతిప్రియ మల్లిక్‌ను అరెస్ట్ చేసిన తర్వాత బీజేపీ ఎంపీ దిలీప్ ఘోష్ మాట్లాడుతూ 'ఈ లెక్కన చూస్తే మమతా బెనర్జీ కేబినెట్ సమావేశాన్ని జైలులో నిర్వహించాల్సి వస్తుంది' అని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ అంటే నమ్మకం.. బీఆర్ఎస్ అంటే అమ్మకం..

(మొదటిపేజీ తరువాయి)

వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో నిండిన పాలకుర్తి ప్రజలను చూస్తుంటే దొరల గడీలను బద్దలు కొట్టడం ఖాయమనిపిస్తోందని అన్నారు. 1200 మంది ఆత్మబలి దానాలతో కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉన్నప్పటికీ కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని విమర్శించారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్‌రావు రాచరిక పాలనను కొనసాగిస్తూ కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అక్రమ కేసులను కొట్టివేయిస్తామని భరోసా ఇచ్చారు.



దయాకర్‌రెడ్డి తన 40 ఏండ్ల రాజకీయ జీవితంలో డీలర్ నుంచి డాలర్లకు ఎదిగారని, పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేయకుండానే రూ.250 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నమ్మక ద్రోహి, మిత్ర ద్రోహి అని దయాకర్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. శుత్రువులతో చేతులు కలిపి, కుట్రలు చేసి తనను జైలుకు పంపించాడని, దయాకర్‌రావు ఎన్ని జిమ్మిక్కులు చేసినా పాలకుర్తి గడ్డపై ఈ సారి ఓటమి తప్పదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనను అంతమొందించేందుకు టీడీపీ శ్రేణులు కాంగ్రెస్‌తో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. పేదలకు న్యాయం జరగాలన్నా, సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా.. కాంగ్రెస్ పార్టీకే సాధ్యమన్నారు.ఝాన్సీ రెడ్డికి భారతదేశ పౌరసత్వం రాకుండా ఎర్రబెల్లి దయాకర్ రావు అడ్డుకున్నారని, ప్రజల అండను, నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఝాన్సీ రెడ్డి తన కోడలు యశస్విని రెడ్డిని రాజకీయాల్లోకి తీసుకు వచ్చారని తెలిపారు.

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తుందని నిరూపిస్తే నాతోపాటు యశస్విని రెడ్డి నామినేషన్‌లను ఉపసంహరించు కుంటామని, నిరూపించక పోతే సీఎం కేసీఆర్.. ప్రొఫెసర్ జయశంకర్ సాక్షిగా హన్మకొండలో ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి, నియోజకవర్గ నాయకులు శోభారాణి, సోమేశ్వరరావు, కాకిరాల హరిప్రసాద్, రాపాక సత్యనారాయణ, నిరంజన్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, అనుముల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటమే వారికి శిక్ష కావాలి

(మొదటిపేజీ తరువాయి)

డిమానీల్లో కూడా ఎస్‌కెఎం నేతలు బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టారు.

ఈ సందర్భంగా ఎస్‌కేఎం నేత పి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కేరళ ప్రభుత్వం ఎంఎస్‌పీతో కూరగాయలు కొనుగోలు చేస్తున్నదని, కూరగాయలకు రూ.2,820 మద్దతు ధర ఇచ్చిందని తెలిపారు. అలాంటప్పుడు మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఎందుకు కొనుగోలు చేయలేకపోతున్నదని ప్రశ్నించారు. కిసాన్ సంఘర్ష్ సమితి జాతీయ అధ్యక్షుడు సునీలం మాట్లాడుతూ.. రాష్ట్రంలోనేకాదు, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోనూ రైతులకు ఆరు గంటల కరెంటూ అందడంలేదన్నారు. ఎరువుల కోసం గంటల తరబడి క్యూలో నిలబడి లాఠీచార్జీలు ఎదుర్కోవాల్సి రావడం దారుణమన్నారు. మందసౌర్‌లో ఆరుగురు రైతులను కాల్చిచంపడానికి కారణమైన బీజేపీ ప్రభుత్వాన్ని, రైతులపై బలవంతంగా మూడు రైతు వ్యతిరేక చట్టాలను ప్రయోగించి 725 మంది రైతులు అమరులవ్వడానికి కారణమైన కేంద్ర వ్యవసాయ మంత్రిని ఓడించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. లఖింపూర్ ఖేరీ ఘటనలో రైతులను చితకబాదడంలోనూ, రైతులను కార్లతో తొక్కించి హతమార్చడంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ మిశ్రా టెనీతో పాటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్‌దే బాధ్యత అని తేరాయ్ ఫార్మర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు తేజేంద్ర సింగ్ విర్క్ అన్నారు. రైతులపై దాడి చేసిన వారిని ఓడించి శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు.

సత్వర విచారణ

(మొదటిపేజీ తరువాయి)

జీవిత కాలం నిషేధించాలని న్యాయవాది అశ్విని ఉపాధ్యాయ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. ఈ మేరకు ఎంపీ, ఎమ్మెల్యేలపై దాఖలైన కేసుల విచారణకు మార్గదర్శకాలను సూచించింది. ప్రజా ప్రతినిధులపై దాఖలైన క్రిమినల్ కేసులను త్వరితగతిన విచారించాలని హైకోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ప్రజా ప్రతినిధులపై పెండింగ్‌లో ఉన్న కేసుల సత్వర విచారణ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షతన లేదా ప్రధాన న్యాయమూర్తి నియమించిన ధర్మాసనం ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటుచేయాలని సూచించింది. అవసరాన్ని బట్టీ క్రయ వ్యవధిలో కేసులను జాబితా చేయాలని పేర్కొంది. ఈ కేసులను ఏడాదిలోపే పరిష్కరించేలా చూడాలని హైకోర్టులను ఆదేశించింది. క్రిమినల్ కేసుల సత్వర విచారణకు అవసరమైన పర్యవేక్షణ కోరుతూ సుమోటో కేసులు నమోదు చేయాలని హైకోర్టులను ధర్మాసనం ఆదేశించింది.

ట్రయల్ కోర్టులు అత్యవసరమైతే తప్ప ప్రజా ప్రతినిధులపై నమోదైన కేసుల విచారణలు వాయిదా వేయకూడదని ఆదేశాల్లో పేర్కొంది. కేసుల సత్వర పరిష్కారానికి వెబ్‌సైట్‌ను సిద్ధం చేయాలని ఆదేశించింది. కేసుల వివరాలను జిల్లా, ప్రత్యేక న్యాయస్థానాల నుంచి సేకరించి హైకోర్టు వెబ్‌సైట్‌లో ప్రత్యేక ట్యాబ్ ఏర్పాటుచేసి అందులో పొందుపరచాలని సూచించింది. ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాంకేతికతను జిల్లా న్యాయస్థానాలు ఏర్పాటుచేసుకోవాలని ఆదేశించింది. అయితే దోషిగా తేలిన ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధంపై ఇంకా విచారణ జరుపుతామని తెలిపింది. ఈ అంశంపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వెల్లడించింది.

నగదు చెలామణి రెట్టింపు

(మొదటిపేజీ తరువాయి)

రూపంలోనే చేశామని చెప్పారు. 18శాతం మంది 30శాతం-50శాతం నగదు చెల్లింపులు జరపగా, 15శాతం మంది 0-10శాతం వరకూ నగదు రూపంలో చెల్లించామని తెలిపారు.

వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాల కొనుగోలుకు మినహా చాలా మంది తమ కుటుంబ అవసరాలకు నగదు చెల్లింపులే జరుపుతున్నారు. 26శాతం మంది భారతీయులు నిత్యావసరాల కొనుగోలుకు నగదు చెల్లింపుల పైనే ఆధారపడుతున్నారు. 11,189 మంది పౌరుల్లో కేవలం 15శాతం మంది మాత్రమే నగదు లావాదేవీలు జరపడం లేదు. గత సంవత్సర కాలంలో ఏడు శాతం మంది దీర్ఘకాలిక ఆస్తులతో పాటు బంగారం, వాహనాల కొనుగోలుకు నగదే చెల్లించారు



చట్టసభల్లో కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు మేలు

ప్రశ్నించే గొంతుక సీపీఐ(ఎం)ను గెలిపించండి

- నోటుకు ఓటు కాదు.. కొట్లాడేటోళ్లకు ఓటేద్దాం
- కేంద్రంలో నియంతృత్వ పాలన : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, చుక్క రాములు
- పటాన్‌చెరులో జె.మల్లికార్జున్ నామినేషన్
- భారీ ర్యాలీ, బహిరంగ సభ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సమస్యల్ని చర్చించి నిర్ణయాలు చేసే చట్టసభల్లో కమ్యూనిస్టులుంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రస్తుత శాసనసభలో కమ్యూనిస్టులు లేనిలోటు కనిపిస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి జె.మల్లికార్జున్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ తీశారు. అనంతరం బహిరంగ సభలో వీరయ్య మాట్లాడారు. ప్రజా సమస్యలపై చర్చించి మేలు చేకూర్చే నిర్ణయాలు చేయాల్సిన శాసనసభ తిట్ల పురాణాలు, పొగడ్తలకు వేదికైందన్నారు. అక్కడ కమ్యూనిస్టులు లేని లోటు కనిపిస్తోందని చెప్పారు. ఈ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించి శాసనసభకు పంపాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టు యోధులు పుచ్చలపల్లి సుందరయ్య బాటలో నడుస్తామన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజల ప్రయోజనాల గురించి మాట్లాడేలా శాసనసభ చర్చా వేదిక కావాలంటే అందులో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అవసరమన్నారు. ఎర్రజెండాకు చెందిన ఎమ్మెల్యేలు చట్ట సభలో ఉంటేనే పేదలు, శ్రామికులు, మహిళలు, సామాజిక తరగతులు, మైనార్టీలు, కార్మికులు, ఉద్యోగుల సమస్యలు చర్చకు వస్తాయని తద్వారా పరిష్కారాలు లభిస్తాయన్నారు. కేంద్రంలో మతోన్మాద నియంతృత్వ పాలన సాగుతోందన్నారు. మతాన్ని రాజకీయాల్లో సాధనంగా వాడుకుంటున్న బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించేందుకు విపక్షాలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ధన రాజకీయాలు నడుస్తున్నాయన్నారు. పేదలు, కార్మికుల్ని విస్మరించిన పాలకుల్ని దించి పేదల పక్షపాతి సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరముందన్నారు. నోటుకు ఓటు కాదు.. కొట్లాడేటోళ్లకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో 3.80 లక్షల మంది ఓటర్లుండగా.. అందులో కార్మిక కుటుంబాలవే 2 లక్షల ఓట్లున్నాయన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, హక్కుల సాధన కోసం పోరాడుతున్న కార్మిక ఉద్యమ నాయకుడైన మల్లికార్జున్‌కు కార్మికులంతా ఓట్లేసి గెలిపిస్తే వేతనాల పెంపు, సదుపాయాల కోసం పాలకుల్ని బతిమాలే అవసరమే ఉండదన్నారు.

"కంపెనీల్లోనే ఎర్రజెండా.. ఇంటికాడ మా జెండాలే పడుతారని" వెకిలి మాటలు అంటున్న వాళ్లకు కార్మిక శక్తి ఏంటో చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. కంపెనీల్లో కార్మిక నాయకుడిగా పనికి రాని ఎమ్మెల్యే బయట పరిపాలకునిగా ఎలా పనికొస్తారన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కులను కాలరాస్తే కాంగ్రెస్ ఎంపీలు, రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని సీపీఐ(ఎం) కొట్లాడిందని గుర్తు చేశారు.

అభ్యర్థి జె.మల్లికార్జున్ మాట్లాడుతూ.. మియాపూర్-సంగారెడ్డి వరకు మెట్రోలైన్ వేయాలని సీపీఐ(ఎం) పాదయాత్ర, ఇతర అనేక పోరాటాలు చేసిన ఫలితంగానే ప్రభుత్వం అంగీకరించిందన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం కొట్లాడామన్నారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కార్యదర్శులు గొల్లపల్లి జయరాజు, సత్యం, రాష్ట్ర నాయకులు ఆశాలత, లక్ష్మీ, ఎ.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కదం తొక్కిన కార్మిక లోకం

సీపీఐ(ఎం) పటాన్‌చెరు ఎమ్మెల్యే అభ్యర్థి జె.మల్లికార్జున్ నామినేషన్ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్మికులు పెద్దఎత్తున తరలివచ్చారు. ర్యాలీలో కదం తొక్కారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అనేక కంపెనీలకు చెందిన వేలాది మంది కార్మికులు తమ ఉద్యమ నాయకులైన మల్లికార్జున్ గెలుపు కోసం ముందుకు నడిచారు. పట్టణమంతా ఎర్రజెండాల రెపరెపలు కనిపించాయి.



ప్రజా సమస్యల పోరాట సారధులు కమ్యూనిస్టులే..

సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి... కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు

భువనగిరిలో కొండమడుగు నర్సింహ నామినేషన్



నవతెలంగాణ - భువనగిరి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే సారధులు కమ్యూనిస్టులేనని.. వారిని ప్రజలు ఆదరించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మార్కెట్ యార్డ్ నుంచి పాత బస్టాండ్ మీదుగా సీపీఐ(ఎం) శ్రేణులు ఎర్రజెండాలు చేత పట్టుకొని భారీ ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన సభలో చెరుపల్లి సీతారాములు మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి పురిటిగడ్డ భువనగిరి అని చెప్పారు. ఆ చరిత్ర స్ఫూర్తితో ప్రతి కార్యకర్తా కమ్యూనిస్టు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో కమ్యూనిస్టుల బలం నిరూపించుకునే సమయం ఆసన్నమైనదన్నారు. జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ మాట్లాడుతూ.. ప్రజల గొంతుకైన సీపీఐ(ఎం) అభ్యర్థులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

భువనగిరి నియోజకవర్గంలో కాంట్రాక్టుల, భూదందాల పాలన సాగుతోందని సీపీఐ(ఎం) అభ్యర్థి కొండమడుగు నరసింహ అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ కుమార్‌రెడ్డి ఇద్దరూ బెంగళూరు బ్రదర్స్‌గా పేరు గడించారన్నారు. ఇక్కడ కొట్లాడుతున్నట్టు నటిస్తూ అక్కడ వ్యాపారాలు చేసుకునే స్నేహితులన్నారు. ప్రజలను మోసం చేయడానికి వీరు చెరో పార్టీలో చేరి భువనగిరి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విమర్శించారు. తాను సీపీఐ(ఎం) అభ్యర్థిగా ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, మంగ నరసింహ, కల్లూరు మల్లేశం, దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.



కష్టజీవుల పార్టీని గెలిపించండి

ఇల్లందులో సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ నామినేషన్

నవతెలంగాణ-ఇల్లందు

సీపీఐ(ఎం) ఇల్లందు నియోజకవర్గం అభ్యర్థిగా దుగ్గి కృష్ణ గురువారం రిటర్నింగ్ అధికారి కాశయ్యకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో.. దుగ్గి కృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాల కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ, రేపాకుల శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత, శ్రీనివాస రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో సీపీఐ(ఎం) కార్మిక, కర్షక ఎజెండాతో ఎన్నికల్లోకి వస్తున్నదని, గెలిపిస్తే అండగా ఉంటామని తెలిపారు. సుత్తి, కొడవలి, నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

పార్టీలు మార్చే వారిని, మతోన్మాదులను ఓడించండి

సీపీఐ(ఎం) జాతీయ నాయకులు సాయిబాబు ... ఆశ్వారావుపేట అభ్యర్థి పిట్టల అర్జున్‌రావు నామినేషన్



నవతెలంగాణ - అశ్వారావుపేట

ఎన్నికల్లో గెలవడానికి ఒక పార్టీ, అధికారం చెలాయించేందుకు మరో పార్టీ మార్చే నాయకులను, మతం పేరుతో, ప్రాంతీయతత్వం రెచ్చగొడుతున్న రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించాలని సీపీఐ(ఎం) జాతీయ నాయకులు ఎం.సాయిబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. అశ్వారావుపేట సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావు గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ కొక్కెరపాటి పుల్లయ్య అధ్యక్షతన జరిగిన సభలో సాయిబాబు మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో అధికారం చేపట్టిన కేసీఆర్ ఒక్కరికి కూడా ఉద్యోగం ఇవ్వలేదని విమర్శించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల మధ్యనే ఉండే సీపీఐ(ఎం)ను గెలిచించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపండి

జనగామలో సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకారెడ్డి నామినేషన్... భారీ ర్యాలీ..

నవతెలంగాణ-జనగామ

జనగామ నియోజకవర్గంలో సీపీఐ(ఎం) అభ్యర్థి మోకు కనకారెడ్డి నామినేషన్ వేశారు. పార్టీ కార్యాలయం నుంచి నెహ్రూ పార్కు, ఆర్టీసీ చౌరస్తా మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆముదాల మల్లారెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి కళావతి, జనగామ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపితో కలిసి మోకు కనకారెడ్డి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ.. ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపాలని ఓటర్లను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలన్నారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. కమ్యూనిస్టుల ద్వారానే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందన్నారు.

ప్రముఖుల నామినేషన్లు

- బడా నేతలు, మంత్రుల ర్యాలీలు
- ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ఘర్షణ
- ఆలస్యమైందని పరిగెత్తిన రాజగోపాల్‌రెడ్డి



సిరిసిల్లలో మంత్రి కేటీఆర్, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు, మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్ గౌడ్, మధిరలో భట్టి విక్రమార్క, వనపర్తిలో మంత్రి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ- విలేకరులు

నామినేషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం అన్ని రాజకీయ పార్టీల్లో ప్రముఖ నేతలు, మంత్రులు నామినేషన్లు వేశారు. నామినేషన్లకు శుక్రవారం చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. సీపీఐ(ఎం) అభ్యర్థులు, సిరిసిల్లలో మంత్రి కేటీఆర్, సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు తదితరులు ఉన్నారు. నామినేషన్ల ర్యాలీ సందర్భంగా ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు రాళ్లు రువ్వుకున్నారు. ఉద్రిక్తత ఏర్పడటంతో పోలీసులు లాఠీచార్జి చేశారు

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క, బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ నామినేషన్ దాఖలు చేశారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 168 నామినేషన్లు

నల్లగొండ ఉమ్మడి జిల్లాలో ఒక్క రోజే 168 నామినేషన్లు పడ్డాయి. ఆలస్యంగా ఆర్వో కార్యాలయానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పరుగులు పెట్టారు. నల్లగొండ నియోజకవర్గానికి సంబంధించి కంచర్ల భూపాల్ రెడ్డి(బీఆర్‌ఎస్), నూనె కోటి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి (కాంగ్రెస్) నామినేషన్ వేశారు. మునుగోడులో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (బీఆర్‌ఎస్), కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి (కాంగ్రెస్) నామినేషన్లు దాఖలు చేశారు. సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి మంత్రి గుంట కండ్ల జగదీశ్‌రెడ్డి(బీఆర్‌ఎస్), కాంగ్రెస్ నుంచి రామిరెడ్డి దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, ముషం రవికుమార్ నామినేషన్లు వేశారు. హుజూర్‌నగర్‌లో కాంగ్రెస్ నుంచి ఎంపీ నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి రెండు సెట్ల నామినేషన్లు వేశారు.

హైదరాబాద్‌లోని కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి లాస్య నందిత నామినేషన్ వేశారు కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల (గద్దర్ కుమార్తె) కూడా నామినేషన్ దాఖలు చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో మంత్రి సబితాఇంద్రారెడ్డి తరపున ఆ పార్టీ నాయకులు నామినేషన్ వేశారు.

హంగూ ఆర్భాటాల్లేకుండా కేటీఆర్ నామినేషన్

బీఆర్‌ఎస్‌కు కంచుకోటలా ఉన్న సిరిసిల్లలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కేటీఆర్ ముఖ్య నేతలతో కలిసి జిల్లా కేంద్రంలోని ఆర్డీవో ఆఫీసుకు వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.

సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఏడోసారి మంత్రి హరీశ్‌రావు నామినేషన్ వేశారు. వనపర్తి నియోజకవర్గంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంత్రి నామినేషన్ దాఖలు చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సికింద్రాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు.

పొంగులేటి నామినేషన్‌పై ఉత్కంఠ..

అసెంబ్లీ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి గురువారం నామినేషన్ దాఖలు చేయాలని నిర్ణయించారు. అదేరోజు ఐటీ దాడులు చేయడం, పొంగులేటిని గృహ నిర్బంధంలోనే ఉంచడంతో నామినేషన్‌పై ఉత్కంఠ నెలకొంది. చివరకు ఎన్నికల కమిషన్ జోక్యంతో ఉదయం 10 గంటల తర్వాత నామినేషన్ కోసం పొంగులేటిని అనుమతించారు. ఆయన కుటుంబసభ్యులను మాత్రం ఇంట్లోనే ఉంచారు. భారీ ర్యాలీగా వెళ్లి ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసిన శ్రీనివాసరెడ్డి ఆ తర్వాత 2.30 సమయంలో తిరిగి ఇంటికి చేరుకున్నారు. నామినేషన్ సమయంలోనూ ఐటీ అధికారులు వెంటే ఉన్నారు.



నామినేషన్లు వేస్తున్న మంత్రులు కొప్పుల ఈశ్వర్ తలసాని శ్రీనివాస్

పంచ్ తంత్రం!



ఇడ్లీ బండిని చేరి ఇకిలించి నోరంతా
బండి నడుపుటెంతో బాధ్యతను
బుట్టలల్లెడు తల్లి తట్టలన్ తడుముతూ
అమ్మకాలెట్లున్న దరుసుకొనును
మగ్గాల గుంతలో దిగి చూచి బట్టలన్
పోత బోసిన యట్లు ఫోజుబెట్టు
బార్బరు షాపులో తీర్పాటుగా
కత్తి పట్టిన యట్టుల ఫోజు పెట్టు

ఊరదిరిగిన తీరైన వార్తలెల్ల
పేపరోల్లకు పంపించి ప్రేమ మీర
అచ్చు వేయుటకొరకుఆర్చుకొనును
ఇట్టి కార్యాలచే నేత గట్టిపడును

– ఏనుగు నరసింహారెడ్డి



అంబులెన్స్‌లో వచ్చిన కొత్త ప్రభాకర్‌రెడ్డి

వీల్‌చైర్‌లో కూర్చుని నామినేషన్

నవ తెలంగాణ -దుబ్బాక

కత్తి దాడికి గురై కొద్దిరోజులుగా హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మెదక్ ఎంపీ, బీఆర్‌ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం నామినేషన్ వేయడానికి సిద్దిపేట జిల్లా దుబ్బాకకు అంబులెన్స్‌లో వచ్చారు. అక్కడ వీల్‌చైర్‌లో కూర్చుని ఐఓసీలోని ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో మంత్రి హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్‌తో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం ర్యాలీలో ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అంబులెన్స్‌లోనే కూర్చొని కార్యకర్తలకు, ప్రజలకు అభివాదం చేశారు. మంత్రి హరీశ్‌రావు ర్యాలీని ముందుకు నడిపిస్తూ ప్రభాకర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నవచిత్రం

యూనిక్ క్యారెక్టర్ బేస్డ్ సినిమా


రాజు మురుగన్


హీరో కార్తి నటించిన తన 25వ చిత్రం 'జపాన్'. 'జోకర్' ఫేమ్ రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా హీస్ట్ థ్రిల్లర్‌ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్ ఆర్ ప్రకాష్ బాబు, ఎస్ ఆర్ ప్రభు నిర్మించారు. అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్. అన్నపూర్ణ స్టూడియోస్ ఈ చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తోంది. దీపావళి కానుకగా నేడు (శుక్రవారం) గ్రాండ్‌గా థియేటర్స్‌లో విడుదలౌతుంది. ఈ సందర్భంగా దర్శకుడు రాజు మురుగన్ మీడియాతో ముచ్చటించారు.

- నేను సినిమాల్లోకి రావడానికి చార్లీ చాప్లిన్ గొప్ప స్ఫూర్తి. నేను జర్నలిస్ట్‌గా, రచయితగా, సోషల్ వర్కర్‌గా పని చేశాను. చార్లీ చాప్లిన్ సినిమాలు చూసిన తర్వాత ఒక మూకీ చిత్రం ఇన్ని ఆలోచనలు, భావోద్వేగాలను రేకెత్తించి నపుడు.. ఇప్పుడున్న సాంకేతికతను వాడుకుని సినిమా ద్వారా ప్రజలకు ఇంకా అద్భుతంగా కనెక్ట్ కావచ్చనిపించింది. ఆ స్ఫూర్తితోనే సినీ పరిశ్రమలోకి వచ్చాను.

- ఈ ప్రయత్నంలో భాగంగా ప్రేక్షకుల ప్రేమ, అభిమానంతో 'జోకర్' చిత్రానికి అవార్డ్ తీసుకోవడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది. నేను ఇంతకు ముందు చేసిన సినిమాల్లో పెద్ద హీరోలు లేరు. కార్తి మంచి స్నేహితుడు. సామాజిక బాధ్యత కలిగిన వ్యక్తి. ఆయన్ను కలిసినప్పుడు హ్యూమర్‌తో కూడిన మంచి కథ రాస్తే ప్రాజెక్ట్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కథ చేయడానికి కార్తినే నన్ను మోటివేట్ చేశారు. కార్తి లాంటి పెద్ద హీరోలతో సినిమా చేసినప్పుడు సందేశం భారీస్థాయిలో ప్రేక్షకులకు చేరుతుంది.

- జపాన్ క్యారెక్టర్ డ్రివెన్ ఫిల్మ్. కార్తి, నిర్మాతలు ప్రభు, ప్రకాష్ సహకారంతోనే ఇంత గ్రాండ్‌గా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ చిత్రాన్ని ప్రేక్షకులు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. వారికి కొత్త అనుభూతిని పంచుతూ అలరిస్తుంది. దర్శకుడు కుమారరాజ త్యాగరాజు "మోడరన్ లవ్ చెన్నై' సిరీస్‌కి నిర్మాత. ఒక ఎపిసోడ్‌కి దర్శకత్వం వహించమని నన్ను అడిగారు. ఇది లవ్ బేస్డ్ థీమ్ కావడంతో డైరెక్ట్ చేయడానికి అంగీకరించాను.

రింగు రింగు బిళ్ళ


సోహెల్

'బిగ్‌బాస్' ఫేమ్ సోహెల్ టైటిల్ రోల్‌లో శ్రీ కోనేటి దర్శకత్వంలో గ్లోబల్ ఫిలిమ్స్, కథ వేరుంటాది బ్యానర్స్ పై ఎం.డీ పాషా నిర్మిస్తున్న చిత్రం 'బూట్ కట్ బాలరాజు'. మేఘ లేఖ, సునీల్, సిరి హన్మంత్, ఇంద్రజ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రం కోసం చార్ట్ బస్టర్ ఆల్బమ్‌ను కంపోజ్ చేశారు. ఇప్పటికే విడుదలైన 'రాజు నా బాలరాజు, తాగుదాం తాగి ఆగుదాం' పాటలకు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా ఈ చిత్ర టైటిల్ సాంగ్ 'రింగు రింగు బిళ్ళ'ను మేకర్స్ విడుదల చేశారు.
భీమ్స్ సిసిరోలియో ఈ పాట కోసం మాస్, ఎనర్జిటిక్ డ్యాన్స్ నెంబర్‌ని కంపోజ్ చేశారు. భోలే షావలి, రఘురాం అద్భుతంగా ఆలపించారు. దేవ్ పవార్ రాసిన లిరిక్స్ ఆకట్టుకున్నాయి. ఆస్కార్ విజేత ప్రేమ్ రక్షిత్ ఈ పాటకు అందించిన కొరియోగ్రఫీ మరో ఆకర్షణగా నిలిచింది. సోహెల్ చేసిన మాస్ డ్యాన్స్ మూమెంట్స్ గ్రేస్ ఫుల్ అండ్ ఫెంటాస్టిక్‌గా ఉన్నాయి అని చిత్ర యూనిట్ తెలిపింది.

కనుల నీరు రాలదే..


డాలీషా, సుధీర్

సుడిగాలి సుధీర్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'. షాడో మీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వంలో విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కాటూరి నిర్మిస్తున్నారు. సుధీర్ సరసన డాలీషా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో లేటెస్ట్‌గా ఈ సినిమా నుంచి 'కనుల నీరు రాలదే.' అనే లిరికల్ సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, 'సినిమాను సక్సెస్‌ఫుల్‌గా పూర్తి చేశాం. మాకు బిజినెస్‌లో సపోర్ట్ నిలుస్తున్నందుకు బెక్కెం వేణుగోపాల్‌కి, రామచంద్రకి థ్యాంక్స్. సుధీర్ అభిమానుల కోరిక మేకరకు మూవీ నుంచి రెండో పాటను కూడా గ్రాండ్‌గా రిలీజ్ చేశాం. తప్పకుండా పాట, సినిమా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాం. ఈ పాటకు మోహిత్ మంచి సంగీతాన్ని అందించారు. దర్శకుడు అరుణ్ చాలా చక్కగా తెరకెక్కించారు' అని తెలిపారు.
'ఈ సినిమా తర్వాత సుధీర్ రేంజ్ నెక్స్ రేంజ్‌కి చేరుకుంటుంది. మేం ఎంత బాగా సినిమాను తీసినా మంచి మ్యూజిక్ లేకపోతే అద్భుతం జరగదు. మోహిత్ తన సంగీతంతో మ్యాజిక్ చేశారు. అలాగే మార్క్ కె.రాబిన్ బ్యాగ్రౌండ్ స్కోర్‌ను సూపర్బ్‌గా అందించారు' అని అరుణ్ విక్కిరాలా అన్నారు.
హీరో సుధీర్ మాట్లాడుతూ, 'మోహిత్ చాలా మంచి సంగీతాన్ని అందించారు. అలాగే జిత్తు మాస్టర్ సాంగ్‌ని చక్కగా కొరియోగ్రఫీ చేశారు. నిర్మాత విజేష్‌తో జర్నీ మరచిపోలేను. సినిమాను కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. బెక్కెం వేణుగోపాల్ సినిమా చూడగానే నచ్చటంతో మా టీమ్‌ని నడిపించటం మొదలు పెట్టారు. త్వరలోనే థియేటర్స్‌లో సందడి చేస్తాం. రిలీజ్ డేట్‌ను కూడా ప్రకటిస్తాం' అని అన్నారు.

సైడ్ ఎకి మించి..



ఈ ఏడాది సెప్టెంబర్‌లో విడుదలైన 'సప్త సాగరాలు దాటి సైడ్ ఎ' విశేష ఆదరణ పొందింది. దీంతో 'సప్త సాగరాలు దాటి సైడ్ బి' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కన్నడలో రూపొందిన ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టి.జి. విశ్వ ప్రసాద్, వివేక్ కూచిభొట్ల తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. హేమంత్ రావు దర్శకత్వం వహించిన ఈ సినిమాలో రక్షిత్ శెట్టి, రుక్మిణీ వసంత్ మరియు చైత్ర జె. ఆచార్ ప్రధాన పాత్రలలో నటించారు. ఈ సినిమా ఈనెల 17న విడుదల కానుంది.
ఈ నేపథ్యంలో హీరో రక్షిత్ శెట్టి మాట్లాడుతూ, 'తెలుగు ప్రేక్షకులు ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. తెలుగులో ఇంత ఘనంగా విడుదల చేస్తున్న పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి, వివేక్‌కి కృతజ్ఞతలు' అని అన్నారు.
'తెలుగు రాష్ట్రాల్లో సైడ్ ఎ'కి వచ్చిన స్పందన పట్ల మేం చాలా సంతోషంగా ఉన్నాం. సైడ్ ఎ తో పోలిస్తే, సైడ్ బి షేడ్ కాస్త భిన్నంగా ఉంటుంది. ట్రైలర్ విడుదలైనప్పటి నుంచి ఎన్నో ఫోన్లు, మెసేజ్‌లు చేసి ప్రశంసిస్తున్నారు' అని దర్శకుడు హేమంత్ రావు చెప్పారు.
నిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడుతూ, "సైడ్ ఎకి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఊహించిదానికంటే మంచి వసూళ్ల వచ్చాయి. ఈ సినిమా సైడ్ ఎ కంటే పెద్ద విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాం' అని తెలిపారు.

మిడిల్ క్లాస్ కుర్రాళ్ళ జీవిత సంఘర్షణ


దినేష్ తేజ్

దినేష్ తేజ్, హెబ్బా పటేల్, పాయల్ రాధాకృష్ణలు హీరో,హీరోయిన్లుగా రాబోతున్న ఫీల్ గుడ్ మూవీ 'అలా నిన్ను చేరి'. ఈ మూవీని విజన్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై కొమ్మాలపాటి శ్రీధర్ సమర్పిస్తున్నారు.
మారేష్ శివన్ తెరకెక్కించగా కొమ్మాలపాటి సాయి సుధాకర్ నిర్మించారు. ఈ సినిమా నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది.
ఈ సందర్భంగా హీరో దినేష్ తేజ్ మీడియాతో మాట్లాడుతూ, "అలా నిన్ను చేరి' అంటూ కొత్తగా ప్రయత్నించాను. ఇందులో కమర్షియల్ రోల్ చేశాను. అందరికీ నచ్చుతుందని భావిస్తున్నాను. ప్రతీ ఒక్క మిడిల్ క్లాస్ అబ్బాయికి ఎదురయ్యే సంఘర్షణే ఇందులో ఉంటుంది. ప్రేమ ముఖ్యమా? లక్ష్యం ముఖ్యమా? అనేది చూపిస్తాం. ఆ పాయింటే నాకు ఈ సినిమా చేయడానికి స్ఫూర్తిని ఇచ్చింది. 'ప్లే బ్యాక్' తరువాత చాలా గ్యాప్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాను. కరోనా టైంలో వచ్చిన 'ప్లే బ్యాక్'తో మంచి పేరు వచ్చింది. మంచి రివ్యూలు వచ్చాయి. నటుడిగా నాకూ మంచి ప్రశంసలు దక్కాయి. ఆ తరువాత ఓ సినిమా థియేటర్లోకి వచ్చింది. కానీ అంతగా మెప్పించలేకపోయింది. ఇప్పుడు ఈ చిత్రంతో ఎలాంటి ప్రశంసలు వస్తాయో చూడాలి. సినిమాల్లోకి రావాలని ప్యాషన్ ఉండే గణేష్ అనే కుర్రాడిగా నటించాను. హెబ్బా పటేల్ అద్భుతంగా నటించారు. పాయల్ నటన గురించి ఇప్పుడు ప్రేక్షకులు తెలుసుకుంటారు. మా ముగ్గురి మధ్య కెమిస్ట్రీ బాగా కుదిరింది. చంద్రబోస్ రాసిన పాటలు అద్భుతంగా వచ్చాయి. మా సినిమాకు పాటలు రాస్తున్న టైంలోనే ఆయనకు ఆస్కార్ అవార్డ్ రావడం ఆనందంగా అనిపించింది. ఇక సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ ఈ సినిమా తరువాత నెక్స్ లెవెల్‌కు వెళ్తారు. మా సినిమాకు చాలా మంచి సంగీతాన్ని అందించారు. డైరెక్టర్ మారేష్ శివన్ 'హుషారు' సినిమాకు ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేశారు. 'జపాన్, జిగర్ తండా డబుల్ ఎక్స్' వంటి పెద్ద సినిమాలు వస్తున్నాయని మాకు తెలియదు. సినిమా బాగుందంటే ఆడియెన్స్ కచ్చితంగా చూస్తారు. మంచి చిత్రాన్ని చూశామనే ఫీలింగ్‌తో బయటకు వస్తారు' అని చెప్పారు.

విలువలతో ఉండటం అభినందనీయం



కె విశ్వనాథ్ స్మారక షార్ట్ ఫిల్మ్ కాంటెస్ట్ ఫైనల్ స్క్రీనింగ్, విజేతల ప్రకటన వేడుక ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత అల్లు అరవింద్, నటి మంజు భార్గవి తదితరులు విజేతలను శాలువాలతో సత్కరించారు.
స్క్రీనింగ్ అనంతరం అల్లు అరవింద్ మాట్లాడుతూ, 'విశ్వనాథ్‌తో నేను యంగ్‌గా ఉన్నప్పుడే 'శుభలేఖ' సినిమా తీశాను. అది అదృష్టంగా భావిస్తున్నా. ఆయన నాకు ఇచ్చిన గిఫ్ట్‌గా కూడా ఫీలవుతాను. విజేతలు 8 మంది స్టేజీ పైకి వచ్చారు. అందరిలోనూ ఎంతో టాలెంట్ ఉంది. వీరంతా లఘు సినిమాలను తీసి ప్రశంసలు పొందారు. మీ టాలెంట్‌ను మహావృక్షంలా మలుచుకోవాలని కోరుకుంటు న్నాను. అన్ని సినిమాలు చూశాను. మంచి విలువలతో కూడినవిగా అనిపించాయి. ఈ సినిమాలు చూడగానే నేను తీసిన పాత సినిమాలు కూడా ఒకసారి చూడాలనిపించింది' అని అన్నారు.
'లఘు చిత్రాలు ఎలా ఉంటాయో అని మొదట్లో అనిపించింది. కానీ చూడగానే కథ, ఎమోషన్స్ ఇందులో ఉన్నాయి. రెండున్నర గంటలు గొప్ప ఎచీవ్‌మెంట్‌గా అనిపించాయి' అని నటి, డాన్సర్ మంజు భార్గవి చెప్పారు.
అమల అక్కినేని మాట్లాడుతూ, 'విశ్వనాథ్ మెమోరియల్ షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌ను ఇండికా ఫిలింస్ ఆర్గనైజింగ్ చేయడం ఆనందంగా ఉంది. యంగర్ జనరేషన్‌కు స్ఫూర్తిగా ఉంది' అని తెలిపారు.
'ఈ లఘు చిత్రాలు ఇండియన్ కల్చర్‌ను వెలుగులోకి తీసుకురావాలని చేసినవి. గురుశిష్య పరంపరలో మన కల్చర్ ఇమిడి ఉంది. అది రిఫ్లక్ట్ చేసే విధంగా మా లఘు సినిమాలు ఉంటాయి. నాలుగేళ్ళ క్రితమే ఇండికా పిక్చర్స్ నెలకొల్పాం. పాజిటివ్ ఫిలింస్, కల్చర్, హెరిటేజ్ ఫిలింస్ చేయాలనుకున్నాం. అందులో భాగంగా విశ్వనాథ్ జోనర్ చేయాలనుకున్నాం. ప్రతి ఏడాది కాంటెస్ట్ ఏర్పాటు చేస్తాం. అలాగే నూతన ప్రతిభకి మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాం' అని ఇండికా పిక్చర్స్ అధినేత అన్నారు.

మహువా మొయిత్రాను బహిష్కరించాలి

- ఎంపీగా కొనసాగడానికి అనుమతించొద్దు : 500 పేజీల రిపోర్టుకు 6:4 మెజార్టీతో ఎథిక్స్ కమిటీ ఆమోదం
- పక్షపాత ధోరణిలో ప్యానెల్ సిఫారసు: ప్రతిపక్ష ఎంపీలు
- నేడు స్పీకర్ ఓం బిర్లాకు రిపోర్టు అందజేత
- వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నిర్ణయం



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో
దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపిన 'క్యాష్ ఫర్ క్వెరీ' వ్యవహారంలో తాజాగా ఊహించని పరిణామం చోటు చేసుకుంది. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడిగినందుకు డబ్బులు, బహుమతులు తీసుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రాపై వేటు పడనుంది. దీనిపై విచారణ చేపట్టిన పార్లమెంటరీ ఎథిక్స్ కమిటీ.. తాజాగా ఆమెను పార్లమెంట్ నుంచి బహిష్కరించే సిఫార్సును ఆమోదించింది. 500 పేజీలతో కూడిన రిపోర్టుకు 6:4 మెజార్టీతో కమిటీ ఆమోదం తెలిపింది. ప్యానెల్ సిఫారసు 'పక్షపాత' ధోరణిలో ఉందని, 'తప్పుడు సిఫారసులు" అని నలుగురు ప్రతిపక్ష సభ్యులు అన్నారు.

గురువారం నాడిక్కడ పార్లమెంట్ అనెక్స్ భవనంలో లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సమావేశం జరిగింది. మహువా మొయిత్రాను బహిష్కరించాలన్న సిఫారసుకు అనుకూలంగా ఆరుగురు సభ్యులు ఓటు వేయగా.. నలుగురు మాత్రం దాన్ని వ్యతిరేకించారు (మొయిత్రాకు మద్దతుగా నిలిచారు). కమిటీలో 15 మంది సభ్యులుండగా, గురువారం సమావేశానికి 10 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు. వారిలో కమిటీ చైర్మెన్, బీజేపీ ఎంపీ వినోద్ కుమార్ సోంకర్, బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, రాజ్‌దీప్ రాయ్, సుమేధనంద్ సరస్వతి, హేమంత్ గాడ్సే (శివసేన-షిండే), కాంగ్రెస్ ఎంపీ ప్రణీత్ కౌర్ (ఇటీవలి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఆరోపణలపై కాంగ్రెస్ బహిష్కరణ), కాంగ్రెస్ ఎంపీ వి. వైతిలింగం, సీపీఐ(ఎం) ఎంపీ పి.ఆర్ నటరాజన్, జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్, బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ అలీ హాజరయ్యారు. బీజేపీ ఎంపీలు విష్ణు దత్ శర్మ, సునీతా దుగ్గల్, సుభాష్ భామ్రే, వైసీపీ ఎంపీ వల్లభనేని బాలశౌరి, కాంగ్రెస్ ఎంపీ ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గైర్హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేయనుండడంతో తాను హాజరుకాలేనని, సమావేశం తేదీని రీ షెడ్యూల్ చేయాలని చైర్మెన్ వినోద్ కుమార్‌కు కాంగ్రెస్ ఎంపీ ఎస్. ఉత్తమ్ కుమార్ చేసిన విజ్ఞప్తిని పట్టించుకోలేదు.

మొయిత్రాను బహిష్కరించాలని సిఫారసుకు బీజేపీ ఎంపీలు వినోద్ కుమార్ సోంకర్, అపరాజిత సారంగి, రాజ్‌దీప్ రాయ్, సుమేధనంద్ సరస్వతి, హేమంత్ గాడ్సే (శివసేన-షిండే), కాంగ్రెస్ ఎంపి ప్రణీత్ కౌర్ (ఇటీవలి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఆరోపణలపై కాంగ్రెస్ బహిష్కరణ) మద్దతు ఇవ్వగా, కాంగ్రెస్ ఎంపీ వి. వైతిలింగం, సీపీఐ(ఎం) ఎంపీ పి.ఆర్ నటరాజన్, జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్, బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ అలీ వ్యతిరేకించారు.

మహువా మొయిత్రా చర్యలు అత్యంత అభ్యంతరకరం, అనైతికం, హేయమైనవని, ఆమె నేరానికి పాల్పడిందని ఎథిక్స్ ప్యానెల్ తెలిపింది. మహువా మొయిత్రాను ఎంపీగా కొనసాగించడానికి అనుమతించకూడదని, ఆమె సభ్యత్వాన్ని రద్దు చేయాలని ఎథిక్స్ కమిటీ ఆ నివేదికలో సిఫార్సు చేసింది. అంతేకాదు.. మొయిత్రా చర్య (పార్లమెంటరీ లాగిన్ వివరాల్ని వ్యాపారవేత్త దర్శన్ హిరానందానితో పంచుకోవడం)ను నేరపూరితంగా కమిటీ అభివర్ణించింది. ఆమెను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై చట్టపరమైన, సమగ్రమైన, సంస్థాగత దర్యాప్తుని చేపట్టాలని కూడా కమిటీ సూచించింది. తన పార్లమెంటరీ లాగిన్ వివరాల్ని అనధికార వ్యక్తులతో మోయిత్రా పంచుకున్నారని, ఆమె పార్లమెంట్ ప్రత్యేక హక్కును ఉల్లంఘించారని ఆరోపించింది. దర్శన్ హీరానందానీ నుండి నగదు, సౌకర్యాలు తీసుకున్నారని, ఇది తీవ్రమైన నేరమని కమిటీ పేర్కొంది. ఈ కమిటీ సిఫారసును నేడు (శుక్రవారం) లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు సమర్పించనున్నారు. ఈ రిపోర్ట్ పై వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో నిర్ణయం తీసుకోనున్నారు. కాగా ఎథిక్స్ కమిటీ నివేదికలోని అంశాలు ఆమోదానికి ముందే మీడియాలో రావడంపై మహువా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు.

ప్రతిపక్ష సభ్యుల అసమ్మతి నోట్లు
మహువాపై చర్యలను తప్పుపడుతూ, చైర్మెన్ అడిగిన అనైతిక ప్రశ్నలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్ష పార్టీల సభ్యులు అసమ్మతి నోట్లు సమర్పించారు. కాంగ్రెస్ ఎంపీ వి. వైతిలింగం, సీపీఐ (ఎం) ఎంపీ పి.ఆర్ నటరాజన్, జేడీయూ ఎంపీ గిరిధారి యాదవ్, బీఎస్పీ ఎంపీ కున్వర్ డానిష్ వేర్వేరుగా అసమ్మతి నోట్లు అందజేయగా, కాంగ్రెస్ ఎంపీ ఎస్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆన్‌లైన్‌లో సమర్పించారు.

ఎంపీని బహిష్కరించే సిఫారుసు ఇదే తొలిసారి
ఒక ఎంపీని బహిష్కరించాలని లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫారసు చేయడం బహుశా ఇదే తొలిసారి అని లోక్‌సభ రిటైర్డ్ సెక్రటేరియట్ అధికారి తెలిపారు. లోక్‌సభ మాజీ సెక్రటరీ జనరల్ పీడీటీ ఆచారి మాట్లాడుతూ ఎంపీని బహిష్కరించాలని లోక్‌సభ ఎథిక్స్ కమిటీ సిఫారసు చేయడం ఇదే తొలిసారి అని అన్నారు. 2005లో "క్యాష్ ఫర్ క్వరీ" కేసులో 11 మంది ఎంపిలను పార్లమెంట్ నుండి బహిష్కరించారు. అయితే ఆ బహిష్కరణలను రాజ్యసభ ఎథిక్స్ కమిటీ, లోక్‌సభ విచారణ కమిటీ సిఫార్సు చేశాయన్నారు. లోక్‌సభ ఎథిక్స్ కమిటీ నివేదికను ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు పంపనున్నట్లు ఆచారి తెలిపారు. దానిని ప్రచురించాల్సిందిగా స్పీకర్ ఆదేశించవచ్చని ఆయన అన్నారు.
పార్లమెంటు తదుపరి సమావేశంలో కమిటీ చైర్మన్ నివేదికను సభలో ప్రవేశపెట్టి, ఆ తర్వాత దానిపై చర్చ జరుగుతుందని, ఆ తరువాత సభ్యుని బహిష్కరణకు సంబంధించిన ప్రభుత్వ తీర్మానంపై ఓటింగ్ జరుగుతుందని ఆచారి తెలిపారు.

చెత్తకుప్పలో రూ.25 కోట్లు..

- బెంగళూరులో దొరికిన అమెరికన్ డాలర్లు



బెంగళూరు: ఎన్నికల సీజన్ కావటంతో కరెన్సీ కట్టలు ప్రవహిస్తున్నాయి. అయితే అక్కడ ఎన్నికల్లేవ్. అయినా రూ. 25 కోట్లు విలువ చేసే అమెరికన్ డాలర్లు చెత్త కుప్పలో బయటపడ్డాయి. ఇటీవల బెంగళూరులో చెత్త ఏరుకునే వ్యక్తి షాక్‌కు గురయ్యాడు. అయితే, అది భారతీయ కరెన్సీ కాదు.. అమెరికా డాలర్లు. సల్మాన్ షేక్ అనే వ్యక్తి బెంగళూరు శివారులో చెత్త ఏరుకుంటుండగా 23 కట్టల అమెరికన్ డాలర్లు అతడికి కనిపించాయి. ఒక్కసారిగా నోరెళ్లబెట్టిన అతడు.. ఆ కట్టలు తీసుకొని ఇంటికి వెళ్లిపోయాడు. నవంబర్ 5న ఆ మొత్తాన్ని తన యజమాని బప్పాకి అప్పగించాడు.అతడు ఈ విషయాన్ని స్థానిక సామాజిక కార్యకర్త కలిముల్లాహ్‌కి తెలియజేయగా.. ఇద్దరూ కలిసి బెంగళూరు పోలీస్ కమిషనర్ దయానందకు ఈ విషయాన్ని వివరించారు. వారిద్దరితో మాట్లాడిన ఆయన.. కేసును దర్యాప్తు చేయాల్సిందిగా హెబ్బల్ పోలీసులను ఆదేశించారు. ఈ మొత్తం విలువ రూ.25 కోట్లు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఈ నోట్లపై కొన్ని రకాల రసాయనాలను పూసినట్లు పోలీసులు గుర్తించారు. బ్లాక్ డాలర్ స్కామ్‌కు పాల్పడుతున్న ముఠాకి చెందిన వారు ఈ కరెన్సీ నోట్లను అక్కడ వదిలేసి వెళ్లిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. అంతేకాకుండా అవి ఒరిజినల్ డాలర్లేనా?లేదంటే నకిలీవా? అని గుర్తించేందుకు వాటిని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పంపామని పోలీసులు తెలిపారు.

ఏపీలో ఆగని హెటిరో పనులు

భారీగా పోలీసుల మోహరింపు

- మత్స్యకారులకు బెదిరింపులు

అనకాపల్లి : కాలుష్య నివారణ, పర్యావరణ పరిరక్షణల కోసం దాదాపు రెండు సంవత్సరాలుగా మత్స్యకారులు పోరాటం చేస్తున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడం లేదు. పేదల పక్షాన ఉంటామని అట్టహాసంగా చెబుతున్న ప్రభుత్వ పెద్దలు ఆచరణలో కార్పొరేట్ల కొమ్ము కాస్తున్నారనడానికి హెటిరో డ్రగ్స్ పనులు మళ్లీ ప్రారంభమైన తీరే నిదర్శనం. మత్స్యకారులను తీవ్ర స్థాయిలో బెదిరించారు. విషయం బయటకు పొక్కకుండా భారీ ఎత్తున పోలీసులను మోహరించి నాలుగు రోజుల క్రితం పనులు ప్రారంభించేశారు. ఇంత జరుగుతున్నా స్థానిక వైసిపి, టిడిపి నేతలు ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. ఈ ప్రాంతాన్ని గురువారం పరిశీలించిన ప్రజాశక్తికి 2021 డిసెంబర్ 1 నుంచి మత్స్యకారులు నిర్వహిస్తున్న ధర్నా శిబిరంలో పోలీసులే కనిపించారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో హెటిరో డ్రగ్స్ ప్రభావిత గ్రామాలు రాజయ్యపేట, బోయపాడు, పెదతీనార్ల, దొండవాక, చినతీనార్ల మత్స్యకారులు హెటిరో డ్రగ్స్ రెండో పైపులైన్ పనులను వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్‌జిటిలో వేసిన కేసు విచారణ ఒకవైపు జరుగుతుండగానే అనుమతులన్నీ వచ్చేశాయని చెబుతూ రెండో పైపు లైన్ పనులను యాజమాన్యం ప్రారంభించింది. అనుమతులకు సంబంధించిన ఒక్క కాగితాన్ని కూడా తమకు చూపలేదని మత్స్యకారులు చెబుతున్నారు. అదేసమయంలో పోలీసులు హెటిరో తరపున మాట్లాడుతూ, తమను బెదిరిస్తున్నారని వారు చెబుతున్నారు. దీంతో ప్రభుత్వ అటవీశాఖ భూముల్లో ఆ శాఖల అనుమతుల్లేకుండానే రెండో పైప్‌లైన్‌ను హెటిరో యాజమాన్యం వేస్తుందన్న అనుమానాలను వారు వ్యక్తం చేస్తున్నారు.

ఇజ్రాయిల్‌కు మోడీ మద్దతు దారుణం

హానికర బిజెపిని వీడండి

- వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలకు సీపీఐ(ఎం) పిలుపు
- ప్రజారక్షణ భేరి యాత్ర ముగింపు సభలో గఫూర్



గుంటూరు : పాలస్తీనా ప్రజలను ఊచకోతకోస్తున్న ఇజ్రాయిల్‌కు భారత ప్రభుత్వం మద్దతు పలకడం దారుణమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ విమర్శించారు. గత నెల 30న కర్నూలు జిల్లా ఆదోని నుంచి ప్రారంభమైన ప్రజారక్షణ భేరి బస్సు యాత్ర గుంటూరు జిల్లా ఉండవల్లిలో గురువారం ముగిసింది.ఆయా చోట్ల జరిగిన సభల్లో గఫూర్ మాట్లాడుతూ.. గతంలో గుజరాత్‌లో ముస్లింలను నరమేధం చేసిన నరేంద్ర మోడీ ఇప్పుడు ఇజ్రాయిల్‌కు మద్దతు పలుకుతున్నారని అన్నారు. మానవత్వం లేని, రాక్షస ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉందని, స్వాతంత్ర్యం వచ్చాక ఎన్నడూ లేనంతగా మైనార్టీలపై ఊచకోతకు పాల్పడుతోందని విమర్శించారు. పాలస్తీనా భూ భాగం పాలస్తీనీయులదేనని మహాత్మాగాంధీ కూడా చెప్పారన్నారు. అమెరికా మద్దతుతో రెచ్చిపోతున్న ఇజ్రాయిల్‌కు మోడీ మద్దతు పలకడం దారుణమన్నారు. ఇప్పటికే పదివేల మంది పాలస్తీనియులు చనిపోయారని, వారిలో 4500 మంది పిల్లలు, మహిళలున్నారని తెలిపారు. తక్షణమే పాలస్తీనాకు భారతప్రభుత్వం సంఘీభావం తెలపాలని డిమాండ్ చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ.. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను, బ్యాంకులు, రైల్వే బొగ్గు గనులు, విమానయానం, బీమా తదితర పరిశ్రమలను హోల్‌సేల్‌గా అమ్మేస్తున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయిస్తే లాభాలు తెచ్చి చూపిస్తామని కార్మికులు చెబుతున్నారని, కానీ కేంద్రం మాత్రం టాటా, జిందాల్ వంటి కార్పొరేట్లకు గనులు కేటాయిస్తూ, విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మొండి చేయి చూపిస్తోందన్నారు. రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు నెలకొంటే రాష్ట్ర ప్రభుత్వం 103 మండలాలు ప్రకటించడం సరికాదన్నారు. ప్రకటించిన మండలాల్లోనూ రైతులు, వ్యవసాయ కార్మికులనూ ఆదుకునేందుకు ఎలాంటి చర్యలు లేవన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం బీజేపీ వ్యతిరేక శక్తులతో కలిసి పని చేయడమే లక్ష్యంగా ఉన్నామని చెప్పారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పది లక్షల కోట్లు అప్పు చేశారని, ప్రతినెల రూ. నాలుగు వేల కోట్లు అప్పు లేనిదే రాష్ట్ర మనుగడ సాగడం లేదన్నారు. ఉద్యోగులకు, మున్సిపల్ కార్మికులకు, పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు అందటం లేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందని, బిటెక్, ఎంటెక్, ఎంబిఎ చదివిన వారుఉపాధి కోసం ఆటోలు నడుపుకోవాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, పరిశ్రమలు రావాలంటే కేంద్రం ప్రత్యేక హోదా ఇవ్వాలని, అందుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లేదన్నారు.

రాష్ట్రానికి తీవ్ర హానిచేస్తున్న బీజేపీని వ్యతిరేకించవలసిందిపోయి వైసిపితో పాటు ప్రతిపక్ష టీడీపీ, జనసేన కూడా కేంద్రాన్ని సమర్థించడం దారుణమని అన్నారు. బీజేపీ విషకౌగిలిని వీడాలని ఆ పార్టీలకు గఫూర్ పిలుపునిచ్చారు.ఏపీ సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు సిహెచ్ బాబూరావు, వి.కృష్ణయ్య, కె.ప్రభాకరరెడ్డి, కె.ఉమామహేశ్వరరావు, దయారమాదేవి, శివనాగరాణి, భాస్కరయ్య, జిల్లా కార్యదర్శి పాశం రామారావు తదితరులు పాల్గొన్నారు.